జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | బుధవారం 08 ఏప్రిల్ 2026 | సంపుటి: 19 | సంచిక: 31 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , వైశాఖ మాసము , తిథి: షష్టి - 19:05:09 వరకు నక్షత్రంమూల - నిండా రాత్రి వరకు కరణంవణిజ - 19:05:09 వరకు పక్షంకృష్ణ యోగంవారీయన - 17:09:13 వరకు వారం

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com


## వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

ఇక నుంచి 5 కెజీల రెండు సిలిండర్ల సరఫరా రాష్ట్రాలకు సూచించిన కేంద్రం

న్యూఢిల్లీ,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): వలస కార్మికులకు కేంద్రం ఊరట కలిగించింది. వారికి గ్యాస్ సరఫరాపై పెట్రోలియం

మిగతా1 2లో..

## మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత

నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ

ఇంఫాల్,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తపరిస్థితులు నెలకొన్నాయి. బిష్ణుపూర్‌జిల్లాలో నిరసనకారులకు, పోలీసులకు మధ్య ఘర్షణ చెలరేగినట్లు

మిగతా 2లో..



# కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది

## పినరయి విజయన్, మోడీ మంచి మిత్రులు

- రాష్ట్ర యువతను మోసం చేస్తున్న పినరయ్
- ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు
- రేవంత్ సవాల్‌ను తిప్పికొట్టిన పినరయ్
- తెలంగాణలో మా వారు చూసుకుంటారని ఎద్దేవా

"కేరళంలో పోటీ తెలంగాణ, కేరళం మధ్య కాదు. ఎల్డీఎఫ్, యూడీఎఫ్ మధ్య జరుగుతోంది. నేను అడిగిన ప్రశ్నలకు ఆయన (పినరయి విజయన్) సమాధానం చెప్పాలి. ఆయన 120 నెలల పాటు కేరళంను పాలించారు. ఆయన తన పాలనపై కేరళం ప్రజలకు సమాధానం చెప్పాలి. నేను వాస్తవాలను ప్రజల ముందు ఉంచాను. ఆ సమాచారంపై ఆయన తప్పుడు ప్రచారం చేస్తున్నారు. "-రేవంత్‌రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి

తిరువనంతపురం,ఏప్రిల్7: కేరళ ప్రజలను పినరయి విజయన్ మోసం చేస్తున్నారని కేరళ ఎన్నికల ప్రచారంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరోమారు విమర్శలు గుప్పించారు. ఈ విషయంలో తాను చర్చకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. పినరయి విజయన్.. మోదీ నుంచి సూచనలు తీసుకుంటున్నారు. వారి మధ్య ఒప్పందం ఉంది. కేసుల నుంచి మోదీ ఆయనను రక్షిస్తున్నారు. రాష్ట్రంలో యువతను విజయన్ మోసం చేస్తున్నారు. కేరళ ప్రజల నుంచి నాకు ఫీడ్‌బ్యాక్ వచ్చింది. విజయన్‌కు కేసీఆర్ మంచి మిత్రుడు. కేసీఆర్ పాలన గురించి విజయన్ ప్రస్తావించారని రేవంత్ అన్నారు. కేరళం యువత హార్డ్ వర్కింగ్ పీపుల్ అని సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. తాజాగా కేరళం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న సీఎం రేవంత్ అక్కడి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. గల్ఫ్ దేశాల అభివృద్ధిలో కేరళం యువత పాత్ర కీలకమన్నారు. కేరళంలోనే విషాద స్టోరీలకు యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ ప్రభుత్వం చరమాంకం పలుకుందన్నారు. యూడీఎఫ్ గవర్నమెంట్ వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. పినరయి విజయన్ అంటే తనకు గౌరవమని.. కానీ ఆయన

మిగతా 2లో..

# రేవంత్ రెడ్డిది గడీల పాలన..

## బేడీల పాలన.. గుడ్డి పాలన

- ఆరు గ్యారెంటీలు 900 రోజులైనా ఏవీ?
- పరిగిలో భూములు లాక్కునే యత్నం
- సీఎం రేవంత్‌పై విరుచుకుపడ్డ హరీష్ రావు
- పరిగి వెళుతున్న హరీష్‌రావు, తదితరుల అరెస్టు
- శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలింపు
- రైతుల భూములు లాక్కునే యత్నం దుర్మార్గం
- ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో భూ దందా
- బీఆర్ఎస్ నేతలను నిర్బంధించడం దుర్మార్గం
- హరీష్‌రావు తదితరుల అరెస్ట్‌పై కేటీఆర్ ఆగ్రహం
- రైతులను పరామర్శించకుండా అడ్డుకుంటారా
- ఇంత నిరంకుశంగా వ్యవహరించడం సరికాదు
- హరీష్‌రావు అరెస్ట్‌ను ఖండించిన బీఆర్ఎస్ నేతలు

హైదరాబాద్,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): పరిగిలో భూముల లాక్కొని తన సోదరుడికి కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్ రావు నిప్పులు చెరిగారు. 6 గ్యారెంటీలు 100 రోజుల్లో పూర్తి చేస్తామన్నారు.. 900 రోజులైనా ఎందుకు పూర్తి చేయలేదంటూ సీఎం రేవంత్ రెడ్డిని ఆయన సూటిగా ప్రశ్నించారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెలే, మాజీ మంత్రి హరీశ్ రావు మళ్లీ నిప్పులు చెరిగారు. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ వద్ద హరీశ్ రావు మాట్లాడుతూ.. రేవంత్ నువ్వు మళ్ళీ గెలవడం కాదు కదా ప్రతిపక్ష హోదా కూడా నీ పార్టీకి రాదని జోస్యం చెప్పారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా కాంగ్రెస్ పార్టీ సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తున్నారని చెప్పారు. పరిగిలో రైతులను పరామర్శించేందుకు వెళ్తుంటే తమను అరెస్టు చేశారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి పాలన.. గడీల పాలన.. బేడీల పాలన.. గుడ్డి పాలన అంటూ హరీశ్ రావు అభివర్ణించారు. సాగుకు పనికిరాని భూముల్లో పరిశ్రమలు పెట్టండంటూ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఎస్సీ, ఎస్టీ రైతులు సాగు

మిగతా 2లో..








## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

- 9మంది జడ్జిల సుప్రీం విస్తృత ధర్మాసనం విచారణ
- ప్రాచీన ఆచారాలు కేవలం మత విశ్వాసాలకు సంబంధించినవే
- ఇందులో మహిళల పట్ల వివక్ష లేదని కేంద్రం వాదన

న్యూఢిల్లీ,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): ప్రాచీనకాలం నుంచి కొనసాగుతోన్న సంప్రదాయాలకు అనుగుణంగానే శబరిమల ఆలయంలో మహిళలకు ప్రవేశ నిషేధం విధించారు కానీ.. దీనికి సంబంధించి వివక్ష ఏమీ లేదని కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. మహిళల ప్రవేశాన్ని

మిగతా 2లో..


## ఎసిబికి చిక్కిన అగ్రి వర్సిటీ అసోసియేట్ డీన్

హైదరాబాద్,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): ఎన్ని దాడులు జరుగుతున్నా లంచావతారాలు మారడం లేదు. నిత్యం ఎక్కడో చోట

మిగతా 2లో..

# గడువుకు ముందే దాడులు

- ఖర్గ్ ద్వీపంపై భీకర దాడులు
- చూస్తూ ఊరుకోమని ఇరాన్ హెచ్చరిక
- ఇరాన్ నాగరికత అంతమై పోవడం ఖాయం
- ఇష్టం లేకపోయినా చర్యలు తప్పడం లేదు
- హార్ముజ్‌ను తెరవకపోతే విధ్వంసం తప్పదు
- మరోమారు ఘాటుగా హెచ్చరించిన ట్రంప్



వాషింగ్టన్,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత చేదాటుతున్నాయి. ట్రంప్ హెచ్చరించినట్లుగానే గడువుకు ముందే ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ భీకర దాడులు చేపట్టాయి. విద్యుత్ ప్లాంట్లు, బ్రిడ్జ్‌లు లక్ష్యంగా దాడులు జరుగుతున్నాయి. ఇరాన్‌లోని ఖర్గ్ ద్వీపంపై కూడా అమెరికా క్షిపణి దాడులు చేసింది. అలాగే కరాజ్ నగరంలో విద్యుత్ ప్లాంట్‌పై దాడి చేయగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. చమురు కేంద్రమైన ఖార్గ్ ద్వీపాన్ని లక్ష్యంగా చేసుకుని పలు దాడులు

మిగతా 12లో..

## బెంగాల్‌పై కన్నేస్తే.. పాక్ ముక్కలే

పాక్ రక్షణ మంత్రి ఖవాజా వ్యాఖ్యలకు కౌంటర్

రెచ్చగొట్టే ప్రకటనలపై మండిపడ్డ రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): పాకిస్థాన్‌కు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. బెంగాల్‌పై కన్నేస్తే ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలంటూ హెచ్చరికలు చేశారు.

మిగతా 12లో..

## కాకతీయ ఓఎస్‌డిగా వెంకట్రామ్ రెడ్డి

వరంగల్,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): కాకతీయ విశ్వవిద్యాలయ ఆఫీసర్ అన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా, భౌతికశాస్త్ర విభాగ ఆచార్యులు ప్రొఫెసర్ బి.వెంకట్రామిరెడ్డి నియమితులయ్యారు. ఒక సంవత్సర కాలానికి నియమిస్తూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కర్నాటి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలు ఇచ్చారు. ఈ మేరకు రిజిస్ట్రార్ ప్రొఫెసర్

మిగతా 12లో..

# కాంగ్రెస్ కోసం సైనికుల్లా పనిచేయాలి

బీఆర్ఎస్, బీజేపీలకు అధికారం కల్ల

నాగర్ కర్నూలు కాంగ్రెస్ కార్యక్రమంలో పీసీసీ చీఫ్




నాగర్ కర్నూల్,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): తెలంగాణలో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే సైనికుల్లా పని చేయాలని పార్టీ కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. తెలంగాణలో బీఆర్ఎస్, బీజేపీలు అధికారంలోకి రావని ఆయన జోస్యం చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కావాలని బావా బామ్మర్దులు హరీశ్ రావు, కేటీఆర్ కొట్లాడుకుంటున్నారని విమర్శించారు. మంగళవారం నాగర్ కర్నూల్‌లో కొత్తగా ఏర్పాటైన జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతల ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ పేదలకు చేసింది ఏమి లేదన్నారు. అలాంటి పార్టీ రాష్ట్రంలో ఎలా అధికారంలోకి వస్తుందని ప్రశ్నించారు.

మిగతా 12లో..

# శాంతి గీతం వినిపిస్తోంది

- తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసింది
- కర్రెగుట్టల్లో స్వేచ్ఛగా తిరిగే వెసలుబాటు
- మావోయిస్టు అడ్డాలో అభివృద్ధి పరుగులు
- రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడి

ములుగు,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): తెలంగాణలో మావోయిస్టుల శకం ముగిసిందని డిజిపి శివధర్ రెడ్డి అన్నారు. ఒకప్పుడు తుపాకుల మోతతో, అశాంతితో నిండిన తెలంగాణ అటవీ ప్రాంతాల్లో ఇప్పుడు శాంతి గీతం వినిపిస్తోంది. దశాబ్దాల కాలంగా మావోయిస్టులకు

మిగతా 12లో..

# సంపాదకీయం

## రాజకీయం కోసం అభివృద్ధికి మోకాలడ్డరాదు !

రాజకీయాలు వేరు..అభివృద్ధి వేరు. ఈ రెంటిని కలగలిపి చూస్తే..అభివృద్ధి వెనక్కి పోతుంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన విషయంలో ఇదే జరుగుతోంది. ఎపిలో అమరావతి విషయంలనూ ఇదే కనిపిస్తోంది. తెలంగాణలో మూసీ ప్రక్షాళన చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పట్టుదలతో ఉన్నారు. ఇప్పుడు చూపిన నమూనా ప్రకారం ముందుకు వెళితే మంచిదే. అదేవిధంగా నిర్వాసితులకు ఉత్తమ ప్యాకేజీ, వారు ఆనందపడిపోయేలా ఉండాలి. ఇల్లుకు ఇల్లు, జాగాకు జగా అందాలి. మూసీని ప్రక్షాళన చేయడంలో ఎవ్వరికీ అభ్యంతరం ఉండదు. అలాగే మురుగనీటిని ఎలా, ఎక్కడికి తరలిస్తారన్నది కూడా పెద్ద సమస్య. హైదరాబాద్ మురుగునీటిని ఇంతకాలం మూసీలో పారబోస్తున్నారు. దానికి ప్రత్యామ్నాయం చూపాలి. ఇకపోతేమూసీ ప్రక్షాళనను వ్యతిరేకిస్తున్న బిఆర్ఎస్, బిజెపిలు ప్రత్యామ్నాయాలు చూపడం లేదు. ఇలా చేద్దామని సలహాలు ఇవ్వడం లేదు. ఎందుకంటే ఇది రాజకీయం. రాజకీయాన్ని అభివృద్ధితో ముడిపెట్టడం వల్లనే మూసీ ప్రక్షాళనను ఈ రెండు పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. పదేళ్ళు పాలించిన బిఆర్ఎస్ తెలంగాణ అడుక్తికునేలా చేసింది. ఇలాంటి రాజకీయాల వల్లనే తెలంగాణ మరింత వెనకబాటుకు గురవుతుంది. ఇకపోతే అమరావతి విషయంలో జగన్, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలు, రాజకీయాలు చూస్తుంటే..ఇలాంటి నాయకులు ఉన్నందుకు సిగ్గుపడాలి. అమరావతి రాజధాని నిర్మాణం అవసరం. కానీ అసలు రాజధానే అవసరం లేదంటున్న వారు రాజకీయాల్లో ఉండడానికి లేదు. 2019 ఎన్నికల్లో 151 సీట్ల భారీ మెజారిటీని జగన్ మోహన్ రెడ్డికి కట్టబెడితే చేసిందేమిటి. ఆనాడు మావిగన్ ఆలోచన ఎందుకు రాలేదు. ఆనాడు మడు రాజధానులంటూ ఎందుకు ఊరేగారు. రాజధాని అవసరం లేదన్న వారు ఐదేళ్లు కాలయాపన చేశారు. అప్పటి నుంచి జగన్ రాజకీయ నిజస్వరూపం వెల్లడవుతూ వచ్చింది. ప్రజలకు ఆయన ఏమిటో బోధ పడింది. కక్షలు, కార్పణ్యాలు, అసూయా ద్వేషాలతో ఐదేళ్లపాటు సాగించిన పాలనతో ప్రజలకు చైతన్యం వచ్చి ఉండాలి. ఎందుకంటే ఇలాంటి నేతను మోసినందుకు సిగ్గుపడాలి. రాజకీయాల్లో వైఫల్యాలను గుణపాఠాలుగా మలచుకొని ముందుకు సాగాలి. కానీ ఇక్కడ బిఆర్ఎస్, అక్కడ జగన్ పార్టీకి ఇవేవీ కానరావడం లేదు. ఇప్పటికీ ఈ రెండు పార్టీల నేతలకు జ్ఞానోదయం కావడం లేదు. వారికి కావలసిం దల్లా అధికార పీటం తప్ప, అభివృద్ధి కాదు. భజనపరులు చుట్టూ ఉంటే అధికారంలో ఉన్నప్పుడు ప్రజా వ్యతిరేకత కనిపించదు. ప్రజలకు డబ్బు పంచితే గంపగుత్తగా ఓట్లు పడతాయని లెక్కలు వేసుకున్న నేటి విపక్ష నేతలు ఆనాడు మళ్లీ తమదే అధికారం అని ఢంకా బజాయించారు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు ఒళ్లు దగ్గర పెట్టుకుని పాలన చేయాలి. ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అదే చేయాలి. ఎందుకంటే భూకబ్జాలపై వస్తున్న ఆరోపణలపై మేల్కోవాలి. వెంటనే ఖండించాలి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఆయన తనయుడిపై విపరీతమైనా ఆరోపణలు ఉన్నాయి. వీటిని ఖండించకపోవడంతో అనుమానాలు మరింతగా బలపడుతున్నాయి. రేవంత్ ఇలాంటి విషయాలపై ఖచ్చితంగా లేకుంటే వచ్చే ఎన్నికల్లో ఆయన కూడా మూసీలో కొట్టుకు పోవడం ఖాయం. నిర్మాణాత్మక పనులు ఇంకా రేవంత్ మొదలు పెట్ట లేదు. ఎంతసేపు రేషన్ కార్డులు, సన్నబియ్యం, చీరలు, ఫ్రీ బస్సు వంటివే కనిపిస్తున్నాయి. ఇవేవీ అభివృద్ధి కాదని గుర్తించాలి. ఇకపోతే ఆనాడు వైనాట్ 175 అన్న జగన్ ఇప్పుడు మళ్లీ మనదే అధికారం అంటున్నారు. తెలంగాణలో కెటిఆర్ కూడా అదే మాట్లాడుతున్నారు. ఎపిలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తికావస్తోంది. ఇంకేముందీ ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని, ఇక ఉన్నది రెండేళ్ల కాలమని, చివరి సంవత్సరం అంతా ఎన్నికలకే పోతుందని, తన పాదయాత్ర కూడా ఉంటుందని జగన్ నమ్మబలుతుకున్నారు. అధికారంలో ఉన్నప్పుడు చేసిన అరాచకాలను ప్రజలు మరచిపోరని ఏ పార్టీ అయినా గుర్తించాలి. అధజకారంలో ఉన్నప్పుడు జగన్‌కు మావిగన్ ఆలోచన రాలేదు. అంటే అమరావతి మీద ద్వేషంతో చేస్తున్నదే అని వేరుగా చెప్పాల్సిన పనిలేదు. మహా నగరాలతో 'మావిగన్' పోటీ పడుతుందని ప్రచారం కూడా మొదలెట్టారు. రాజ్యాంగంలో రాష్ట్రాలకు రాజధాని అనే పదం లేదని జగన్ చెప్పడం చూస్తుంటే, ఇలాంటి వ్యక్తిని ఎందుకు ఆదరించాలో ప్రజలు కూడా ఆలోచించాలి. హైదరాబాద్ మహా నగరం నుంచి వస్తున్న ఆదాయంతోనే తెలంగాణ నడుస్తోంది. ఇప్పుడు రేవంత్ ఫ్యూచర్ సిటీ అంటున్నారు. ఇది సాధ్యామా అన్నది కూడా ఆలోచించాలి. నగరాలు వాటంతటే అవే రావాలి తప్ప, చేస్తే రావు. అరావతి వేరు...ఫ్యూచర్ సిటీ వేరు అని గుర్తించాలి. ఆంధ్రప్రదేశ్‌కు ప్రస్తుతం విశాఖపట్నం నుంచి అధికంగా ఆదాయం వస్తోంది. అమరావతి మహా నగరంగా అభివృద్ధి చెందితే రాష్ట్ర ఆదాయం గణనీయంగా పెరుగుతుంది. రైతులు ఇచ్చిన భూములను అభివృద్ధి చేసి, అందులో కొంత భాగాన్ని విక్రయించి ఆ డబ్బుతో మౌలిక వసతులు కల్పించబోతున్నారు. హైదరాబాద్ ఇప్పటి రూపం సంతరించుకోవడానికి మూడు దశాబ్దాలకు పైగా పట్టింది. అభివృద్ధి అనేది నిరంతర పక్రియ. సంకుచితంగా ఆలోచించేవారు అభివృద్ధి గురించి ఆలోచించలేరు. అందుకే రాజకీయాలు వేరు. అభివృద్ధి వేరు. రాజకీయ పార్టీల నేతలకు దూరదృష్టి ఉండాలి. అభివృద్ధిపై అవగాహన ఉండాలి. వందేళ్ల ముందు గురించి ఆలోచించాలి. అంతేగాని రాజకీయాలతో వెనకేసుకుని బతుకుదామనుకునే వారు పాలకులు కాబోరు.

## శబరిమలలో మహిళల ప్రవేశంపై నిషేధం

మొదటిపేజీ తరువాయి..

అనుమతించడమనేది ఆరాధనా స్వరూపాన్నే మార్చివేస్తుంది. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగా శతాబ్దాలుగా భక్తులు స్వామిని పూజిస్తున్నారని కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వెల్లడించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి గతంలో వెలువడిన తీర్పును మంగళవారం జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని 9 మంది జడ్జీల ధర్మాసనం సమీక్షిస్తోంది. ఈమేరకు పిటిషన్‌దారుల వాదనలు వింటోంది. దీనికి ముందు కేంద్రం తన వివరణను సమర్పించింది. ఈ అంశం పూర్తిగా మత విశ్వాసాలకు సంబంధించినదని పేర్కొన్నారు. న్యాయసమీక్షకు అతీతమైందని వాదించారు. శబరిమల ఆలయంలో మహిళల ప్రవేశానికి సంబంధించి ఉన్న ఆంక్షలు కొనసాగించాలని సుప్రీంకోర్టును కోరారు. శబరిమల అయ్యప్ప ఆలయంలోకి 10-50 ఏళ్ల వయసున్న మహిళల ప్రవేశంపై నిషేధాన్ని రద్దు చేస్తూ 2018లో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు ఇచ్చింది. అయితే ఈ తీర్పుపై పలు రివ్యూ పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే 9 మంది సభ్యుల విస్తృత ధర్మాసనం ఈ కేసును విచారిస్తోంది. శబరిమల ఆలయంలో మహిళల ఎంట్రీ అంశంపై ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నది. 9 మంది సభ్యుల ధర్మాసనం విభిన్న కోణాల్లో ఈ అంశాన్ని విచారిస్తున్నది. సుప్రీం ధర్మాసనంలో సీజేఐ సూర్యకాంత్‌తో పాటు జస్టిస్ బీవీ నాగరత్న, బి వర్లే, ఆర్ మహాదేవన్, జోయ్‌మాల్యా బాగ్చీ ఉన్నారు.

# కేరళంలో ఇక ఎల్‌డిఎఫ్‌కు కాలం చెల్లింది

మొదటిపేజీ తరువాయి..

ప్రభుత్వం అంటే తనకు నచ్చదన్నారు. ఊమెన్ చాండీ కరుణాకరన్ ఆధ్వర్యంలో కేరళ అభివృద్ధి చెందిందన్నారు. కేరళంకు పినరయి విజయన్, మోడీలు వద్దు. పినరయి విజయన్ జ్యోతి బసు, సోమనాథ్ చటర్జీలను మరచిపోయి చాలా కాలం అయ్యింది.
ఎన్డీఏ తరపున పినరయి విజయన్ కేరళంలో పని చేస్తున్నారు. కేరళంలో ప్రతి సమస్యకు కారణం పినరయి విజయన్. గత పదేళ్లుగా పినరయి విజయన్ కాకుండా మరో వామపక్ష నేత లీడర్‌గా లేరు. 2023కు ముందు తెలంగాణను తాను తప్ప ఎవరు నడిపించ లేరు అని పినరయి విజయన్ స్నేహితుడు కేసీఆర్ అనుకున్నారు.
కానీ కాంగ్రెస్ వచ్చి తెలంగాణలో అభివృద్ధి చేస్తోంది. కేరళంలో యూడీఎఫ్ వచ్చి పినరయి విజయన్ కోటను బద్దలు కొడుతుంది. మోడీ పినరయి విజయన్ పేరుతో కేరళంలోకి ఎంటర్ అవుతున్నారు. మోడీ, పినరయి విజయన్ ఇద్దరూ బ్రదర్స్. కేరళంలో పినరయి, ఢిల్లీలో మోడీ మంచి మిత్రులని సీఎం రేవంత్ విమర్శలు గుప్పించారు. తనతో చర్చకు రావాలన్న సీఎం రేవంత్‌రెడ్డి సవాల్‌పై కేరళం ముఖ్యమంత్రి పినరయి విజయన్ తిప్పికొట్టారు. ఆయనతో చర్చకు దిగే ఉద్దేశం తనకు లేదన్నారు. రేవంత్‌తో చర్చకు దిగేందుకు తెలంగాణలో పార్టీలు ఉన్నాయని, ఆయన ప్రభుత్వ పనితీరుపై అక్కడి ప్రజలే తీర్పునివ్వాలని వ్యాఖ్యానించారు. తమ పార్టీ నేతలు అక్కడ రేవంత్ వ్యవహారంపై మాట్లాడుతారని అన్నారు. నీతి ఆయోగ్ 2023-24 సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సూచీలో కేరళ తొలి స్థానంలో ఉందని పినరయి విజయన్ అంటున్నారని, ఇది కేరళలో ఏడు దశాబ్దాల ప్రభుత్వాలన్నింటి కృషి అని సోమవారం సీఎం రేవంత్ పేర్కొన్న సంగతి తెలిసిందే. అందులో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ కూడా ఉందని గుర్తించాలన్నారు. అందరి కష్టాన్నీ సొంత ఖాతాలో వేసుకోవడం సరికాదని హితవు పలికారు. ఈ అంశంపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నానని, చర్చకు రావాలని పినరయి విజయన్‌కు సవాల్ విసిరారు. తెలంగాణ ప్రభుత్వ పనితీరును విమర్శిస్తూ కేరళ సీఎం పినరయి విజయన్ రాసిన లేఖపై సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పందించారు. కేరళ ప్రభుత్వ పనితీరుపై తన విమర్శలను ఎంతో గౌరవప్రదంగా, హుందాగా వ్యక్తం చేశానని అన్నారు. విజయన్ మాత్రం తక్కువ స్థాయి భాషను ఉపయోగించాలని నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ' మీ అసహనపూరిత వ్యాఖ్యలకు నేను అదే రీతిలో స్పందించను. మీరు నా రాష్ట్రానికి వచ్చినప్పుడు, ఒక అతిథికి చేయాల్సిన అన్ని మర్యాదలు చేస్తానని మాట ఇస్తున్నా. ప్రస్తుత తెలంగాణ పరిస్థితికి మీరు నీతి ఆయోగ్ ఎస్డీజీ ఇండెక్స్ 2023-24ని ప్రామాణికంగా చూపిస్తున్నారు. ఆ సూచీ డిసెంబర్ 2023తో ముగిసిన బీఆర్ఎస్ పదేళ్ల దుష్పరిపాలనను ప్రతిబింబిస్తుంది. మా ప్రభుత్వం 28 నెలలు పూర్తి చేసుకుంది. 2024-25లో తెలంగాణ జీఎస్డీపీ రూ.16.12 లక్షల కోట్లుగా ఉండి.. 10.7 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇది జాతీయ సగటు 9.9 శాతం కంటే ఎక్కువ. కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, కేరళలను అధిగమించి భారత్‌లోనే అత్యధిక తలసరి ఆదాయం ఉన్న రాష్ట్రంగా తెలంగాణ నిలిచింది. కేరళ ప్రజలకు మీ హయాంలో ఏం జరిగిందో చూపించండి' అని ఎక్స్‌లో పేర్కొన్నారు.



# రేవంత్ రెడ్డిది గడీల పాలన..

మొదటిపేజీ తరువాయి..

చేసుకుంటున్నా భూములను ఎందుకు లాక్కుంటున్నారంటూ ప్రభుత్వాన్ని సూటిగా ఆయన ప్రశ్నించారు. మీ పాలన అంతా బోగస్ మాటలు.. బోగస్ పాలన అంటూ రేవంత్ పరిపాలనను ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డికి మించిన రావణాసురుడు ఎవరైనా ఉన్నారా? అని ఈ సందర్భంగా హరీశ్ రావు ప్రశ్నించారు. రామరాజ్యం వస్తుంది.. కేసీఆర్ రాజ్యం వస్తుందని ఈ సందర్భంగా హరీశ్ రావు విశ్వాసం వ్యక్తం చేశారు. పరిగిలో రైతులకు మద్దతు తెలిపేందుకు వెళ్తున్న హరీశ్ రావుతో ఆయన అనుచరులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం వారిని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాంతో హరీశ్ రావు పైవిధంగా స్పందించారు. పోలీసు నిర్బంధాలు, అణిచివేత చర్యల మధ్య వికారాబాద్ జిల్లా పరిగి రైతుల వద్దకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు బయల్దేరారు. మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, దివాకర్ రావు, మాజీ చైర్మన్ ఎర్రోళ్ల దయాకర్‌రావుతో కలిసి ఆయన పరిగికి బయల్దేరారు. ఈ క్రమంలో మార్గమధ్యలో అప్పా జంక్షన్ వద్ద వారిని పోలీసులు అడ్డుకున్నారు. పరిగికి చేరుకోకుండా హరీశ్‌రావును పోలీసులు అడ్డుకున్నారు. హరీశ్‌రావు కాన్వాయ్ ముందుకు వెళ్లకుండా లారీలను రోడ్డుకు అడ్డంగా పెట్టారు. రైతులకు భరోసాగా వెళ్తున్న హరీశ్‌రావును అరెస్టు చేసేందుకు యత్నించారు. అయితే పోలీసుల తీరును బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, బీఆర్ఎస్ నాయకుల మధ్య తీవ్ర వాగ్వాదం నెలకొంది. బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించిన ఆందోళన చేపట్టారు. దీంతో అప్పా జంక్షన్ వద్ద ఉద్రిక్తత నెలకొంది. అప్పా జంక్షన్ వద్ద అడ్డుకుని శంషాబాద్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆయనతో పాటు మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావును స్టేషన్‌కు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి పాలన రాక్షస పాలనగా మారిందని విమర్శించారు. పరిగిలో అన్యాయానికి గురైన రైతులకు భరోసా ఇవ్వడానికి వెళ్తున్న మమ్మల్ని అడ్డుకొని, అన్యాయంగా అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఎక్కడికక్కడ దళిత, గిరిజన, బలహీనుల భూములు లాక్కుంటున్నారని అన్నారు. రాష్ట్రంలో పోలీసుల రాజ్యం నడుస్తుందని అన్నారు. కష్టాల్లో ఉన్న రైతులను పలకరించడానికి కూడా వెళ్లనివ్వడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రశ్నించే గొంతులను పోలీసుల బలంతో నొక్కాలని చూడటం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. పరిగి నియోజకవర్గంలోని కాళ్లాపూర్, రాపోలు గ్రామాల్లో ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో రైతుల నుంచి 1200 ఎకరాల భూమిని బలవంతంగా లాక్కోవడాన్ని కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీలను గాలికొదిలేసి పేదల భూములపై పడిందని మండిపడ్డారు. బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్స్ హరీశ్ రావు, సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల మహేశ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మెతుకు ఆనంద్, ఇతర నేతల అరెస్టులపై కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భూమిని కాపాడుకోవాలని పోరాడుతున్న రైతులకు బాసటగా నిలిచేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా గృహనిర్బంధం చేయడం, అరెస్టు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పిరికిపంద చర్య అని ఆయన అభివర్ణించారు. రైతు భరోసా, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా రైతులను అరిగోస పెడుతున్న ప్రభుత్వం, ఇప్పుడు పరిశ్రమల పేరుతో భూ సేకరణకు దిగడం దుర్మార్గమని పేర్కొన్నారు. గత రెండున్నరేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాని ఈ సర్కార్, భూములను దోచుకోవడంలో మాత్రం విపరీతమైన ఆసక్తి చూపిస్తోందని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు దొంగల్లా ఊళ్లు పంచుకుంటున్నట్లు భూములను కబ్జా చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అరెస్టులు, జైళ్లు, అక్రమ కేసులు బీఆర్ఎస్ నాయకులకు కొత్త కాదని, ఉద్యమ కాలం నుంచే ఇవన్నీ ఎదుర్కొని ప్రజల పక్షాన నిలబడ్డామని కేటీఆర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం తాటాకు చప్పుళ్లకు, బెదిరింపులకు ఎవరూ భయపడేది లేదని, ప్రజల పక్షాన పోరాటం ఆగదని హెచ్చరించారు. ప్రభుత్వం ఎంత అణచివేతకు పాల్పడినా, బాధితులకు అండగా ఉంటామని స్పష్టం చేశారు. అక్రమంగా నిర్బంధించిన నాయకులను వెంటనే విడుదల చేయాలని, భూ సేకరణను తక్షణమే నిలిపివేయాలని ఆయన డిమాండ్ చేశారు. పరిగి పర్యటనకు వెళ్లకుండా బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావును అడ్డుకోవడాన్ని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు గృహ నిర్బంధం అక్రమమని మండిపడ్డారు. మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్ రెడ్డి అరెస్టు అప్రజాస్వామికమని తెలిపారు. తప్పు చేయకుంటే ఈ సర్కార్‌కు భయమెందుకు అని ప్రశ్నించారు. రైతుల పక్షాన పోరాడితే అడ్డుకుంటారా నిలదీశారు. అధికారం చేతిలో ఉందని ఈ ప్రభుత్వం అక్రమంగా రైతుల భూముల చెరబడుతున్నదని సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆరోపించారు. రెండున్నరేళ్ల పాలనలో ఒక్క పరిశ్రమ వచ్చింది లేదు .. ఒక్క ఇటుక పేర్చింది లేదని విమర్శించారు. కానీ భూసేకరణ పేరుతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తుం దని మండిపడ్డారు. తమ భూముల కోసం పోరాడుతున్న రైతులకు భరోసా ఇవ్వడం ప్రతిపక్షంగా బీఆర్ఎస్ బాధ్యత అని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ నిర్బంధం సిగ్గు చేటు అని విమర్శించారు. దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు .. కాంగ్రెస్ నేతలు భూములను దోచుకుంటున్నారని నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. ప్రభుత్వం ఎంత అణచివేసినా ప్రజలు, రైతుల తరపున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు. బాధిత రైతులను కలిసేందుకు వెళ్లకుండా హరీశ్‌రావు సహా బీఆర్ఎస్ నేతలపై ఆంక్షలు, హౌస్ అరెస్టులపై మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత భయం అని ప్రశ్నించారు. అక్రమంగా పేదల భూములను గుంజుకుంటున్న ప్రభుత్వం.. బాధితులను కలవడానికి వెళ్తుంటే ఇన్ని నిర్బంధాలా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెస్ ప్రభుత్వానికి వెన్నులో వణుకు పుడుతుందని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. రైతుల పక్షాన పోరాటం చేస్తే అక్రమ అరెస్టులా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలకు, చేతలకు పొందన లేదని అన్నారు. బీఆర్ఎస్ నాయకుల అక్రమ అరెస్టులను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న హరీశ్‌రావు అంటే ఎందుకంత భయమని ప్రశ్నించారు. ఇది ప్రజాపాలన కాదు.. ప్రజల పాలిట శాపంగా మారుతున్న పాలన అని ఎర్రోళ్ల శ్రీనివాస్ విమర్శించారు. ఈ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని మండిపడ్డారు.

## వలస కార్మికులకు కేంద్రం శుభవార్త

మొదటిపేజీ తరువాయి..

మంత్రిత్వ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. వలస కార్మికులకు 5 కేజీల ఎఫ్‌టీఎల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా రెట్టింపు చేయాలని రాష్ట్రాలను కేంద్రం కోరింది. ఈ మేరకు పెట్రోలియం శాఖ కార్యదర్శి నీరజ్ లేఖ రాశారు. ఓఎంసీల సహాయంతో పౌర సరఫరాల శాఖ ద్వారా గ్యాస్ పంపిణీ చేయాలని సూచించారు. ఎల్‌పిజి గ్యాస్ కొరత వల్ల దేశంలో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వలస కార్మికుల సంగతి సరేసరి. ఈ నేపథ్యంలో వలస కార్మికులని దృష్టిలో ఉంచుకుని రోజుకి 5 కేజల గ్యాస్ సిలిండర్ అడ్రస్ ప్రూఫ్ లేకుండా.. ఏదైనా ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి కొనుగోలు చేయవచ్చని ఇటీవల కేంద్రం ప్రకటించింది. ఐదు కేజీల గ్యాస్ సిలిండర్ సమీపంలో ఎల్‌పిజి డిస్ట్రిబ్యూటర్ల దగ్గర అందుబాటులో ఉంటుందని పెట్రోలియం శాఖ తెలిపింది. తాజాగా మంగళవారం వలసకార్మికులకు ఇచ్చే గ్యాస్ సిలిండర్ల సంఖ్యను కేంద్రం డబుల్‌కి పెంచింది. అంటే వలస కార్మికులు రోజుకి రెండు ఐదు కేజీల ఎల్‌పిజి సిలిండర్లను కొనుగోలు చేసేందుకు మంత్రిత్వశాఖ వీలు కల్పించింది. ఈ మేరకు అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులకు మంత్రిత్వశాఖ లేఖ రాసింది. మార్చి 21వ తేదీన రాష్ట్రాల చీఫ్‌లకు రాసిన లేఖలో వలస కార్మికులకు ఐదు కేజీ సిలిండర్‌లను ఓఎంసి (ఆయిల్ మార్కెటింగ్ కంపెనీనీ)ల సహాయంతో ఇవ్వాలని లేఖ రాసింది. అయితే ఈ లేఖలో రాసిన దానికంటే 20 శాతం పరిమితికి మించి పెంచడం జరిగిందని, వలస కార్మికులకు సిలిండర్లను అందుబాటులో ఉంచాలని పెట్రోలియం శాఖ తాజాగా రాష్ట్రాలకు రాసిన లేఖలో పేర్కొంది.

## మణిపూర్‌లో మరోసారి ఉద్రిక్తత

మొదటిపేజీ తరువాయి..

అధికారులు మంగళవారం తెలిపారు. ఆగ్రహించిన పోలీసులు ఆందోళనకారులపై కాల్పులకు దిగారని అన్నారు. మంగళవారం తెల్లవారుజామున మొయిరాంగ్ ట్రోంగ్లాబి ప్రాంతంలో ఒక నివాసంపై అనుమానిత వ్యక్తులు జరిపిన బాంబుదాడిలో ఐదేళ్ల బాలుడు, ఆరు నెలల చిన్నారి మరణించగా, తల్లికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ఘటనపై ఆగ్రహించిన గ్రామస్తులు ఇంఫాల్ సహా పలు ప్రాంతాల్లో ఆందోళన చేపట్టారు. రహదారులను దిగ్బంధించారు. ఈ ప్రాంతంలో పెట్రోల్ బంక్ సమీపంలోని రెండు ఆయిల్ ట్యాంకర్స్, ట్రక్‌కు నిప్పటించారు. మొయిరాంగ్ పోలీస్ స్టేషన్ సహా ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్ జిల్లాల్లో టైర్లను తగుల బెట్టి నిరసన వ్యక్తం చేశారు. బిష్ణుపూర్ జిల్లాలోని కేంద్ర బలగాల శిబిరంపై దాడి చేశారు. ట్రోంగ్లాయోబికి సుమారు 200 మీటర్ల దూరంలో ఈ శిబిరం ఉంది. ఆగ్రహించిన పోలీసులు వారిపై కాల్పులకు దిగడంతో నలుగురు వ్యక్తులు గాయపడ్డారు.

## ఎసిబికి చిక్కిన అగ్రి వర్సిటీ అసోసియేట్ డీన్

మొదటిపేజీ తరువాయి..

లంచగొండులు పట్టుబడుతూనే ఉన్నారు. ఆచార్య జయశంకర్ అగ్రికల్చర్ వర్సిటీ అసోసియేట్ డీన్ గోవర్ధన్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కారు. ఒక విత్తన కంపెనీ నుంచి రూ.లక్ష లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఈ క్రమంలో రాజేంద్రనగర్‌లోని అగ్రికల్చర్ కళాశాలతో పాటు, ఎల్బీనగర్‌లోని గోవర్ధన్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

## పాక్‌లో తీవ్ర ఇంధన కొరత

ఇస్లామాబాద్,ఏప్రిల్7(ప్రజాజ్యోతి): హోర్ముజ్ జలసంధి మీదుగా ముడి చమురు, సహజవాయువు రవాణా నౌకల రాకపోకలపై ఇరాన్ ఆంక్షలు విధించిన నేపథ్యంలో ప్రపంచాన్ని ఇంధన సంక్షోభం భయపెడుతోంది. ఇంధన కొరత ఎదుర్కొంటున్న పాకిస్థాన్‌లో ప్రభుత్వం తాజాగా లాక్‌డౌన్ తరహా ఆంక్షలకు తెరతీసింది. వాణిజ్య కార్యకలాపాలపై పరిమితులను ప్రకటించింది. విద్యుత్, ఇంధన పొదుపు చర్యలపై సమావేశం నిర్వహించిన అనంతరం పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ ఆంక్షలను ప్రకటించారు. రేడియో పాకిస్థాన్ ప్రసారం చేసిన వివరాల ప్రకారం, ఇకపై దేశవ్యాప్తంగా పాక్‌లో మార్కెట్స్, షాపింగ్ మాల్స్, ఇతర వాణిజ్య సముదాయాలను రాత్రి 8 గంటల కల్లా మూసివేయాల్సి ఉంటుంది. అయితే, డివిజనల్ హెడ్‌క్వార్టర్స్‌కు మాత్రం ప్రభుత్వం కొంత వెసులుబాటు కల్పించింది. ఆయా ప్రాంతాల్లో రాత్రి 9 గంటల వరకూ కార్యకలాపాలు కొనసాగించేందుకు అనుమతించింది. ఇక బేకరీలు, ఫుడ్ స్టాల్స్ వంటివి కూడా రాత్రి 10 గంటల కల్లా మూసేయాల్సి ఉంటుంది. ప్రజల ఇళ్లల్లో రాత్రి 10 గంటల తరువాత పెళ్లిళ్లకు సంబంధించి కార్యక్రమాలు ఏవీ నిర్వహించకూడదు. అయితే, ఫార్మసీలు, ఇతర హెల్త్ కేర్ సర్వీసెస్‌కు సంబంధించిన షాపులకు మాత్రం ఈ నిబంధనల నుంచి మినహాయింపు ఇచ్చారు.

## మాజీ ఎమ్మెల్యే చే మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్‌కు సన్మానం



**ఉట్నూర్, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :** ఉట్నూర్ లోని బిజెపి నిర్మల్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రితీష్ నివాసంలో మంగళవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ సుమన్ బాయి నేతృత్వంలో ఖానాపూర్ మున్సిపాలిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన అంకం మౌనిక మహేందర్ కౌన్సిలర్లుగా ఎన్నికైనా సత్యవతి, గుమ్ముల ఆనంద్ దంపతులకు శాల్వలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సుమన్ రాథోడ్ మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణ ప్రజలకు మంచి సేవలు అందించి ప్రజల్లో మరింత గుర్తింపు పొందాలని కోరుతూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఉట్నూర్ బిజెపి మండల అధ్యక్షులు బింగి వెంకటేష్, బిజెపి నిర్మల్ జిల్లా కార్యదర్శి కొండేరి రమేష్, బిజెపి నాయకులు కల్వ రవి, రాథోడ్ శేషారావు,సీపతి లింగా గౌడ్, సాడిగే రాజేశ్వర్, శ్రీనివాస్ ,ఉగ్గే విజయ్, అర్జున్ సింగ్, గాలి శ్రీకాంత్, పొన్నం జగన్ పటేల్ పాల్గొన్నారు..

## ఉపాధి హామీ పనులను ప్రారంభించిన సర్పంచ్



**ఉట్నూర్ ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి) :** ఉట్నూర్ మండలం లోని బాబా పూర్ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పనులను మంగళవారం సర్పంచ్ మెస్రం గంగాదేవి ప్రభాకర్ ప్రారంభించారు. ఉపాధి హామీ పథకం ద్వారా వ్యవసాయ భూముల్లో మట్టి కాలువల తవ్వకాల పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ప్రతి ఉపాధి హామీ కూలికి పని కల్పించేలా చూడాలని రైతులకు ప్రజలకు ఉపయోగపడే పనులను చేయాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ రజిత ఫీల్డ్ అసిస్టెంట్ జలపత్, ఈజీఎస్ మెట్లు శంకర్, దుందేరావ్, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకున్న ఆర్జేడీ






**బాసర ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి) :** బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్జెడి సత్యనారాయణ మాజీ డిఇఓ రవీందర్ రెడ్డి.. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ అర్చకులు వేద పండితులు... ఘనంగా సన్మానించిన వీజూ మైసాజి.. నాగభూషణ విద్యాలయ ప్రిన్సిపల్ బాబురావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొక్కుల గంగాధర్.. బంగారు మహేష్.. తదితరులున్నారు

## నేరడిగొండలో ఘోర రోడ్డు ప్రమాదం

**– మాజీ బీఎస్ఎఫ్ జవాన్ మృతి**




**నేరడిగొండ, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో బోథ్ గ్రామానికి చెందిన మాజీ బీఎస్ఎఫ్ జవాన్ జక్కుల మురళి (39) అక్కడికక్కడే మృతి చెందారు.సోమవారం రాత్రి సుమారు 11:30 గంటల సమయంలో నేరడిగొండ మార్కెట్ యార్డ్ సమీపంలో రోడ్డు దాటుతుండగా వేగంగా వచ్చిన గుర్తుతెలియని వాహనం ఆయనను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో మురళి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. మాజీ జవాన్ మృతి బోథ్ గ్రామంలో విషాదాన్ని నింపింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## గత 40 సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడం లేదు

**డిమాండ్ల సాధనకై మంచిర్యాలలో 24 గంటల నిరవధిక దీక్ష**



**మంచిర్యాల, 7, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్కులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీసీ డిమాండ్లు పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరికి నిరసనగా మంచిర్యాల జిల్లా జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో 24 గంటల నిరవధిక దీక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ దీక్షను న్యూ ఇండియా పార్టీ అధ్యక్షులు డాక్టర్ జెవి రాజు, బీసీ ఐక్య సంఘర్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు పెద్దంపేట శంకర్, తెలంగాణ గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు నిన్నెల నరసయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్ తదితరులు పూలమాలలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా దేశంలో రాష్ట్రంలో బీసీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ఉద్యమాలు జరుగు తున్నప్పటికీ, దేశాన్ని ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ, ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం, అలాగే రాష్ట్రంలో గతంలో ఉన్న టీఆర్ఎస్, ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం-ఏ ఒక్కటి కూడా బీసీల డిమాండ్లను పరిష్కరించ లేదని విమర్శించారు.

**కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన డిమాండ్లు :**
పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టి చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం తరహాలో బీసీల రక్షణ కోసం బీసీ చట్టం ఏర్పాటు చేయాలి, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి, ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రద్దు చేయాలి, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎత్తివేయాలి, బీసీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు.

**రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన డిమాండ్లు :** కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలి, ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న బీసీ హామీలను అమలు చేయాలి, రాష్ట్రంలో ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి, బీసీ సబ్ ప్లాన్ అమలు చేయాలి, బీసీల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి, ఐదేళ్లలో లక్ష కోట్ల బడ్జెట్ కేటాయింపు హామీని అమలు చేయాలి, ఎంబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలన్నారు.

నాయకులు మాట్లాడుతూ, తమ న్యాయమైన డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు న్యాయవాది కర్రె లచ్చన్న, గజ్జెల్లి వెంకటయ్య, వేముల అశోక్, గంగపుత్ర సంఘం జిల్లా అధ్యక్షులు వెన్నెల నరసయ్య, పెద్దంపేట శంకర్, డాక్టర్ జెవి రాజు, రామగిరి రాజన్న చారి, కొత్తకొండ రమేష్, మంచెర్ల సదానందం, చంద్రగిరి చంద్రమౌళి, కీర్తి బిక్షపతి, డాక్టర్ నీలకంఠేశ్వర్ గౌడ్, ఎర్రోళ్ల రాజు, సురేంద్ర చారి, శెట్టిపల్లి ఘట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్లు

**మంచిర్యాల ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ**





**మంచిర్యాల, 7 ఏప్రిల్ (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల ఎమ్మెల్యే నివాసంలో మంగళవారం మంచిర్యాల నియోజక వర్గానికి చెందిన అంగన్వాడీ టీచర్లకు 423 మొబైల్ ఫోన్లను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాల్గొని, టీచర్లకు స్వయంగా మొబైల్ ఫోన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అంగన్వాడీ సేవలను మరింత సమర్థ వంతంగా నిర్వహించేందుకు ఈ మొబైల్ ఫోన్లు ఉపయోగ పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో డా.బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**మంచిర్యాల, 7, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (సింగరేణి సంస్థ) ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఈ నెల 14న ఘనంగా నిర్వహించేందుకు యాజమాన్యం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. ఈ సందర్భంగా కార్పొరేట్ స్థాయిలో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తూ కార్యాలయ ఉత్తర్వులు జారీ చేసింది. సంస్థ కార్పొరేట్ పర్సనల్ విభాగం (వెల్ఫేర్, ఏఈపీ ఏటిబి, సీపీఆర్ఎంఎస్, కార్పొరేట్ సామాజిక బాధ్యత) ఆధ్వర్యంలో కార్యక్రమాలను సమన్వయం చేయనున్నారు. డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్‌ను కన్వీనర్‌గా నియమించగా, డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఈ అండ్ ఎం), సివిల్ విభాగం సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎస్సీ మరియు ఎస్టీ లియాజన్ సెల్ ఇన్‌చార్జ్‌లను సభ్యులుగా నియమించారు. అలాగే ఎస్సీ, ఎస్టీ కమ్యూనిటీల నుంచి ఇద్దరు సభ్యులను చొప్పున కమిటీలో చేర్చనున్నారు. వీరికి అధ్యక్షుడు లేదా కార్యదర్శి స్థాయి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు సంస్థ అధికారులు తెలిపారు. సంబంధిత అధికారుల ఆమోదంతో ఈ కమిటీ ఏర్పాటుచేసినట్లు జనరల్ మేనేజర్ (పర్సనల్) వెల్ఫేర్ మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత విభాగం వెల్లడించింది.

**ఏప్రిల్ 14న కేంద్ర కార్యక్రమం - వ్యాసరచన పోటీలు..... :** కొత్తగూడెంలో కేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. సింగరేణి సంస్థ పరిధిలోని అన్ని ఏరియాల్లో 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు "అంబేద్కర్ దేశం - సమాజానికి చేసిన సేవలు" అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించ నున్నారు.

ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ఐదు ప్రోత్సాహక బహుమతులు అందజేయనున్నారు. బహుమతులను ఏప్రిల్ 14న జరిగే ప్రధాన కార్యక్రమంలో ప్రదానం చేస్తారు.

**12.60 లక్షల బడ్జెట్ మంజూరు.....:** అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణకు సింగరేణి సంస్థ మొత్తం 12 లక్షల 60 వేల బడ్జెట్‌ను మంజూరు చేసింది.


**ఏరియాల వారీగా నిధుల కేటాయింపు ఇలా ఉంది :** 1 లక్ష చొప్పున: కార్పొరేట్ కార్యాలయం, కొత్తగూడెం, ఇల్లందు, మణుగూరు, ఆర్జీ-1, ఆర్జీ-2, ఆర్జీ-3 మరియు ఏపీఏ, భూపాలపల్లి, బెల్లంపల్లి, మందమర్రి, శ్రీరాంపూర్ ఏరియాలకు. అదేవిధంగా 50 వేల చొప్పున:ఎస్టీపీ పీపీ జైపూర్, సత్తుపల్లి ఏరియాలకు 35 వేలు సింగరేణి భవన్, హైదరాబాద్ కార్యాలయం 25 వేలను నైనీ (ఒడిశా) కు బడ్జెట్ కింద కేటాయించింది సింగరేణి సంస్థ.

**అన్ని ఏరియాల్లో కమిటీలు -- ఘనంగా నిర్వహణకు పిలుపు......:** ప్రతి ఏరియాలో వేడుకల నిర్వహణ కోసం ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలని యాజమాన్యం ఆదేశించింది. జనరల్ మేనేజర్‌కు ప్రత్యేక అధికారి కన్వీనర్‌గా వ్యవహరించగా, ఏరియా ఇంజనీర్, పర్సనల్ విభాగం అధికారి, సివిల్ విభాగం అధికారి సభ్యులుగా ఉంటారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘాల నుంచి ప్రతినిధులు కూడా కమిటీలో భాగస్వామ్యం కానున్నారు.సింగరేణి సంస్థ పరిధిలోని అన్ని ఏరియాల్లో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల భాగస్వామ్యంతో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని జనరల్ మేనేజర్ (పర్సనల్), పరిశ్రమ సంబంధాలు మరియు ప్రాజెక్టుల విభాగం అధికారులు పిలుపునిచ్చారు. గుర్తింపు పొందిన కార్మిక సంఘాలు, ప్రతినిధులను కూడా ఆహ్వానించారు.

## పరిగి పర్యటనకు హరీశ్ రావు

**– రైతులకు అండగా బీఆర్ఎస్**

**– పాల్గొన్న మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు**



**మంచిర్యాల, 7,ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** ఇండస్ట్రియల్ పార్క్ పేరిట భూములు కోల్పోతున్న రైతులకు మద్దతుగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు పరిగి పర్యటనకు బయల్దేరారు. ఈ పర్యటనకు బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మాజీ మంత్రి టి హరీశ్ రావు నాయకత్వం వహిస్తున్నారు. హరీశ్ రావు వెంట మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర రెడ్డి, నడిపల్లి దివాకర్ రావు, అలాగే మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీగా పరిగి వైపు తరలివెళ్తున్నారు. ఇండస్ట్రియల్ పార్క్ ఏర్పాటుతో భూములు కోల్పోతున్న రైతులకు అండగా నిలవాలని, వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఈ పర్యటన చేపట్టినట్లు నాయకులు తెలిపారు.



## హెల్త్ అసిస్టెంట్ బాధ్యతలు ఔట్సోర్సింగ్ ఉద్యోగికా?

**జనన మరణ ధృవీకరణ పత్రాల జారీపై అనుమానాలు**





**మంచిర్యాలరూరల్ ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగి నిర్వహించాల్సిన కీలక బాధ్యతలు ఔట్సోర్సింగ్ ఉద్యోగి నిర్వహించడం పై స్థానికంగా ప్రజల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ముఖ్యంగా జనన,మరణ ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియలో అధికారిక బాధ్యతలు మార్పు చేయడం ప్రజల్లో అనుమానాలకు కారణమవుతోంది.సాధారణంగా మున్సిపల్ కార్పొరేషన్‌లో హెల్త్ అసిస్టెంట్ బాధ్యతలు విస్తృతంగా ఉంటాయి.జనన, మరణ ధృవీకరణ పత్రాల దరఖాస్తుల స్వీకరణ,ఫీల్డ్ స్థాయిలో విచారణ నిర్వహించడం,సంబంధిత శానిటరీ ఇన్స్పెక్టర్లకు నివేదిక సమర్పించడం వంటి కీలక పనులు హెల్త్ అసిస్టెంట్ పరిధిలోకి వస్తాయి. అంతేకాకుండా వార్డుల్లో పరిశుభ్రత పర్యవేక్షణ, చెత్త సేకరణపై తనిఖీలు,డ్రైనేజీ శుభ్రతపై సూచనలు ఇవ్వడం,ప్రజల ఆరోగ్య సమస్యలపై ప్రాథమిక సమాచార సేకరణ కూడా వారి బాధ్యతల్లో భాగమే.డెంగీ,మలేరియా వంటి సీజనల్ వ్యాధుల నియంత్రణలో కూడా హెల్త్ అసిస్టెంట్ పాత్ర కీలకం.నిల్వ నీటి తనిఖీలు, లార్వా గుర్తింపు,ఫాగింగ్ కార్యక్రమాల పర్యవేక్షణ,తాగునీటి కాలుష్యంపై తనిఖీలు నిర్వహించడం, వార్డ వారీగా ఆరోగ్య రికార్డులు సిద్ధం చేసి పై అధికారులకు సమర్పించడం వంటి పనులు కూడా వారు నిర్వహిస్తారు.ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, మెడికల్ టీంలతో కలిసి ఫుడ్ షాపులు,హోటళ్లపై పరిశుభ్రత తనిఖీలు చేయడం కూడా వారి అధికార పరిధిలోకి వస్తుంది.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్‌లో జనన,మరణ ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియలో హెల్త్ అసిస్టెంట్ పాత్ర తగ్గించి,ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి చేతిలోకి బాధ్యతలు వెళ్లినట్లు సమాచారం వెలుగులోకి వచ్చింది.దరఖాస్తుల స్వీకరణలో కూడా హెల్త్ అసిస్టెంట్ పాత్ర తొలగించారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.కమీషనర్ ఆదేశాల మేరకు ధృవీకరణ పత్రాలు జారీ అవుతున్నప్పటికీ,కీలక స్థాయిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగి పాత్ర ఉండడం గమనార్హంగా మారింది.హెల్త్ అసిస్టెంట్ విధులను ఔట్సోర్సింగ్ ఉద్యోగికి కేటాయించడంలో అధికారుల పాత్ర ఏమిటన్నది ప్రజలకు అర్థం కావడం లేదని స్థానికులు అంటున్నారు.ఒక ఔట్సోర్సింగ్ ఉద్యోగి చేతిలో జనన,మరణ ధృవీకరణ పత్రాల జారీ బాధ్యతలు ఉండడం వల్ల తప్పిదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఇటీవల సోషల్ మీడియాలో సైతం ఈఅంశంపై పలు కథనాలు ప్రచురితమైనట్లు సమాచారం.దాదాపు ఐదారు సంవత్సరాలుగా అదే ఔట్సోర్సింగ్ ఉద్యోగి కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నాడన్న సమాచారం కూడా వెలుగులోకి వచ్చింది.ఇదే సమయంలో ఇటీవల బదిలీ అయిన కమిషనర్ పేరుతో ధృవీకరణ పత్రాలు జారీ అయిన ఘటన సోషల్ మీడియాలో వైరల్ కావడం మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.ఇలాంటి పరిస్థితుల్లో కార్పొరేషన్ పాలకవర్గం,ఉన్నతాధికారులు స్పందించకపోవడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగి తిరిగి బాధ్యతలు అప్పగించి,జనన--మరణ ధృవీకరణ పత్రాల జారీలో పారదర్శకత తీసుకురావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అధికారిక విధులు ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు అప్పగించడం వల్ల పరిపాలనలో లోపాలు తలెత్తే అవకాశం ఉందని వారు అభిప్రాయపడుతున్నారు.జనన, మరణ ధృవీకరణ పత్రాలు అత్యంత ప్రాముఖ్యత కలిగిన ప్రభుత్వ పత్రాలు కావడంతో,వాటి జారీ ప్రక్రియలో కచ్చితత్వం,బాధ్యత,పారదర్శకత అవసరమని నిపుణులు సూచిస్తున్నారు.హెల్త్ అసిస్టెంట్ వంటి బాధ్యతాయుతమైన పోస్టులను పక్కనపెట్టి ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కీలక బాధ్యతలు అప్పగిస్తే భవిష్యత్తులో పరిపాలనా సమస్యలు తలెత్తే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.ఈ నేపథ్యంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పాలకవర్గం, కమిషనర్ స్పందించి స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.హెల్త్ అసిస్టెంట్ బాధ్యతలను తిరిగి అమలు చేసి,జనన--మరణ ధృవీకరణ పత్రాల జారీ ప్రక్రియలో ఎలాంటి తప్పిదాలు జరగకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు సూచిస్తున్నారు.

## మంచిర్యాలలో గిరిజనులకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు

**బీజేపీ సేవా కార్యక్రమం**





**మంచిర్యాల, 7, ఏప్రిల్ (ప్రజా జ్యోతి) :** భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా రెండో రోజు అయినా మంగళవారం నిర్వహించిన సేవా కార్యక్రమంలో భాగంగా, భాజపా నాయకుడు డాక్టర్ రఘునందన్ ఆధ్వర్యంలో గిరిజనులకు ఉచిత కంటి శస్త్రచికిత్సలు మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించారు. పట్టణంలోని ఆయన ఆసుపత్రిలో ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన పలువురు గిరిజనులకు ఆపరేషన్లు విజయవంతంగా నిర్వహించగా, అనంతరం వారికి అవసరమైన మందులను కూడా ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు మున్నారాజ సిసోడియా, గోలి రాము, తుల మధుసూదన్ రావు మాట్లాడుతూ, నేటి సమాజంలో చాలా మంది సేవా కార్యక్రమాలను వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. కానీ డాక్టర్ రఘునందన్ మాత్రం ఎలాంటి రాజకీయ ఆశలు లేకుండా, ఇతర జిల్లాకు చెందిన గిరిజనుల బాధను అర్థం చేసుకొని వారికి అండగా నిలవడం అభినందనీయ మన్నారు.భారతీయ జనతా పార్టీ అనేది కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ప్రజాసేవకు కట్టుబడి ఉన్న నాయకులను తయారు చేసే వేదిక అని తెలిపారు. దేశ భవిష్యత్తు బీజేపీతోనే ముడిపడి ఉందని, ముఖ్యంగా యువత పార్టీ అభివృద్ధి కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు.


ఈ సందర్భంగా డాక్టర్ రఘునందన్‌ను బిజెపి నాయకులు ఘనంగా సత్కరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేందుకు పార్టీ పూర్తి మద్దతు అందిస్తుందని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ, ప్రజలకు సేవ చేసే అవకాశం తనకు దక్కడం తల్లి దండ్రులు, గురువుల ఆశీర్వాదం వల్లేనని, దీనిని పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని భావోద్వేగంతో చెప్పారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు డాక్టర్ రఘునందన్, మున్నారాజ సిసోడియా, గోలి రాము, కొయ్యల హేమాజీ, కాసెట్టి నాగేశ్వరరావు, తుల మధుసూదన్ రావు, బొలిశెట్టి తిరుపతి, తాజ్, దాస్య నాయక్, లగిశెట్టి కమలాకర్, లింగన్నపేట విజయ్ కుమార్, మిట్టపల్లి మొగిలి, వడ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఆసుపత్రి సిబ్బంది, చికిత్స పొందిన రోగులు, వారి కుటుంబ సభ్యులు కూడా హాజరయ్యారు.

## నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం: ఎమ్మెల్యే మేఘారెడ్డి

- లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి): నిరుపేదల అభ్యున్నతే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కళ్యాణ లక్ష్మి , షాదీ





ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన రెండేళ్లలో పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఒక్కో లబ్ధిదారునికి రూ.5 లక్షలు అందజేసి సొంతింటి కలను నెరవేర్చుతున్నామని తెలిపారు. అలాగే అర్హులైన ప్రతి నిరుపేదకు రేషన్ కార్డులు జారీ చేసి, సన్న బియ్యం అందజేస్తూ వారి ఆకలి తీర్చుతున్నామని పేర్కొన్నారు. వనపర్తి నియోజక వర్గంలోని 8 మండలాలు, 2 మున్సిపాలిటీలకు చెందిన 178 మంది లబ్ధిదారులకు రూ.1.16 లక్షల విలువైన చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ-కట్టుదిట్టంగా నిర్వహణకు ఆదేశాలు

గద్వాల ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):



మంగళవారం జిల్లా కేంద్రంలోని విశ్వభారతి టెక్నో పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షల నిర్వహణ తీరును జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని తరగతి గదులను సందర్శించి,విద్యార్థులు పరీక్ష రాస్తున్న విధానాన్ని పరిశీలించారు.పరీక్షా కేంద్రాల్లో ఎలాంటి మాల్ ప్రాక్టీస్‌కు అవకాశం లేకుండా కట్టుదిట్టంగా పరీక్షలను నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.కేంద్రంలోకి ఎలక్ట్రానిక్ పరికరాలు,సెల్ ఫోన్లు అనుమతించరాదని స్పష్టం చేశారు.పరీక్ష సమయంలో బిట్ పేపర్లు సమయానికి అందజేయాలని,సమాధాన పత్రాలు స్వీకరించే సమయంలో జాగ్రత్తగా పరిశీలించాలని సూచించారు.విద్యార్థులకు తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని,వేసవి తీవ్రత దృష్ట్యా ఎవరైనా అస్వస్థతకు గురైతే వెంటనే వైద్య సేవలు అందించేందుకు ఓఆర్ఎస్,అత్యవసర మందులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు.పరీక్షలు ముగిసేంత వరకు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పరీక్షా కేంద్రం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ విద్యార్థులకు బ్యాక్లాగ్ పరీక్షలకు అవకాశం కల్పించాలి

ఎస్ఎఫ్ఐ పాలమూరు యూనివర్సిటీ

కొల్లాపూర్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి
పాలమూరు యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ విద్యార్థులకు రెండు,నాలుగు, ఆరవ సెమిస్టర్ తో పాటు ఐదవ సెమిస్టర్ సప్లమెంటరీకి షెడ్యూల్



ప్రకటించారని దానితోపాటు మొదటి,మూడవ సెమిస్టర్ సప్లమెంటరీ కి అవకాశం కల్పించాలని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ ప్రవీణ కి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులు పై తరగతులైన పీజీ, బీఎడ్ ఎంట్రెన్స్లు రాయాలన్నా అదేవిధంగా ఇతర ఉద్యోగ అవకాశాల కోసం వెళ్లాలన కచ్చితంగా డిగ్రీ అవసరమని కాబట్టి మానవతా దృక్పథంతో డిగ్రీ ఫైనల్ ఇయర్ రెగ్యులర్ విద్యార్థులకు ఒకటవ,మూడవ సెమిస్టర్ పరీక్షలకు అవకాశం కల్పించాలని వారు కోరారు.ఈ సందర్భంగా ప్రవీణ సానుకూలంగా స్పందించారు, విద్యార్థులకు న్యాయం జరిగేలా అధికారులతో మాట్లాడు తామని అన్నారు. కార్యక్రమంలో పాలమూరు యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ కార్యదర్శి బత్తిని రాము ఉపాధ్యక్షులు ఉదయ్,సుధాకర్ సహాయ కార్యదర్శులు తౌపిక్, త్రివేణి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే అనుకున్న లక్ష్యాలు సాధిస్తాం:జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్

గద్వాల ఏప్రిల్ 07(ప్రజా జ్యోతి ప్రతినిధి): ప్రతి మనిషి జీవితంలో ఆరోగ్యంగా ఉండడం ప్రధానమని,ఆరోగ్యాన్ని కాపాడుకుంటేనే ఎవరైనా సరే తాము అనుకున్న లక్ష్యాలను సాధించగలుగు







తారని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం వరల్డ్ హెల్త్ డే సందర్భంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఆరోగ్య వారోత్సవాల నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గద్వాల పాత డీఎంహెచ్వో కార్యాలయం వద్ద గద్వాల శాసనస భ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ హెల్త్ డే ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ప్రభుత్వ మెడికల్, నర్సింగ్ కళాశాలల విద్యార్థులతో పాటు ముఖ్య అతిథులు,వైద్య సిబ్బంది ర్యాలీలో పాల్గొనగా పాత బస్టాండ్ మీదుగా కృష్ణవేణి చౌరస్తా వరకు కొనసాగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,"టుగెదర్ ఫర్ హెల్త్ స్టాండ్ విత్ సైన్స్" నినాదంతో ఈ ఏడాది వరల్డ్ హెల్త్ డే ను నిర్వహించుకోవడం జరుగుతోంద న్నారు. జిల్లాలోని ప్రభుత్వ వైద్యశాలలలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ధ్యేయంగా వైద్యాధికారులు,సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని పేర్కొన్నారు.ఆరోగ్యాన్ని కాపాడుకో వడానికి ప్రతి మనిషి తమ జీవితంలో వ్యాయామాన్ని,యోగ,ధ్యానంను ఒక భాగంగా చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపుని చ్చారు.గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ,మనిషికి ఎంత సంపద ఉన్నా ఆరోగ్యం లేకపోతే వృధానే అని అభిప్రాయప డ్డారు.అందుకే మన పెద్దలు"ఆరోగ్యమే మహాభాగ్యం"అనే నినాదాన్ని చెప్పడం జరిగింద న్నారు.ఆరోగ్య వారోత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వాము లను చేసి అవగాహన కలిగించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు.ఈకార్యక్ర మంలో గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ జయలక్ష్మి ,డిఎంహెచ్ఓ సంధ్య కిరణ్మయి,డిడబ్ల్యుఓ సునంద,గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకి రామ్ సాగర్,పలువురు కౌన్సిలర్లు,లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు,వైద్యాధికారులు,ఆశా కార్యకర్తలు,ఇతర వైద్య సిబ్బంది, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలి - కలెక్టర్ ఆదేశం

- వనపర్తిలో నీటి ట్యాంకులు, మౌలిక సదుపాయాలపై సమీక్ష

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి): వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకంలో చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. మంగళవారం పట్టణంలో పబ్లిక్ హెల్త్ విభాగం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించారు. మొదట మర్రికుంట పాల కేంద్రం వెనుక నిర్మిస్తున్న నీటి ట్యాంకును తనిఖీ చేసిన కలెక్టర్, పట్టణంలో ఉన్న నీటి ట్యాంకుల సంఖ్య, సామర్థ్యంపై వివరాలు తెలుసుకున్నారు. ప్రస్తుతం పట్టణంలో 6.5 ఎంఎల్డీ సామర్థ్యంతో 30 నీటి ట్యాంకులు ఉన్నాయని అధికారులు తెలిపారు. ఇంకా 5.5 ఎంఎల్డీ అదనపు సామర్థ్యం అవసరమని పేర్కొన్నారు. అమృత్ పథకంలో భాగంగా 8 ట్యాంకులు మంజూరు కాగా, వాటిలో 5 పనులు ప్రారంభమైనట్లు తెలిపారు. ట్యాంకుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న అన్ని పనులను వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

పెద్దగూడెం కాలనీ పరిశీలన

వనపర్తి మండలం పెద్దగూడెం శివారులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీని కలెక్టర్ సందర్శించారు. కాలనీలో జరుగుతున్న సీసీ రోడ్డు



పనులను పరిశీలించి, అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించాలని అధికారులను ఆదేశించారు. లబ్ధిదారులే ఇళ్లలో నివసిస్తున్నారా అనే విషయాన్ని తనిఖీ చేయాలని తహసిల్దార్‌కు సూచించారు. కాలనీవాసులు తాగునీరు సహా పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ డీఈ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిలు కష్టపడి చదివి లక్ష్యాలను సాధించాలి : కలెక్టర్ ఖుష్బూ గుప్తా

- హన్వాడ, వేపూర్ గురుకుల పాఠశాలల తనిఖీ
- భోజన నాణ్యత, వసతులపై సమీక్ష

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి బ్యూరో)
విద్యార్థినులు తమ మంచి భవిష్యత్తు కోసం కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా సూచించారు. మంగళవారం హన్వాడ మండలంలోని హన్వాడ, వేపూర్ మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలను కలెక్టర్ సందర్శించి తనిఖీ చేశారు. ముందుగా హన్వాడ గురుకుల పాఠశాలను పరిశీలించిన ఆమె, 7వ తరగతి విద్యార్థినులతో మాట్లాడుతూ ఇప్పటి నుంచే క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని, భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రోత్సహించారు. పాఠశాల వంటగదిని తనిఖీ చేసి భోజన నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత పాటించాలని, మెనూ ప్రకారం ఆహారం అందించాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం మరుగుదొడ్లు, డార్మిటరీలు, తరగతి గదులను పరిశీలించి వేసవి కాలంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. తదుపరి వేపూర్ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించిన కలెక్టర్, 10వ తరగతి విద్యార్థినులతో మాట్లాడి ఎస్ఎస్సీ బయాలజీ పరీక్షపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. పబ్లిక్ పరీక్షలు విద్యార్థుల జీవితంలో తొలి



మైలురాయిగా ఉంటాయని, భయపడకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని సూచించారు.

విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై కూడా వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, హిమోగ్లోబిన్ స్థాయిలను క్రమం తప్పకుండా పరీక్షించాలని, పోషకాహారం తీసుకోవడం అవసరమని తెలిపారు. ఆకుకూరలు, గుడ్లు వంటి ఆహారం ద్వారా ఐరన్, కాల్షియం, ప్రోటీన్లు లభిస్తాయని పేర్కొన్నారు. డార్మిటరీలను పరిశీలించి వేసవిలో ఇబ్బందులు లేకుండా అవసరమైన పంకాలు ఏర్పాటు చేయాలని ఆదేశించిన ఆమె, పాఠశాలలో సరిపడా మరుగుదొడ్లు ఉన్నాయా అని తెలుసుకున్నారు. వంటగది, స్టోర్‌రూమ్‌ను పరిశీలించి బియ్యం, గుడ్ల నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో కలిసి భోజనం చేసి నాణ్యతను స్వయంగా పరిశీలించారు.

## తెలంగాణను ప్రపంచ స్థాయి పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ ప్రాజెక్టు ముందు అడుగు....

తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ శాఖ టూరిజం పర్యటక పురావత్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..

కొల్లాపూర్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి
తెలంగాణ టూరిజం శాఖ ఇకపై పర్యాటకులకు భక్తులు ఆకాశ మార్గంలో సోమశిల శ్రీశైలం హెలికాప్టర్ ద్వారా దర్శించే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ నెల 9 నుంచి ప్రత్యేక హెలికాప్టర్ సేవలు సోమశిల గ్రామంలో ప్రారంభం కానుంది. అక్కడి నుండి శ్రీశైలం భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దర్శనం ఆల్ ఇన్ వన్ టూర్ గా ఈ ప్యాకేజీ ప్రభుత్వ పరంగా ఉంటుంది. ఇది పర్యటనతో పాటు ఆధ్యాత్మిక అనుభూతి కలిగించేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. హైదరాబాదు నుంచి సోమశిల శ్రీశైలం భ్రమరాంబిక దర్శనాలను చేసుకోవడానికి 45 నిమిషాలు హైదరాబాద్ నుండి హెలికాప్టర్లో సమయం పడుతుంది పర్యాటకులు వివరించారు,ప్యాకేజీ అంటే? ప్యాకేజీ లో హైదరాబాదు నుంచి సోమశిల కు హెలికాప్టర్లో ప్రయాణం ఉంటుంది. అక్కడ కృష్ణానది అందాలు ఈ క్షణం లలితాంబిక సోమేశ్వర ఆలయం దర్శనం తర్వాత శ్రీశైలం వెళ్లే అవకాశం ఉంటుంది, చివరగా అదే రోజు తిరిగి హైదరాబాదుకు హెలికాప్టర్లో చేరుకునే అవకాశాలు ఉన్నాయి ఈ ప్యాకేజీ ధర ఒక్కరికి రూ,1.10.000గా ప్రభుత్వ టూరిజం శాఖ నిర్ణయిస్తారు.రెండు రోజుల ప్యాకేజీ మరింత ప్రత్యేకంగా ఉంటుంది. ఇందులో సోమశిల, శ్రీశైలంలో బస, భోజన వసతి, వీఐపీ దర్శనాలు ఉంటాయి. ఒక్కొక్కరికి రూ.1,40,000గా ధర నిర్ణయించారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే వారికి హైదరాబాద్‌లో అదనపు బస సౌకర్యం కూడా కల్పించనున్నారు.



కొల్లాపూర్ ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు – జూపల్లి.

ఈ హెలీ టూరిజం సేవలను హైదరాబాద్‌కు చెందిన ప్రైవేట్ సంస్థ నిర్వహించనుంది. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. దీనిపై పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ.తెలంగాణను ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా ఈ ప్రాజెక్ట్ ముందడుగు అని పేర్కొన్నారు. కొల్లాపూర్ ప్రాంతాన్ని అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ హెలికాప్టర్ టూర్‌తో సోమశిల, శ్రీశైలం ప్రాంతాలకు పర్యాటకుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లో ఉన్న అందాలు సింగోటం గ్రామంలో లక్ష్మీనరసింహ స్వామి టెంపుల్ అందాలు. సింగోటం కట్టపై క్యాటేజీలు జలాశయంలో యాత్రికులకు లాంచి ఏర్పాటుతో అందాలు, పెండ్లవెల్లి మండలం మల్లేశ్వరం గ్రామంలోని పెద్దగుట్ట పైన ఐలాండ్ క్యాటేజీలు అందాలు. జటప్రోలు గ్రామంలో హరిత హోటల్ కృష్ణా నది తీరాన పుష్కర ఘాట్లు అచ్చంపేట నియోజకవర్గంలో ఉమామహేశ్వర క్షేత్రం. ఈగలపెంట పర్యాటక పరంగా నల్లమల్ల కృష్ణ నది ప్రకృతి అందాలను తినిపించడానికి వస్తున్నా యాత్రకు సోమశిల స్వాగతం పలుకుతున్నది.

## జటప్రోలు బ్రిడ్జి స్థితిలో వ్యవస్థకు గురి

ప్రజలకు వాహనాలకు రాకపోకలకు భయాందోళనకు గురి

కొల్లాపూర్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి
పెంట్లవెల్లి మండలం జటప్రోలు గ్రామం చివరిలో ఉన్న బ్రిడ్జి స్థితుల వ్యవస్థకు గురి అవుతున్నది బ్రిడ్జికి సైడ్ వాళ్ళు పగిలిపోయాయి బ్రిడ్జి పైన వెళ్లేటప్పుడు ప్రజలు వాహనాలు భయాందోళనకు గురవుతున్నారు. ఇట్టి విషయాన్ని పదేపదే ఎన్నిసార్లు పత్రిక ప్రకటనలో రాసిన అధికారులు స్పందించడం లేదు, అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు మాత్రమే అయ్యో పాపం అంటారు



తప్ప. చర్యలు తీసుకునే నాధుడే లేడు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము స్పందించి అందులో భాగంగా రోడ్డు భవనాల శాఖ మంత్రి స్పందించి, ఆర్ అండ్ బి రోడ్డు అధికారులను టెండర్లుకు ప్రకటించి బ్రిడ్జిని సాంక్షన్ చేసి కొత్త బ్రిడ్జి నిర్మించాలని స్థానిక ప్రజలు ప్రభుత్వాన్ని కోరారు, ప్రభుత్వాలు మారిన మంత్రులు మారినా ఎమ్మెల్యేలు మారినా సర్పంచ్లు మారినా జట్టు పోల్ బ్రిడ్జి మాత్రము మారలేదు, ఇప్పటికైనా స్పందించండి బ్రిడ్జిని నిర్మించండి.సముద్ర సెంటర్లో బ్రిడ్జి అటువైపు ఇటువైపు రెండు వైపులా సముద్రము కనబడుతుంది అందువలన దీనిని ప్రభుత్వము స్పందించి కొత్త బ్రిడ్జిని మంజూరు చేయగలరని జటప్రోలు గ్రామ వాసులు రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. రోజురోజుకు బ్రిడ్జికి నాణ్యత కడ్డీలు కంకర తేలుతూ ఉన్నాయి కాబట్టి ఈ బ్రిడ్జి ఎప్పుడు ఏ క్షణాన కూలిపోతున్న భయంధాలనుతో వారి చేతిలో ప్రాణాలు పెట్టుకొని ప్రజలు బ్రిడ్జిని దాటుతున్నారు. టెంపరేచర్ గా మైనర్ రిపేర్లు చేస్తున్నారు తప్ప బ్రిడ్జిని కొత్తగా నిర్మించాలని జటప్రోలు గ్రామ ప్రజలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.

## వృద్ధురాలిని రక్షించిన క్షేత్రస్థాయి అధికారి సాయి

నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) నారాయణపేట జిల్లాలో గురిముల్లా సత్యమ్మ (భర్త: గోపాల్ రెడ్డి) అనే వృద్ధురాలు రోడ్డుపై ఒంటరిగా తిరుగుతున్నట్లు గమనించిన స్థానిక ట్రాఫిక్ పోలీస్ ఎస్ ఐ ఆమెను సురక్షితంగా ఆర్డీఓ కార్యాలయానికి తీసుకువెళ్లారు.



ఆర్డీఓ వృద్ధురాలి వివరాలు తెలుసుకొని వెంటనే క్షేత్రస్థాయి అధికారి సాయి గారికి సమాచారం అందించారు. అనంతరం ఆర్డీఓ గారి ఆదేశాల మేరకు వృద్ధురాలిని వయోవృద్ధుల ఆశ్రమంలో తాత్కాలికంగా చేర్పించడం జరిగింది. వృద్ధురాలికి కుమారుడు ఉన్నట్లు తెలిసినందున, ఆయనను పిలిపించి తల్లిదండ్రుల సంరక్షణ చట్టం ప్రకారం తల్లిదండ్రులను చూసుకోవాలని సూచిస్తూ, అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ గారు హెచ్చరించారు.

ఈ సందర్భంగా క్షేత్రస్థాయి అధికారి సాయి మాట్లాడుతూ, “అనాధగా లేదా సహాయం అవసరమైన వృద్ధులు ఎక్కడ కనిపించినా వెంటనే మాకు సమాచారం అందిస్తే తగిన సహాయం అందిస్తాము” అని తెలిపారు.

## హెలిప్యాడ్ పనులను పరిశీలించిన జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ

కొల్లాపూర్ ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి
కొల్లాపూర్ మండల పరిధిలో ఉన్న సోమశిల గ్రామంలో పర్యటక రంగంలో గ్రామాని దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చే విధంగా మంత్రి జూపల్లి కృష్ణారావు. పర్యాటక రంగంలో సోమశిల గ్రామానికి దేశవ్యాప్తంగా గుర్తింపు. హెలిప్యాడ్ టూరిజం స్థలాన్ని మంగళవారం రోజు పరిశీలించిన జిల్లా పర్యటక అధికారి కల్వరాల నరసింహా.9 నుంచి టూరిజం పర్యాటకులకు అందుబాటులోకి హెలికాప్టర్ టూరిజం సేవలు.జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ.సోమశిల గ్రామంలోని కృష్ణానది అందాలతో పాటుగా శ్రీశైలం వరకు హైద్రాబాద్ నుంచి హెలికాప్టర్ ద్వారా పర్యాటకులకు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెలి టూరిజం సేవలను ఈ నెల 9 వ తేదీ నుంచి అందుబాటు లోకి తీసుకువస్తున్నారు. అందులో భాగంగా సోమశిల లో జరుగుతున్న హెలిప్యాడ్ పనులను నాగర్ కర్నూల్ జిల్లా పర్యాటక శాఖ అధికారి కల్వరాల నరసింహ పరిశీలించారు.పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కృషితో సోమశిల గ్రామంతో పాటుగా కొల్లాపూర్ నియోజకవర్గంలోని ఎన్నో ఆధ్యాత్మిక మరియు పర్యాటక ప్రదేశాలు పర్యాటకులను మరింతగా ఆకర్షించి ఆయా గ్రామాల ప్రజల జీవనోపాధికి దోహదపడుతున్నాయి. పర్యాటక రంగంలో మంత్రి జూపల్లి గారు చేస్తున్న ఎనలేని కృషి ఆయా గ్రామాల ప్రజలతో పాటు కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలు కూడా హర్షిస్తున్నారు. అభివృద్ధిని అడ్డుకునే దళారులు తమ ముఠాలను ఏర్పాటు చేసుకొని వారి స్వార్థం కొరకు స్వభావం కొరకు రియల్ ఎస్టేట్ సంపాదన పనులను సులభంగా చేసుకోవాలని చూస్తున్నా బిజెపి టీఆర్ఎస్ నేతలు. అక్కడి ప్రజలు గ్రామపంచాయతీ అర్థం చేసుకుని ప్రభుత్వం పాలకవర్గం మంత్రులు ఇతర కుల సంఘాల నాయకుల ప్రజలతో చర్చలు జరిపిన తర్వాత ప్రభుత్వము నిర్ణయం తీసుకున్నది. సోమశిల ప్రాంతాన్ని ప్రపంచ పటములోనే తలెత్తుకొని చూసే విధంగా సోమశిల ప్రాంతం ఉంటుంది, ఈ ప్రాంతం ప్రజలకు ఉపాధి యువతకు ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. హెల్ప ప్యాడ్ స్థలాన్నికి సంబంధించిన భూములలో ఎస్సీలకు ఎలాంటి సంబంధం లేని విషయం, కానీ ఎస్సీలను తీసుకొని బిజెపి నేత ఏలేని సుధాకర్ రావు. దళితుల పట్ల ఎస్సీలలో కొంతమందిని ఆసరాగా మద్దతుగా తీసుకొని ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నాలు చేస్తున్నారని వివరించారు. సోమశిల గ్రామ ప్రజలు ఈ విషయం పైన మీరు ఆలోచించండి.



# టెండర్ విధానం వద్దు, చేనేత కార్మికుల ఆవేదన




**శాయంపేట మార్చి 7 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ప్రభుత్వం టెక్స్ విధానాన్ని రద్దు చేసి టెండర్ విధానాన్ని ప్రవేశపెట్టడంపై చేనేత కార్మికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ టెండర్ విధానం వల్ల చేనేత రంగం ప్రైవేటీకరణ దిశగా వెళ్లి, సంప్రదాయ కార్మికులకు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అమలులోకి తీసుకురావాలని భావిస్తున్న టెండర్ విధానం ద్వారా ప్రైవేటు వ్యక్తులు, సంస్థలు వస్త్రాల కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే అవకాశం కల్పించబడుతుందని, దీనివల్ల చిన్నతరహా చేనేత కార్మికులు పోటీ చేయలేక తీవ్ర నష్టపోతారని కార్మికులు పేర్కొన్నారు. ఈ విధానం అమలైతే చేనేత పద్మశాలి కార్మికులు పనిలేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి నెలకొంది అన్నారు. ఈ నేపథ్యంలో చేనేత కార్మికులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించి తమ నిరసనను వ్యక్తం చేశారు. టెండర్ విధానాన్ని వెంటనే రద్దు చేసి, గతంలో అమలులో ఉన్న టెక్స్ విధానాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. టెక్స్ విధానం ద్వారా చేనేత కార్మికులకు నిరంతర ఉపాధి లభించిందని, వారి జీవనోపాధి స్థిరంగా కొనసాగిందని వారు గుర్తుచేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, వారికి చేతినిండా పని కల్పించే విధానాలను అమలు చేయాలని వారు కోరారు. చేనేత రంగాన్ని కాపాడాలంటే టెక్స్ విధానాన్ని కొనసాగించడం అత్యవసరమని కార్మికులు స్పష్టం చేశారు.

# భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో "బాలిక" చిత్రం షూటింగ్ ప్రారంభం





**హనుమకొండ ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** బెంగుళూరు మహానగర నేపథ్యంలో రూపొందుతున్న "బాలిక" చిత్ర షూటింగ్ ప్రస్తుతం వరంగల్ నగరంలో కొనసాగుతోంది. ఈ సందర్భంగా చిత్ర హీరోయిన్ శృతిక, వరంగల్‌లోని ప్రసిద్ధి చెందిన భద్రకాళి దేవాలయంను సందర్శించి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ కార్యక్రమం అనంతరం దేవస్థానం అర్చకులు పార్నంది నరసింహామూర్తి వారు శృతికకు అమ్మవారి శేష వస్త్రాన్ని బహుకరించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త తొనుపునూరి వీరన్న, సీనియర్ అసిస్టెంట్ కూచన హరినాథ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిత్రబృందం సభ్యులు మాట్లాడుతూ, అమ్మవారి ఆశీస్సులతో షూటింగ్ విజయవంతంగా పూర్తవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వరంగల్ నగరంలోని చారిత్రక ప్రదేశాల్లో చిత్రీకరణ జరగడం సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. స్థానిక భక్తులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి హీరోయిన్‌ను చూసేందుకు ఆసక్తి కనబరిచారు. ఈ సంఘటనతో భద్రకాళి దేవాలయం పరిసరాల్లో కొంతసేపు సందడి నెలకొంది.

# ఎర్రి కుక్క రౌద్రం.. కల్లెడలో రక్తపాతం..!

**– యువకుడి వేలు తెగిపోవడంతో భయం గుప్పిట్లో గ్రామం..**



**పర్వతగిరి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలో భయానక ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన చిరుత సతీష్ సాధారణంగా పనికి వెళ్లి సాయంత్రం ఇంటికి చేరుకుని స్నానం చేస్తుండగా, ఒక్కసారిగా ఎర్రి కుక్క పిశాచంలా దాడి చేసింది. అనూహ్యంగా దూసుకొచ్చిన కుక్క సతీష్ కుడి చేయి భుజాన్ని రక్తం కారేలా కొరికింది. దాడి తీవ్రతకు కిందపడిపోయిన సతీష్‌పై ఆగకుండా విరుచుకుపడిన కుక్క, ఎడమ చేయి ఉంగరపు వేలిని గట్టిగా కొరికి తెంచేసింది. వేలు అక్కడికక్కడే నేలపై పడిపోవడం గ్రామస్తులను షాక్‌కు గురి చేసింది. సతీష్ కేకలు విని పరుగెత్తుకొచ్చిన గ్రామస్తులు, యువకులు ప్రాణాలకు తెగించి కుక్కను తరిమికొట్టారు. రక్తసిక్తంగా ఉన్న బాధితుడిని వెంటనే ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగానే ఉన్నట్లు సమాచారం. ఈ ఘటనతో కల్లెడలో భయాందోళన నెలకొంది. ఎప్పుడెప్పుడు ఎవరిపై దాడి చేస్తుందో తెలియని స్థితి నెలకొనడంతో గ్రామస్తులు ఆగ్రహంతో ఆ ఎర్రి కుక్కను వెతికి చివరకు చంపేశారు. గ్రామంలో ఎర్రి కుక్కలు సంచరిస్తున్న విషయం ముందే తెలిసినా ఎందుకు చర్యలు తీసుకోలేదు? పంచాయతీ, వెటర్నరీ, ఆరోగ్య శాఖలు ఏమి చేస్తున్నాయి? ప్రాణాలు పోయిన తర్వాతే కదా స్పందన? ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా వెంటనే చర్యలు తీసుకుని, గ్రామంలో తిరుగుతున్న ఎర్రి కుక్కలను పట్టుకోవాలని, ప్రజల ప్రాణాలకు భద్రత కల్పించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

# త్రైత శకం 48 కాలసూచిక ఆవిష్కరణ




- ఆధ్యాత్మిక అంశాలతో సమగ్ర కాలసుచిక విడుదల
- ఆవిష్కరించిన ఆర్‌టీఐ జాతీయ చైర్మన్ చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షులు స్రవంతి

**హనుమకొండ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ... హైదరాబాద్ రవీంద్రభారతిలో సమాచార హక్కు చట్ట సాధన కమిటీ జాతీయ అధ్యక్షులు చంటి ముదిరాజ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులతో కలిసి త్రైత శకం 48 కాలసూచికను ఆవిష్కరించారు అని ఇందూ జ్ఞాన వేదిక ప్రభుదా సేవా సమితి ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి తెలిపారు.

**ఆధ్యాత్మిక విషయాల సమగ్ర వివరణ :** ఈ సందర్భంగా చంటి ముదిరాజ్ మాట్లాడుతూ, కాలసూచికలో ఆధ్యాత్మిక అంశాలను సరళమైన భాషలో పొందుపరిచినట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు అందించిన జ్ఞానం ఇందులో విశదంగా వివరించబడిందని పేర్కొన్నారు.

**యుగాది – ఉగాది వివరణ ప్రత్యేకత :** జీవాత్మ, ఆత్మ, పరమాత్మల విశిష్టతలను స్పష్టంగా వివరిస్తూ, "యుగాది" అనే పదం "ఉగాది"గా మారిన విధానాన్ని అర్థవంతంగా వివరించారని తెలిపారు.

**తెలుగు సంప్రదాయ కాలమానం ప్రతిబింబం :** చైత్రమాసం నుండి ఫాల్గుణమాసం వరకు తెలుగు సంప్రదాయ కాలమానాన్ని ప్రతిబింబించే విధంగా ఈ కాలసూచిక రూపొందించబడినందుకు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి శాఖ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఆర్టీఐ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి హరీష్ రావు అక్రమ అరెస్ట్ దుర్మార్గం..

- తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు..



**పరకాల, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** మాజీ మంత్రి ఏమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అక్రమ అరెస్ట్ ను ఖండిస్తున్నానని తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు అన్నారు. ఈ సందర్భంగా నాగుర్ల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... రాష్ట్ర సాధకులు, తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతి పిత, కేసిఆర్ ఆదేశాలమేరకు అలుపెరుగకుండా అవిశ్రాంతంగా తెలంగాణ ప్రజల పక్షాన నిలబడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ కాంగ్రెస్ మంత్రుల భూ కుంభకోణాలను, ఆక్రమణలను వెలికి తీస్తూ, బాధితులైన రైతులకు, భూ యజమానులకు అండగా నిలుస్తున్న మాజీ మంత్రి సిద్దిపేట శాసన సభ్యులు హరీష్ రావు ముందస్తు అక్రమ అరెస్ట్ దుర్మార్గం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజా పాలన పేరు మీద చేస్తున్న భూ కబ్జాలు, భూ ఆక్రమణలు, అవినీతి, హామీల వైఫల్యాన్ని ప్రశ్నిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న బీఆర్ఎస్ నేతలను అక్రమంగా చేసిన అరెస్ట్ లను తీవ్రంగా ఖండిస్తున్నామని, ముఖ్యమంత్రి ఎవరిని అరెస్టు చేయడంలేదు స్వేచ్ఛగా తిరిగే హక్కు ఉందని, మమ్ములను విమర్శించినా అధికారం ఉపయోగించడం లేదు అని చెప్పిన 24 గంటలు గడవక ముందే పర్యటనకు పోవలసిన హరీష్ రావుతో సహా బీఆర్ఎస్ నేతలను ఎందుకు అరెస్ట్ చేశారో ముఖ్యమంత్రి జవాబు చెప్పాలన్నారు. హరీష్ రావు, కేటీఆర్ ఇటీవల బయటపెట్టిన భూ కుంభకోణాలు ప్రభుత్వానికి వణుకు పుట్టిస్తున్నాయని, నిత్యం నిరంతరం ప్రభుత్వ దుర్మార్గాలను ఆధారాలతో సహా ఎత్తి చూపుతూ, ప్రజలకు వివరిస్తూ చైతన్యం చేస్తున్న హరీష్ రావు అరెస్ట్ ప్రభుత్వ పరాకాష్టకు నిదర్శనం, నిర్బంధాలు చేసినా, అరెస్టులు చేసినా బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ నాయకత్వంలో పోరాటాలను ఉధృతం చేస్తుంది, ప్రజా కోర్టులో ఈ ప్రజావంచక కాంగ్రెస్ ప్రభుత్వానికి శిక్ష తప్పదని హెచ్చరించారు.

# ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మిక తనిఖీ




- తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**హన్మకొండ, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మంగళవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఓపీ కౌంటర్ల వద్ద సేవల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, రిజిస్టర్ల నిర్వహణపై సమీక్ష చేశారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసి, ఔషధాల నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లేబర్ రూమ్, వార్డులు మరియు ఇతర విభాగాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కొన్ని వార్డుల్లో స్వల్పంగా శుభ్రత లోపం గమనించిన కలెక్టర్, వెంటనే శుభ్రత ప్రమాణాలను మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. వైద్య సేవల అమలు విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను సేకరించారు. వైద్య సిబ్బంది విధులకు సమయానికి హాజరు కావడంతో పాటు, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రి క్యాంటీన్‌ను కూడా పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా వంట నూనెను పునర్వినియోగం చేయవద్దని హెచ్చరించారు. మొత్తం ఆసుపత్రి నిర్వహణను మరింత సమర్థవంతంగా, శుభ్రతతో నిర్వహిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, డ్యూటీ డాక్టర్లు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మిక తనిఖీచేసిన జిల్లా కలెక్టర్




**హన్మకొండ, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి) :** హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ మంగళవారం హన్మకొండలోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను ఆకస్మికంగా సందర్శించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను సమగ్రంగా పరిశీలించారు. మొదటగా ఓపీ కౌంటర్ల వద్ద సేవల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్, రిజిస్టర్ల నిర్వహణపై సమీక్ష చేశారు. అనంతరం ఫార్మసీని తనిఖీ చేసి, ఔషధాల నిల్వలు, పంపిణీ విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లేబర్ రూమ్, వార్డులు ఇతర విభాగాలను సందర్శించి, అక్కడి పరిస్థితులను పరిశీలించారు. కొన్ని వార్డుల్లో స్వల్పంగా శుభ్రత లోపం గమనించిన కలెక్టర్, వెంటనే శుభ్రత ప్రమాణాలను మెరుగుపరచాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. వైద్య సేవల అమలు విధానంపై వివరాలు అడిగి తెలుసుకున్న కలెక్టర్, రోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారికి అందుతున్న సేవలపై అభిప్రాయాలను సేకరించారు. వైద్య సిబ్బంది విధులకు సమయానికి హాజరు కావడంతో పాటు, రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రి క్యాంటీన్‌ను కూడా పరిశీలించిన కలెక్టర్, ఆహార పదార్థాల నాణ్యతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా వంట నూనెను పునర్వినియోగం చేయవద్దని హెచ్చరించారు. మొత్తం ఆసుపత్రి నిర్వహణను మరింత సమర్థవంతంగా, శుభ్రతతో నిర్వహిస్తూ, రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి పనిచేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఆర్ఎంఓ డాక్టర్ మంజుల, డ్యూటీ డాక్టర్లు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంజిఎంను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాయిని..




**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 07, (ప్రజాజ్యోతి) :** ఎంజిఎం దవాఖానలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. జనరల్ ఓపి విభాగంలో రోగులకు అందిస్తున్న సేవలను పరిశీలించారు. విధులల్లో ఉన్న వైద్యులతో నేరుగా మాట్లాడారు. రోగులకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుపేరేండెంట్ ఛాంబర్‌లో ఇటీవలే దవాఖానలో జరుగుతున్న పరిణామలపై సుదీర్ఘంగా చర్చించారు. మెడిసిన్ విభాగాలో ఉన్న అలసత్వం కావాల్సిన నిధులపై సత్వరమే ప్రణాళిక ఇవ్వాలని కోరారు. పేద ప్రజలకు వైద్యారోగ్యంలో కల్పవృక్షం లాంటి ఈ దవాఖానను ప్రతి ఒక్కరి అంకిత భావంతో పనిచేయాలని కోరారు.

# నర్సంపేట పట్టణాన్ని మోడల్ సిటీగా తీర్చిదిద్దుతాం

**– పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం**
**– మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్**



**నర్సంపేట ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి) :** నర్సంపేట మున్సిపల్ పరిధి లోని 26వ వార్డు నర్సంపేట నియోజక వర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి పెండెం శ్రీ లక్ష్మీరామానంద్, వైస్ చైర్మన్ శ్రీ గంధం నరేందర్ గుప్తా, స్థానిక కౌన్సిలర్ మండల శ్రీదేవి-శ్రీని వాస్‌తో కలిసి వార్డులో పర్యటించడం జరిగింది.. ఈ సంద ర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మీరామానంద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణాన్ని మోడల్ సిటీగా అన్ని రంగాలలో తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని, పట్టణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు, శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి నేతృత్వంలో వారి సహకారంతో 26వ వార్డులో ఇటీవల దాదాపు 90,00000/- రూపాయలతో మెయిన్ రోడ్డు నుండి జయశ్రీ థియేటర్ నుండి పెద్ద కాలువ వరకు సీసీ రోడ్డు, మెయిన్ రోడ్డు భవాని టెంట్ హౌస్ నుండి పెద్ద కాల్వ వరకు సీసీ రోడ్డు మరియు సైడ్ కాలువ, మెయిన్ రోడ్డు సెంట్రల్ బ్యాంకు నుండి పెద్ద కాలువ వరకు సీసీ రోడ్డు కల్వర్టులు, పెద్ద కాలువ వెనుక కాలనీలో సీసీ రోడ్డు, పెద్ద కాలువపై డబుల్ సీసీ రోడ్డు, సంజీవని అనాథ ఆశ్రమం వద్ద దాదాపు 100 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు, పార్టీలకతీతంగా వార్డులను అభివృద్ధి చేయడమే తమ కర్తవ్యమన్నారు శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు పర్యటనకు వచ్చినప్పుడు పలు హామీలను ఇవ్వడం జరిగిందని, ఎన్నికలు ముగిసి పాలకవర్గం ఏర్పడిన వెంటనే వాటిని అమలు చేసే దిశగా ముందుకు వెళ్తున్నామన్న విషయాన్ని వార్డు ప్రజలకు గుర్తు చేశారు ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేస్తామని హామీ ఇవ్వడం జరిగింది, అంతే కాకుండా నేడు వార్డులో పర్యటిస్తున్నప్పుడు మా దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు, వార్డులో అవసరమైన సీసీ రోడ్లు, సైడ్ కాలువలు, పెద్ద కాలువపై అవసరమైన చోట కల్వర్టులు నిర్మాణాలు చేపట్టి వార్డు అభివృద్ధికి సహకరిస్తామని అన్నారు, వార్డులోని నీటి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి నీటి సమస్య రాకుండా చర్యలు చేపడతామన్నారు అదే విధంగా పారిశుద్ధ్యం సానిటేషన్ పనులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కాట భాస్కర్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, మాజీ ఎంపీటీసీ కాట ప్రభాకర్, వార్డు ఆఫీసర్లు కాట శ్రీనివాస్, సుష్మ, వార్డు జవాన్ మాదాసి భరత్, వార్డు నాయకులు మేడం కుమార్, కొత్తగట్టు ప్రశాంత్, కొత్తగట్టు కుమార్, దేశీ సాయి పటేల్, కీసరి రాంబాబు, కాట అఖిల్, నల్గొండ వంశీ, మండల గణేష్, కొత్తగట్టు సాయిరాజు, ఊగ సాయి చరణ్, దేవోజు హేమంత్, చీకటి శివమణి, గుండెబోయిన కోటి, అడుప రాంబాబు, నాడెం రామకృష్ణ, రవి, శ్రీనివాస్, రమేష్, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిపై నమ్మకం తగ్గిందా..?

- 501లో 205 డెలివరీలు ప్రైవేట్‌కు పారిపోయాయి..!
- ప్రభుత్వ ఆసుపత్రిపై మండల ప్రజలకు నమ్మకం లేదా..?
- అబార్షన్లు 206, ఇది వైద్య సేవలా? లేక వ్యవస్థ వైఫల్యమా? పర్వతగిరిలో కలవరపెడుతున్న గణాంకాలు
- పీహెచ్‌సీ ఉన్నా ప్రయోజనం ఏంటి? గర్భిణీలు ప్రైవేట్ వైపు పరుగులు
- ఉన్నతాధికారులు వెంటనే సమీక్ష నిర్వహించి, లోపాలను సరిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.




**పర్వతగిరి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంపై ప్రజల విశ్వాసం క్రమంగా తగ్గిపోతుందా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గతంతో పోలిస్తే ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీల సంఖ్య తగ్గిపోవడం, అదే సమయంలో ప్రైవేట్ హాస్పిటల్స్‌లో పెరగడం ఈ అనుమానాలకు బలం చేకూరుస్తోంది. ఏప్రిల్ 2025 నుండి మార్చి 2026 వరకు నమోదైన గణాంకాల ప్రకారం, మొత్తం 501 డెలివరీలు చోటుచేసుకోగా, అందులో కేవలం 296 మాత్రమే ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగాయి. మిగతా 205 డెలివరీలు ప్రైవేట్ హాస్పిటల్స్‌లో జరగడం గమనార్హం. ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులో ఉన్నప్పటికీ గర్భిణీలు ప్రైవేట్ వైపు మళ్లడం వెనుక కారణాలపై చర్చ జరుగుతోంది. స్థానికుల అభిప్రాయం ప్రకారం, పీహెచ్‌సీలో తగిన సౌకర్యాల లోపం, వైద్య సిబ్బంది కొరత, అత్యవసర సేవలలో ఆలస్యం వంటి సమస్యలు గర్భిణీలను ప్రైవేట్ ఆసుపత్రుల వైపు నెడుతున్నాయి. సమయానికి వైద్యులు అందుబాటులో ఉండరు, అవసరమైనప్పుడు రిఫర్ చేస్తారు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇంకా ఇదే కాలంలో 206 అబార్షన్‌లు నమోదవడం పరిస్థితి తీవ్రతను మరింత పెంచుతోంది. గర్భిణీల పర్యవేక్షణలో లోపాలున్నాయా? సరైన అవగాహన కల్పించడంలో విఫలమయ్యారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రసూతి సేవల కోసం పలు పథకాలు అమలు చేస్తున్నప్పటికీ, అవి గ్రామీణ స్థాయిలో సమర్థవంతంగా అమలవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పరిస్థితి ఇలాగే కొనసాగితే పర్వతగిరి ప్రభుత్వ ఆసుపత్రిపై ప్రజల నమ్మకం పూర్తిగా కోల్పోయే ప్రమాదం ఉందని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్వతగిరి పీహెచ్‌సీ పనితీరుపై ఉన్నతాధికారులు వెంటనే సమీక్ష నిర్వహించి, లోపాలను సరిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

# హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయండి

తుంగతుర్తి, ఏప్రిల్ 7,(ప్రజా జ్యోతి):
ఈనెల 9న మండల కేంద్రంలోని రామాలయం ప్రాంగణంలో జరిగే హిందూ సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని అర్చకుడు కాటూరి రామాచార్యులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని



రామాలయంలో సమ్మేళనానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ స్థాపించి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ హిందూ సమ్మేళనాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇట్టి సమ్మేళనానికి ధర్మరక్షణ పీఠం జగిత్యాల శ్రీశ్రీశ్రీ డాక్టర్ లక్ష్మీ నారాయణ స్వామిజీ హాజరవుతారని, పార్టీలకు అతీతంగా అందరూ హాజరుకావాలన్నారు. ముఖ్యంగా శివస్వాములు, అయ్యప్ప స్వాములు, గోవింద స్వాములు, దుర్గామాత స్వాములు, హిందూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ భక్తులు గోపగాని రమేష్ గౌడ్, పులిపంపుల సైదులు గౌడ్, ఎనగందుల సంజీవ, కాసం మల్లయ్య, తల్లాడ కేదారి, అంబటి రమేష్, పెండెం మధుసూదన్, బత్తుల శ్రీను, అంబటి రాములు, ఎనగందుల గిరి, గూడూరి శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సిబ్బందికి మొబైల్ ఫోన్ల పంపిణీ

మోత్కూర్ ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఐసిడిఎస్ – సిడిపిఓ ఆధ్వర్యంలో అంగన్వాడీ సూపర్‌వైజర్లు మరియు అంగన్వాడీ టీచర్లకు చరవాణిల (మొబైల్ ఫోన్లు) పంపిణీ కార్యక్రమం ఘనంగా



నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి శాసనసభ్యులు శ్రీ మందుల సామేలు ముఖ్య అతిథిగా విచ్చేసి మొబైల్ ఫోన్లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అంగన్వాడీ సిబ్బంది గ్రామీణ స్థాయిలో తల్లి–శిశు సంక్షేమానికి కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం అందజేస్తున్న ఈ మొబైల్ ఫోన్ల ద్వారా సేవలను మరింత సమర్థవంతంగా అందించవచ్చని పేర్కొన్నారు. డిజిటల్ విధానంలో డేటా నమోదు, పర్యవేక్షణ, మరియు ప్రభుత్వ పథకాల అమలు మరింత వేగవంతం అవుతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, సిడిపిఓ, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం లబ్ధిదారులు ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## కళ కళా కోసం కాదు కళ ప్రజల కోసం

### సిపిఐ జిల్లా కార్యదర్శి దామోదర్ రెడ్డి

ఆలేరు ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి:
కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు




అవుతున్న ఇప్పటికీ కళాకారులకు కవులకు అర్హులైన పేద కళాకారులకు ప్రభుత్వం సరైన గుర్తింపు లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ఆర్యవైశ్య భవనంలో సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పోశయ్య, ప్రవీణ్, యాదగిరి, సోమనసయ్య, హేమలత ,నర్సింలు, కనకయ్య ,రాజు, ఏలేంద్ర ,కవితా, పద్మ ,కృష్ణమ్మ ,కలమ్మ ,అనురాధ ,వసంత ,తేజ తదితరులు పాల్గొన్నారు.

## గాలికుంటు వ్యాధి టీకాల పంపిణీ

### గ్రామ సర్పంచ్ వేరుపులు రజిత శ్రీరాములు

ఆలేరు ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని పెద్ద బావి (చాకం పల్లి ) గ్రామంలో గ్రామ సర్పంచ్ వేలుపుల రజిత శ్రీరాములు ఆధ్వర్యంలో గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా 370 పశువులకి టీకాలు



వేశారు. అనంతరం మాట్లాడుతూ ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారి శ్రీకాంత్, వార్డు సభ్యులు వైద్య సిబ్బంది గ్రామస్తులు పశువుల కాపర్లు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి

## అంగన్వాడి సూపర్వైజర్లకు టీచర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి, ఏప్రిల్ 7,(ప్రజా జ్యోతి): రాష్ట్రంలో అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని



తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అంగన్వాడి సూపర్వైజర్లకు టీచర్లకు చరవాణి లను పంపిణీ చేసి మాట్లాడారు. మహిళలు, చిన్నారుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకోని అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందన్నారు.అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లకు సెల్ ఫోన్లు పంపిణీ చేయడం ద్వారా డిజిటల్ సేవలను మరింత అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు.
దీని ద్వారా ప్రభుత్వ పథకాల అమలు వేగవంతం కావడంతో పాటు సమాచార మార్పిడి సులభతరం అవుతోందని పేర్కొన్నారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంగన్వాడీ రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపుతు గ్రామీణ ప్రాంతాల్లో మహిళా, శిశు సంక్షేమ సేవలను మెరుగుపర్చడానికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పిస్తోందన్నారు.అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వంపై నమ్మకం ఉంచి ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని తెలిపారు.
అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి ద్వారా గ్రామీణ కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూరుతుందని ఆయన పేర్కొన్నారు.
అనంతరం నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన ముఖ్యమంత్రి సహాయ నిది, కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,స్థానిక తహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, ఎంఈఓ బోయిని లింగయ్య,తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి,మద్దిరాల, నూతనకల్, నాగారం, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్దన్, అవిల మల్లు, తోడుసు లింగయ్య, నాగం



సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు రేగటి రవి, పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, మాచర్ల అనిల్, కొండ రాజు, పెద్ద బోయిన అజయ్, పచ్చిపాల సుమతి, దాయం ఝాన్సీ రాజిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను నాయకులు యువజన నాయకులు, పలు మండలాల అంగన్వాడి సూపర్వైజర్లు,టీచర్లు, వివిధ శాఖల అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రతి దాన్యపు గింజ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే మందుల సామెల్

తుంగతుర్తి, ఏప్రిల్ 7,(ప్రజా జ్యోతి):
కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చిన ప్రతి ధాన్యపు గింజలు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామెల్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు సేవా సహకార



సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, ప్రతిపక్షాలు తట్టుకోలేక రాద్ధాంతం చేస్తున్నాయని మండిపడ్డారు. గత ప్రభుత్వం ఏ ఒక్క కుటుంబానికి రేషన్ కార్డును అందించలేదని విమర్శించారు. మొదటి విడత ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. రెండో విడతలు మరింత మంది అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను నిర్మించనున్నట్లు తెలిపారు.రైతులు గిట్టుబాటు ధర పొందాలంటే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి ప్రభుత్వం అందించే ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2389, బి గ్రేడ్ ధాన్యానికి రూ.2369 మద్దతు ధర పొందాలని అన్నారు.దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి మోసపోవద్దని సూచించారు. వేసవికాలం దృష్ట్యా ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా నీడ,నీటి వసతి తోపాటు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. ధాన్యం విక్రయించిన రైతులకు డబ్బులు సకాలంలో అందే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, సత్యం తాహసిల్దార్ దయానందం, ఎంపీడీవో శేష్ కుమార్, వ్యవసాయ శాఖ ఏడిఏ రమేష్ బాబు, కోపరేటివ్ సీనియర్ ఇన్స్పెక్టర్ ఎస్ కే బడే సాబ్, సొసైటీ సీఈవో యాదగిరి,తుంగతుర్తి సింగిల్ విండో మాజీ చైర్మన్ గుడిపాటి సైదులు, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, తుంగతుర్తి,మద్దిరాల, నూతనకల్, నాగారం, మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, దొంగరి గోవర్దన్,అవిల మల్లు, తోడుసు లింగయ్య, నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా నాయకులు రేగటి రవి, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బికోజి,తుంగతుర్తి పట్టణ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు యాదవ్, మాచర్ల అనిల్, కొండ రాజు, పెద్ద బోయిన అజయ్, గంగరాజు,పచ్చిపాల సుమతి,దాయం ఝాన్సీ రాజిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలను నాయకులు యువజన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ లో ధాన్యం కొనుగోలులో హైడ్రామా!

## మొరాయించిన మిల్లర్లు... ఆగ్రహించిన అన్నదాతలు

## ఎమ్మెల్యే,అధికారుల చొరవతో కొనుగోళ్లు పునః ప్రారంభం

మిర్యాలగూడ, ఏప్రిల్ 07,( ప్రజాజ్యోతి ):
ఆసియా ఖండంలోనే రైస్ మిల్లులకు ప్రఖ్యాతిగాంచిన మిర్యాలగూడ పట్టణంలో ధాన్యం కొనుగోలులో 2రోజులుగా హైడ్రామా చోటు చేసుకుంది. సోమవారం రాత్రి రైతులకు మిల్లర్లకు మధ్యన వాగ్వివాదం చోటు చేసుకోవడంతో మిల్లర్స్ ధాన్యం కొనుగోళ్లు నిలిపివేశారు. దీంతో పట్టణంలోని మిల్లుల వద్ద పెద్ద ఎత్తున ధాన్యం ట్రాక్టర్లు





బారులు తీరాయి.తీవ్ర నిరాశకు గురైన అన్నదాతలు ఆగ్రహంతో మంగళవారం రోడ్డెక్కి ఆందోళన చేపట్టారు. దీంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయి గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో విషయం తెలుసుకుని వేగంగా స్పందించిన స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్), జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు లతో కలిసి ఆందోళన చేస్తున్న రైతుల వద్దకు వెళ్లి వారిని బుజ్జగించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మిల్లర్లు సిండికేట్ గా మారి ధర చెల్లింపులో అనేక కొర్రీలు పెడుతున్నారని, తేమశాతం, పచ్చ గింజ పేరు చెప్పి ధరను రోజురోజుకీ తగ్గిస్తున్నారని పెట్టుబడులు కూడా వెళ్లే పరిస్థితి లేదంటూ రైతులతో మా ఆవేదనను వ్యక్తం చేశారు. కొనుగోలు ప్రారంభించేలా చేస్తామని, సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.అనంతరం పట్టణంలోని మిల్లర్స్ అసోసియేషన్ భవన్ లో మిల్లర్ల తో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ధాన్యం కొనుగోలు లను వెంటనే ప్రారంభించాలని, మిల్లుల వద్ద నిలిచిపోయిన ధాన్యం ట్రాక్టర్లను వెంటనే ఖాళీ చేయించాలని అధికారుల బృందం మిల్లర్లను ఆదేశించింది. రైతులకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు అందేలా చూడాలని, ధరల విషయంలో రైతులకు నష్టం జరగద్దని ఎమ్మెల్యే బిఎల్ఆర్ స్పష్టం చేశారు. అన్నదాతలతో మిల్లర్లు, గుమస్తాలు మర్యాదగా వ్యవహరించాలన్నారు. ఎలాంటి ఘర్షణలకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగింది అందరూ సహకరించాలని మిల్లర్లకు సూచించారు. ఎమ్మెల్యే,అధికారుల ఆదేశాలకు మిల్లర్లు సానుకూలంగా స్పందించి తక్షణమే కొనుగోళ్లు చేపడుతున్నట్లు ప్రకటించారు. దీంతో హైవే పై ధర్నా చేస్తున్న రైతులు తమ నిరసనను విరమించి మిల్లుల వద్దకు చేరుకున్నారు. యధావిధిగా కొనుగోళ్లు పునః ప్రారంభం కావడంతో పరిస్థితి చక్కబడింది. వర్ష సూచన ఉన్న నేపథ్యంలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి వెంకటేష్, డిఎం రామ్ పతి నాయక్, మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, వెంకట రమణ చౌదరి (బాబి), కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, గందె రాము తదితరులు ఉన్నారు.

# జార్జి రెడ్డి వర్ధంతి సభలను ఘనంగా జరుపుదాం

## ఆలేరులో వర్ధంతి పోస్టర్ల ఆవిష్కరణ

ఆలేరు ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి:
ఉస్మానియా అరుణతార జార్జి రెడ్డి 54 వర్ధంతి సభలను ఏప్రిల్ 10 నుండి 14 వరకు వాడ వాడన జరపాలని పిడిఎస్యు జిల్లా కార్యదర్శి ఉదయ్ పి వై ఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో చార్జి



రెడ్డి వర్ధంతి పోస్టర్లను ఆవిష్కరించి ఈ సందర్భంగా మాట్లాడారు ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు షబ్బీర్, అరవిందు ,వినయ్, గణేష్ ,సిద్ధార్థ ,వంశీకృష్ణ ,తరుణ్ ,రాజు, మల్లేష్ ,శివ, కిరణ్ ,విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతి చెందిన నల్ల అంజయ్య కుటుంబానికి గ్రామస్తుల సహాయం

మోత్కూరు ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)
యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం లోనీ అనాజిపురం గ్రామంలో ఇటీవల మరణించిన నల్ల అంజయ్య కుటుంబానికి గ్రామ ప్రజలు, యువకులు కలసి మానవత్వాన్ని చాటుకున్నారు. అంజయ్య కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని తెలుసుకున్న గ్రామస్తులు ముందుకు వచ్చి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ



ప్రజలు మరియు యువకులు కలిసి మొత్తం రూ. 53,500 నగదును, అలాగే 50 కిలోల బియ్యాన్ని అంజయ్య కుటుంబానికి అందించారు. ఈ సహాయం ద్వారా కుటుంబానికి కొంత ఉపశమనం కలగాలని వారు ఆకాంక్షించారు. గ్రామంలోని పెద్దలు మాట్లాడుతూ, కష్టకాలంలో ఒకరి కొకరు తోడుగా నిలబడటం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మంది ముందుకు రావడానికి ప్రేరణగా నిలుస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు టీకాల పంపిణీ

### ఆలేరు మండల పశువైద్యాధికారి చైతన్య

ఆలేరు ఏప్రిల్ 7 ప్రజా జ్యోతి :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం గుండ్లగూడ గ్రామంలో పశు వైద్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలీ కుంటూ టీ కాల పంపిణీ కార్యక్రమం గ్రామ సర్పంచ్ మంజుల మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల పశువైద్యాధికారి చైతన్య హాజరై 80 పశువులకు టీకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ మైదం రంగయ్య,



ఉప సర్పంచ్ కేతావత్ సాయి నాయక్, వార్డు నెంబర్ ఆలేటి నాగార్జున సిబ్బంది స్వామి, రమ తదితరులు పాల్గొన్నారు.

## విజయ మృతి బాధాకరం

నడిగూడెం ,ఏప్రిల్ 7, ప్రజా జ్యోతి:
నడిగూడెం మండలం ,రత్నవరం గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకులు సైదయ్య సతీమణి, ఐద్వా నాయకురాలు కన్నెబోయిన





విజయ గుండెపోటుతో మృతిచెందడంతో వారి మ ృత దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, కోదాడమాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, కార్యదర్శి వర్గ సభ్యులు నమ్మాది వెంకటేశ్వర్లు, గీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బుర్రిశ్రీరాములు ,మేదరమెట్ల వెంకటేశ్వరరావు ముత్యాలు, భద్రయ్య,రైతు సంఘం సీనియర్ నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోలంపల్లి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు వీర బాబు, గ్రామ సర్పంచ్ దాట్ల నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ విజయవర్ధన్ రెడ్డి, కాసాని శీను తదితరులు నివాళులర్పించారు. అనంతరం ఇదే గ్రామానికి చెందిన రామిని భుజంగ్ రెడ్డి ఇటీవల మృతిచెందడంతో వారి చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఉచిత మెగా ఆరోగ్య శిబిరం










**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 7 (ప్రజా జ్యోతి)** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మనోరమ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిజామాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ శ్రీ పి. సాయి చైతన్య, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది తమ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా అనారోగ్యాన్ని నివారించవచ్చని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, వైద్యుల సలహాలు పాటించాలని కోరారు. క్యాంప్‌ను కమిషనర్ మరియు నగర మేయర్ ప్రారంభించగా, పోలీస్ సిబ్బంది మరియు మున్సిపల్ కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. నిపుణులైన వైద్యులు పాల్గొని ఆరోగ్య సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్, మేయర్, ఏసీపీ, ఐఎంఏ ప్రతినిధులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఏకలవ్య హాస్టల్‌పై
# ఎమ్మార్వో బాలయ్య అకస్మిక తనిఖీ
– మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశం





**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 7** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాల హాస్టల్‌ను ఎమ్మార్వో బాలయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించిన ఆయన, ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందించాల్సిందిగా సిబ్బందికి సూచించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన ఎమ్మార్వో వారి యోగక్షేమాలను తెలుసుకుని, ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. హాస్టల్‌లో పరిశుభ్రత, వసతి సౌకర్యాలపై కూడా ఆయన పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిపిఓ ప్రమోద్, పాఠశాల ప్రిన్సిపల్, హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అధికారులు చేపట్టిన ఈ తనిఖీతో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించబడతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

### పంట నష్టం పరిహారం
# కోరుతూ తహసిల్దార్‌కు వినతి



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్,7 (ప్రజా జ్యోతి )** సిరికొండ మండలం పందిమడుగు గ్రామంలో కురిసిన వడగండ్ల వర్షంతో వరి పంటకు భారీ నష్టం వాటిల్లింది. గ్రామంలో సాగు చేసిన సుమారు 1500 ఎకరాల్లో, దాదాపు 150 ఎకరాల్లో పంట దెబ్బతిన్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పందిమడుగు వి డి సి ఆధ్వర్యంలో మండల తహసీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ వ్యవసాయ అధికారులతో క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయించి, రైతులకు తక్షణ నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐయుకేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. బాబన్న, పంది మడుగు వీడిసి అధ్యక్షుడు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు బన్సీ నాయక్, కార్యదర్శి కొంకటి ఆశిష్, కోశాధికారి ఈర్ల రవి, సభ్యులు బాలు, శ్రీను, నర్సన్న తదితరులు పాల్గొన్నారు.

### రామచంద్రపల్లి
# అంగన్వాడి కేంద్రం పరిశీలించిన సర్పంచ్




**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 7 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలంలోని జంగిలోడి తండా సర్పంచ్ భూక్య గంగాధర్ రామచంద్రపల్లి అంగన్వాడి కేంద్రాన్ని మంగళవారం పరిశీలించారు ఈ సందర్భంగా సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్ పిల్లలకు బోధన నిర్వహిస్తున్న తీరు పరిశీలించారు. ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని పిల్లలు తగిన జాగ్రత్తలు పాటించేలా చూడాలని, అలాగే వారికి సమృద్ధిగా పౌష్టికాహారం అందించాలని సూచించారు. అంగన్వాడి కేంద్రంలో వండిన ఆహారాన్ని స్వయంగా రుచి చూసి నాణ్యతను పరిశీలించారు.

### తెలంగాణ యూనివర్సిటీ
# రసాయన శాస్త్ర విభాగానికి అమలకి డాక్టరేట్ పట్ట




**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 7 (ప్రజా జ్యోతి)** తెలంగాణ యూనివర్సిటీ రసాయన శాస్త్ర విభాగానికి చెందిన రిసెర్చ్ స్కాలర్ కుమారి అమల తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. "నైట్రోజన్, సల్ఫర్ ఆధారిత హెటెరోసైకిల్స్‌ను యాంటిమైక్రోబియల్ ఏజెంట్లుగా అభివృద్ధి" అనే అంశంపై డాక్టర్: ఎ. నాగరాజు పర్యవేక్షణలో ఆమె పరిశోధన సాగింది. వైవా పరీక్షలో ఆమె ప్రదర్శనను ఎక్స్‌టర్నల్ ఎగ్జామినర్ ప్రశంసించగా, యాంటీబయోటిక్ రెసిస్టెన్స్ సమస్య నేపథ్యంలో ఈ పరిశోధన ప్రాముఖ్యతను నిపుణులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డీన్, విభాగాధిపతి, బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులు అమల సాధనను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

### డ్రింకింగ్ వాటర్ మానిటరింగ్
# సెల్‌ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్





**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 07. (ప్రజాజ్యోతి)** మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లోని రూమ్ నెం. 25లో ఏర్పాటు చేసిన డ్రింకింగ్ వాటర్ మానిటరింగ్ సెల్ ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తిన పక్షంలో ప్రజలు వెంటనే స్పందించేందుకు ఈ మానిటరింగ్ సెల్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సెల్‌కు సంబంధించిన టోల్ ఫ్రీ నంబర్ 9908712421 ను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు ఉన్న యెడల ప్రజలు ఈ నంబర్‌కు సంప్రదించి తమ సమస్యలను తెలియజేయవచ్చని తెలిపారు. ఈ మానిటరింగ్ సెల్ మంగళవారం నుండి తేది : 30.06.2026 వరకు పని చేస్తుందని, ప్రతి రోజు ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రజలు ఈ సదుపాయాన్ని వినియోగించుకొని త్రాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఇందులో ఇండస్ట్రీ ఆఫీసర్ లాలు, ఎస్సీ కార్పొరేషన్ వెంకటశ్వర్లు, డిఎల్పిఓ శ్రీనివాస్, మెప్మా శ్రీధర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రతినెలా 100కు పైగా ఫోన్ల రికవరీ
– ఈ ఏడాది ఇప్పటివరకు 61 లక్షల విలువైన 384 ఫోన్లు స్వాధీనం
– గడిచిన 30 రోజుల్లోనే 21 లక్షల విలువైన 134 మొబైల్స్ రికవరీ చేసిన ప్రత్యేక బృందం
– జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 07. (ప్రజాజ్యోతి)** సెల్ ఫోన్ పోయినా లేదా చోరీకి గురైనా ఆందోళన అవసరం లేదని, సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మొబైల్ ఫోన్లను తిరిగి పొందవచ్చని జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర, తెలిపారు. ప్రస్తుత కాలంలో మొబైల్ ఫోన్ అనేది కేవలం సమాచార సాధనం మాత్రమే కాకుండా, అందులో బ్యాంకింగ్ వివరాలు, వ్యక్తిగత ఫోటోలు మరియు కీలకమైన డేటా కూడా ఉంటాయని ఎస్పీ తెలిపారు. ఫోన్ పోగొట్టుకోవడం వల్ల వ్యక్తిగత భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధతో పనిచేస్తోందన్నారు. ఈ నేపథ్యంలో ఇన్స్పెక్టర్ జె. నరేష్ పర్యవేక్షణలో ఆర్ఎస్ఐ బాలరాజు మరియు ఐదుగురు కానిస్టేబుళ్లతో కూడిన ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ బృందం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ప్రతి నెల సగటున 100కు పైగా మొబైల్ ఫోన్లను రికవరీ చేస్తూ బాధితుల్లో నమ్మకాన్ని పెంపొందిస్తోందన్నారు. గణాంకాలను వెల్లడిస్తూ, గత ఏడాదిలోనే సుమారు 3 కోట్ల విలువైన 1,834 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేశామని తెలిపారు. ఇటీవల నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గత 30 రోజుల్లో 21లక్షల విలువైన 134 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగిందన్నారు. అలాగే సిఈఐఆర్ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు కామారెడ్డి జిల్లాలో మొత్తం 4665 మొబైల్ ఫోన్లను గుర్తించి, సుమారు 7.46 కోట్ల విలువైన మొబైల్ ఫోన్లను బాధితులకు తిరిగి అప్పగించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా మొబైల్ రికవరీలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ప్రత్యేక బృందాన్ని అభినందించారు. చివరగా, మొబైల్ ఫోన్ పోయిన వెంటనే ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పాటు, సిమ్ కార్డును బ్లాక్ చేసి ఫ్ఫ్ఫ.ఎవఅతీ.స్త్రశీఙ.అఅ వెబ్‌సైట్‌లో ఫోన్ ఐఎంఈఐ నంబర్‌ను బ్లాక్ చేయాలని కోరారు. మొబైల్ ద్వారానే సైబర్ మోసాలు జరిగే అవకాశం ఉన్నందున గుర్తుతెలియని లింకులు మరియు కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. రికవరీ అయిన మొబైల్ ఫోన్లను పొందేందుకు బాధితులు తమ వద్ద ఉన్న ధృవపత్రాలతో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆర్ఎస్ఐ బాలరాజు (ఫోన్: 8712686114) ని సంప్రదించి తమ మొబైల్ ఫోన్లను పొందవచ్చని తెలిపారు.

# ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం






**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 07. (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లాకు జనరల్ కేటగిరీ కింద (08), ఎస్సీ కేటగిరీ కింద (02), ఎస్టీ కేటగిరీ కింద (01) మరియు మహిళా కేటగిరీ కింద (02) మొత్తం 13 వాహనాలను మంజూరు చేయడం జరిగినది. ఈ వాహనాల మంజూరుకు గాను జనరల్ కేటగిరీ కింద (109), ఎస్సీ కేటగిరీ కింద (02), ఎస్టీ కేటగిరీ కింద (01) మరియు మహిళా కేటగిరీ కింద (01) మొత్తం 113 దరఖాస్తులను స్వీకరించడం జరిగినది. జనరల్ కేటగిరీలో 08 వాహనాలకు 109 దరఖాస్తులు అందిన నేపథ్యంలో, జిల్లా కలెక్టర్, ఆశిష్ సాంగ్వాన్ ఆదేశాల మేరకు ప్రతి నియోజకవర్గానికి 02 వాహనాల చొప్పున మంగళవారం కలెక్టరేట్ సమావేశం మందిరం లో లాటరీ విధానం ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమం జిల్లా అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) మధు మెహన్ సమక్షంలో, జిల్లా స్థాయి కమిటీ సభ్యులు, మత్స్య శాఖ అధికారులు దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా నిర్వహించబడింది. లాటరీ ద్వారా ఎంపికైన 08 మంది లబ్ధిదారులకు డిమాండ్ డ్రాఫ్ట్ (డిడి) సమర్పించుటకు ఒక వారం గడువు ఇవ్వబడింది.

# నల్లపోచమ్మ ఆలయ నూతన కమిటీ ఎన్నిక



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్7(ప్రజాజ్యోతి):** నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని నల్లపోచమ్మ ఆలయ నూతన కమిటీని మంగళవారం ఆలయ ధర్మ కర్త బొల్లు నర్సింహా రెడ్డి సమక్షంలో ఎన్నుకున్నారు. నల్ల పోచమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గుర్రాల సిద్ధయ్య,వైస్ చైర్మన్ గా వివేక్ రెడ్డి,కోశాధికారిగా వెంకట్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులుగా గ ు ం డ ా ల సాయిలు,బాయమెల్ల సాయాగౌడ్, కుమ్మరి విఠల్, బూరుగుపల్లి వెంకటేశం, మహేష్ రెడ్డి, గంపల హన్మంతు, మ్యాకల నారాయణ, ఓం కృష్ణ, మచందర్ గౌడ్, రాజిపేట సంతోష్,దుర్గేష్ కోనేటి, శేఖర్ కొర్పోతి, పుట్టి కిషన్,కోడె హన్మంత్, మల్లేశం, పుట్టి క ు వ ా ర ్ , పో త ు ల సిద్ధిరాములు,బన్సీ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు నల్లపోచమ్మ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.

### నేడు వార్డ్ నెంబర్ 1లో
# మురికి కాలువ తీసివేత
కౌన్సిలర్, లక్ష్మిరామ్మూర్తి





**ప్రజా జ్యోతి. బోధన్ ఏప్రిల్. 7** బోధన్ పట్టణంలోని ఒకటో నెంబర్ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ రామ్మూర్తి అన్న, మరియు మున్సిపల్ చైర్మన్,తూము పద్మశారత్ రెడ్డి, గారు,మున్సిపల్ కమిషనర్,జాదవ్ కృష్ణ, మరియు, ఏఈ, శ్రీనివాస్,వఌ,కౌన్సిలర్,ఇంద్ర కిరణ్, మరియు,యువజన అధ్యక్షులు, తలారి నవీన్,వార్డులో,మురికి కాల్వలను,మినీ జెసిపి,సహాయంతో ,మురికి కాలువను తీయడం జరిగింది,అలాగే చెత్త చెదారాన్ని బయట పడేయవద్దని అక్కడి, ప్రజలకు అవగాహన కల్పించారు.

### లింబూర్ గ్రామంలో లహుజి శక్తి సేన
## యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించిన యువకులు







**డోంగ్లి మండలం ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా డోంగ్లి మండలం లింబూర్ గ్రామంలోని ఎస్సీ కమిటీ హాల్ వద్ద లహుజి శక్తి సేన యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా లహుజి శక్తి సేన యూత్ యువకులు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువ ఉన్నందున బస్సు కోసం వచ్చే ప్రయాణికులు,రోడ్డు వెంట వెళ్లే వివిధ గ్రామాల ప్రజల దాహం తీర్చుకునేందుకై చలివేంద్రం ప్రారంభించామని యువకులు తెలిపారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో
## ప్రతి మంగళవారం రెగ్యులర్ కంటి పరీక్షలు





**బాన్సువాడ ఆర్ సి ఎప్రిల్ 07 (ప్రజా జ్యోతి)** బీర్కూర్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య సహాయకులు సతీష్ 34 మందికి ఉచిత కంటి పరీక్షలు చేయగా అందులో నుండి 9 మంది పేషంట్స్ ని కంటి ఆపరేషన్ కొరకు బోధన్ లయన్స్ కంటి ఆసుపత్రికి రిఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంటి వైద్య సహాయకులు సతీష్ , లయన్స్ క్లబ్ అధ్యక్షులు సితలె రమేష్,జోన్ చైర్మన్ కొట్టురి సంతోష్,సీనియర్ లయన్స్ మేకల విఠల్, లయన్స్ సభ్యులు సాయి కృష్ణా,భరత్ గ్రామప్రజలు పాల్గొన్నారు.

### గండివేట్‌లో
## 'కామన్ సర్వీస్ సెంటర్' ప్రారంభం




**గండివేట్, ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి)** గ్రామస్తులకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తూ గాంధారి మండలం లోని గండివేట్ లో నూతనంగా ఏర్పాటు చేసిన కామన్ సర్వీస్ సెంటర్ ను జిల్లా సహకార అధికారి రామ్మోహన్ ఘనంగా ప్రారంభించారు. ముధోలి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులు వివిధ ప్రభుత్వ పథకాలు మరియు ఆన్‌లైన్ సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అన్ని సేవలను ఒకే చోట పొందేందుకు ఈ కేంద్రం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మానిటరింగ్ అధికారి కె. సురేష్, నర్సింలు, కార్యదర్శి కృష్ణారెడ్డి, రమేష్‌తో పాటు సిబ్బంది మరియు స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పశువుల రవాణా చేస్తున్న
# వాహనాన్ని పట్టుకున్న ములుగు పోలీసులు





**ములుగు, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** అక్రమంగా పశువులను నిర్బంధించి అశోక్ లేలాండ్ దోస్త్ బండిలో తరలిస్తుండగా ములుగు పోలీసులు పట్టుకున్నారు. సోమవారం రాత్రి ములుగు చౌరస్తా రాజీవ్ రహదారిపై పోలీసులు రాత్రి పెట్రోలింగ్ చేస్తు వాహనాలను తనిఖీ చేస్తుండగా సిద్దిపేట వైపు నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న వాహనాన్ని అనుమానం వచ్చి ఆపి పరిశీలించగా అందులో 13 పశువులను కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా కొట్యాల కాగజ్ నగర్ పశువుల మార్కెట్ నుండి కొనుగోలు చేసి హైదరాబాద్ సమీపంలోని తుక్కుగూడ మార్కెట్ కు తరలిస్తుండగా పట్టుకున్నట్లు వారు తెలిపారు. వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ షేక్ జమీర్, పశువులను కొనుగోలు చేసి తరలిస్తున్న మంగేష్, యూసఫ్ ఖాన్ లు ఎలాంటి అనుమతులు లేకుండా కొనుగోలు చేసిన రిసిప్ట లేకుండా అక్రమంగా తరలిస్తున్నారని నిర్ధారించుకొని కేసు నమోదు చేసి వాహనాన్ని పోలీస్ స్టేషన్ కు తరలించి అందులో ఉన్న పశువులను గోశాలకు తరలించినట్లు ములుగు ఎస్సై రఘుపతి తెలిపారు.

# ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వవద్దు

– తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన అక్కెనపల్లి రైతులు



**నంగునూరు, ఏప్రిల్ 7(ప్రజా జ్యోతి):–** అక్కెనపల్లి పెద్ద వాగు(మోయ తుమ్మెద వాగు) నుంచి ఇసుక తవ్వకాలకు అనుమతి ఇవ్వవద్దని రైతులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం నాడు రైతులు నంగునూరు తహశీల్దారు కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి తహశీల్దారుకు వినతి పత్రం అందించారు. రైతుబంధు సమితి మండల మాజీ అధ్యక్షుడు బద్దిపడగ కిష్టారెడ్డి, రైతు నాయకులు తిప్పని నాగేంద్రం, పాతూరి వెంకటరామిరెడ్డి, జక్కిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జి.యాదగిరి గౌడ్, జి.బిక్షపతి, తిప్పని యాదగిరి, బి.శ్రీనివాస్, ఎస్.యాదగిరి, ఉల్లి మల్లయ్య, టి.శ్రీనివాస్ తదితరులు మాట్లాడుతూ ఇసుకను ఇష్టారీతిగా అక్రమంగా తోడి వేయడం వల్ల మోయ తుమ్మెద వాగులో రాళ్లు తేలాయని వాపోయారు. దీనివల్ల భూగర్భజల మట్టం తగ్గిపోయి పంటలకు సాగునీరందడం లేదని చెప్పారు. మోయ తుమ్మెద వాగుపై నిర్మించిన రహదారి వంతెనలు, చెక్ డ్యాముల సమీపంలో ఇసుకను తోడి వేయడం వల్ల వాటి పునాదులు తేలి కూలిపోయే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. దీనివల్ల భూగర్భ జలమట్టం తగ్గిపోవడంతో పాటు, రవాణా సౌకర్యాలకు ఇబ్బంది కలుగుతుందని చెప్పారు. ఇప్పటికే ఈ విషయమై తాము ఫిర్యాదు చేసినప్పటికీ కఠిన చర్యలు తీసుకోకపోవడంతో ఇసుకను దొంగ చాటుగా తరలిస్తున్నారని తెలిపారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి అనుమతులు ఇస్తే ఇసుక తవ్వకం మరింత పెరిగే ప్రమాదం ఉందని వాపోయారు. ఇసుకను తోడి వేయడం వల్ల చెక్ డ్యాములతో పాటు రహదారి వంతెనలకు ప్రమాదం ఏర్పడుతుందని నీటిపారుదల శాఖ అధికారులు హెచ్చరించారని గుర్తు చేశారు. వెంటనే మోయ తుమ్మెద వాగు నుంచి ఇసుక తవ్వకాలకు ఆన్లైన్ దరఖాస్తుల ద్వారా అనుమతులు ఇవ్వవద్దని విజ్ఞప్తి చేశారు.

# బీవీఆర్ఐటీలో 'ఈటి ఉత్సవ్' ముగింపు

– కొంగొత్త ఆవిష్కరణలతోనే ఉజ్వల భవిష్యత్తు

– అంతర్జాతీయ సదస్సులో శాస్త్రవేత్తల మేధోమథనం



**నర్సాపూర్, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)** విజ్ఞాన శిఖరాలను అధిరోహించేలా, సరికొత్త సాంకేతికతను ఒడిసిపట్టేలా నర్సాపూర్ మండలంలోని బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో నిర్వహించిన 'ఈటి ఉత్సవ్–2026' అంతర్జాతీయ సదస్సు మంగళవారం ఘనంగా ముగిసింది. 'సస్టైనబిలిటీ, ఆటోనమస్ వాహనాలే' ప్రధాన ఇతివృత్తంగా జరిగిన ఈ రెండవ రోజు కార్యక్రమంలో దేశ విదేశీ నిపుణులు హాజరై భవిష్యత్తు సాంకేతికతపై దిశానిర్దేశం చేశారు.

**ఎలక్ట్రిక్ వాహనాల్లో కొత్త పుంతలు!**

సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటీ హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ డా. రూపేష్ గణపత్రావ్ వాంధరే మాట్లాడుతూ.. రవాణా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న ఎలక్ట్రిక్ వాహనాల గురించి వివరించారు. ఈవీల్లో ఉపయోగించే పవర్ కన్వర్టర్లలో వస్తున్న నూతన మార్పులను విద్యార్థులకు సోదాహరణంగా వివరించారు.

**అంతర్జాతీయ నిపుణుల ప్రసంగాలు**

జపాన్ కురుమే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రొఫెసర్ డాక్టర్ షూఇచి టోరి మాట్లాడుతూ.. లిథియం బ్యాటరీల నిల్వ సామర్థ్యం, పునరుత్పాదక శక్తి యొక్క ప్రాధాన్యతను చెప్పారు. ఇండోనేషియా యూనివర్సిటీస్ సమ్రతులాంగి ప్రొఫెసర్ డా. సలాకి రేనాల్డో.. కృత్రిమ మేధ (ఏఐ) ద్వారా ఇంధన అంచనాలను ఎలా లెక్కించవచ్చో వివరించారు. శ్రీ విష్ణు విద్యాసంస్థల చైర్మన్ కె.వి. విష్ణురాజు, వైస్ చైర్మన్ రవిచంద్రన్ రాజగోపాల్, ఆదిత్య విశ్వంల తోడ్పాటుతోనే ఈ స్థాయి సదస్సు సాధ్యమైందని సదస్సు చైర్మన్ డా. కాటూరి రాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డా. కె. లక్ష్మీ ప్రసాద్, ప్రిన్సిపాల్ డా. సంజయ్ దూబే, కన్వీనర్ డా. పి. చంద్రబాబు, పలువురు డీన్లు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తూప్రాన్ వార్డుల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్

– తడి––పొడి చెత్తపై ప్రజల్లో చైతన్యం

– మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి







**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 07:** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బొంది రజిని రవీందర్ గౌడ్ నాయకత్వంలో ప్రతి వార్డులో శానిటేషన్, పచ్చదనం, పరిశుభ్రతపై విస్తృత అవగాహన కల్పించాలని వైస్ చైర్‌పర్సన్, కౌన్సిలర్లు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి వార్డులో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, గల్లీల్లో పేరుకుపోయిన చెత్తను తొలగిస్తూ, సీసీ రోడ్లను శుభ్రపరిచారు. మున్సిపల్ సిబ్బంది సమగ్రంగా శుభ్రత పనులు చేపట్టి పరిసరాలను పరిశుభ్రంగా మార్చారు. అలాగే మహిళలు, యువతకు తడి చెత్త––పొడి చెత్త వేరు చేయడం, పచ్చదనం పరిరక్షణ ప్రాముఖ్యతపై చైర్‌పర్సన్ అవగాహన కల్పించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం ఈ ప్రత్యేక కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, వైస్ చైర్‌పర్సన్ సమత కాశి రెడ్డి, కౌన్సిలర్లు చెలిమెల రాములు, జైపాల్ రాథోడ్ తదితరులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

# కూరగాయల సాగులో ఆధునిక పద్ధతులపై శిక్షణ తరగతులు





**ములుగు, ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి)** ఆధునిక పద్ధతులతో కూరగాయల సాగులు ఎలా చేయాలనే దానిపై షెడ్యూల్ కులాల రైతులకు మంగళవారం శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని కూరగాయల పరిశోధన కేంద్రం ద్వారా కూరగాయల సాగులో ఆధునిక పద్ధతుల గురించి నర్సంపల్లి గ్రామానికి చెందిన 35 మంది రైతులు పాల్గొనగా శిక్షణ కార్యక్రమం మండల కేంద్రమైన ములుగులోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం లోని సెమినార్ హాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం షెడ్యూల్ కాస్ట్ సబ్ ప్లాన్ పథకం కింద అఖిలభారత కూరగాయల సమన్వయ పరిశోధన నిధులతో నిర్వహించబడినట్లు ఉపకులపతి డాక్టర్ దండ రాజిరెడ్డి తెలిపారు. శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన సాంకేతికతలను రైతుల వరకు చేరవేయడమే విశ్వవిద్యాలయం ముఖ్య ఉద్దేశం అన్నారు. డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ లక్ష్మీనారాయణ శిక్షణ కార్యక్రమాల లక్ష్యాలు ప్రాముఖ్యతను వివరించారు. కళాశాల విస్తరణ మరియు డీన్ డాక్టర్ సురేష్ కుమార్ కూరగాయల సాగు ప్రాధాన్యత ఆధునిక సాగు పద్ధతులు మరియు ఆదాయం పైపు మార్గాలపై వివరంగా వివరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రిజిస్ట్రార్ డాక్టర్ భగవాన్ రైతుల సాంకేతికతను అవలంబించడం ద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. గ్రామీణ ప్రాంత రైతులకు ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని నర్సంపల్లి గ్రామ సర్పంచ్ శ్రీమతి లహరి శ్రీధర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ అధికారి శ్రీధర్, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ మేడ్చల్ మరియు ములుగు వారు ఉద్యాన శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు, కూరగాయల రైతులకు అందుబాటులో ఉన్న సబ్సిడీలు, డ్రిప్ సాగు, హైటెక్ సాగు విధానాలపై సమగ్రంగా వివరించారు. రైతులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాల్గొన్న రైతులు వారి వారి అనువాదం పంచుకొని శిక్షణ కార్యక్రమం రైతులకు ఉపయోగకరంగా ఉందని తెలిపారు. బ్యాటరీ స్ప్రేయర్స్, పసుపుపచ్చ రంగు జిగురు పలకలు రైతులకు అందజేశారు.

# అన్ని దానాల కంటే ప్రాణదానం మిన్న

– రక్తదాన శిబిరం ద్వారా 32 యూనిట్ల సేకరణ – ఆర్ఎంవో డాక్టర్ రాము






**గజ్వేల్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట జిల్లా గజ్వేల్ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం భారీ రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఆసుపత్రి ఆర్.ఎం.వో డాక్టర్ రాము ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆర్.ఎం.వో డాక్టర్ రాము మాట్లాడుతూ రక్తదానం మహాదానమని, అన్ని దానాల కంటే ప్రాణదానం మిన్న అని పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు, శస్త్రచికిత్సల సమయంలో, ప్రసవ సమయాల్లో రక్తం అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, అటువంటి వారిని కాపాడటానికి ఇలాంటి శిబిరాలు ఎంతో దోహదపడతాయని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. రక్తాన్ని కృత్రిమంగా తయారు చేయలేమని, కేవలం దానం ద్వారానే సేకరించగలమని చెబుతూ, రక్తదానం సురక్షితమైనదని, ఆరోగ్యకరమైనదని ఆయన అవగాహన కల్పించారు. నేటి శిబిరంలో మొత్తం 32 యూనిట్ల రక్తాన్ని సేకరించినట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కుమార్ స్వామి మాట్లాడుతూ ప్రజల్లో రక్తదానంపై ఇంకా అవగాహన పెరగాలని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రాణదాతలు కావాలని పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ తరపున రక్తదాతలకు పండ్లు, జ్యూస్ పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.వో–2 డాక్టర్ ప్రణీత, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ డాక్టర్ భవాని, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సుమన్, హెల్త్ ఇన్స్ట్రక్టర్ లక్ష్మి, హెడ్ నర్సులు ఉమామహేశ్వరి, రోజులిన్, బ్లడ్ బ్యాంక్ ఇన్చార్జ్ దేవేందర్, నర్సింగ్ ఆఫీసర్లు బాలకిషన్, శ్రీనివాస్, నవీన్, ల్యాబ్ టెక్నీషియన్లు రాజు, కరుణాకర్, గౌతమ్, మహేందర్, నజీర్ అహ్మద్, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్, ఆరోగ్యమిత్ర సురేందర్, జిల్లా పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గాడిపల్లి అనూప్, గజ్వేల్ యువజన సంఘం అధ్యక్షులు తలకొక్కుల ప్రేమ్ కుమార్, అపర్ణ హస్తం ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ప్రతినిధులు దొంతుల సత్యనారాయణ, దూబకుంట లచ్చాలు, శానిటేషన్ సూపర్వైజర్ శేఖర్, ఇతర పారామెడికల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అవార్డు రావడం
# తనపై బాధ్యత మరింత పెరిగింది

వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా అవార్డు ప్రదానం: డాక్టర్ అన్నపూర్ణ



**గజ్వేల్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):** ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య రంగంలో విశేష ప్రతిభ కనబరిచిన వారికి అందజేసే రాష్ట్రస్థాయి పురస్కారాలలో భాగంగా, గజ్వేల్ జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అన్నపూర్ణ ప్రతిష్టాత్మక అవార్డులను అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ దామోదర రాజనర్సింహ చేతుల మీదుగా ఆమె ఈ పురస్కారాన్ని స్వీకరించారు. డాక్టర్ అన్నపూర్ణ గజ్వేల్ డిస్ట్రిక్ట్ హాస్పిటల్ సూపరింటెండెంట్‌గా సేవలు అందిస్తూ, రికార్డు స్థాయిలో అత్యధిక సంఖ్యలో ప్రసవాలు (డెలివరీసు) నిర్వహించినందుకు గాను ఉత్తమ గైనకాలజిస్ట్ గా ఎంపికయ్యారు. అలాగే సిద్దిపేట జిల్లాలో డి.సి.హెచ్.ఎస్ మెడికల్ సూపరింటెండెంట్‌గా ఆమె అందించిన అత్యుత్తమ సేవలను గుర్తిస్తూ ప్రభుత్వం ఈ పురస్కారాన్ని అందించింది. ఈ సందర్భంగా డాక్టర్ అన్నపూర్ణ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ పురస్కారం కేవలం నా ఒక్కరి కృషి వల్ల సాధ్యం కాలేదని, ఆసుపత్రిలో పనిచేసే వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్స్, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, పారామెడికల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది ఇలా ప్రతి ఒక్కరి సహాయ సహకారాలు, సమిష్టి కృషి వల్లే ఈ గుర్తింపు లభించిందన్నారు. వారందరికీ ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. రాష్ట్రస్థాయి అవార్డు రావడం వల్ల తనపై బాధ్యత మరింత పెరిగిందన్నారు. భవిష్యత్తులో మరింత కష్టపడి పనిచేస్తానని, సిద్దిపేట జిల్లాను వైద్య ఆరోగ్య రంగంలో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు.

# చిన్నారులకు 'ఆరోగ్య' పాఠాలు

– అంగన్‌వాడీ కేంద్రంలో డిగ్రీ విద్యార్థుల అవగాహన

**నర్సాపూర్, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి)** ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో మంగళవారం పెద్ద చింతకుంట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డా. హుస్సేన్ మార్గదర్శకత్వంలో బీఎస్సీ లైఫ్ సైన్సెస్ విద్యార్థులు చిన్నారులకు ఆరోగ్య సూత్రాలను వివరించారు. చేతులు కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై చిన్నారులకు ఆటపాటల ద్వారా అవగాహన కల్పించారు. ఎండలు పెరుగుతున్న దృష్ట్యా నీటిని ఎక్కువగా తాగాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి డా. సురేష్ కుమార్ మాట్లాడుతూ.. మంచి ఆహార అలవాట్లు, సరైన నిద్ర, వ్యాయామం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులు, చిన్నారులు కలిసి ఆరోగ్య సమాజ నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో వాలంటీర్లు ఐశ్వర్య, నందిని, రాజకుమార్, కళ్యాణ్, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



## కిష్టంపేటలో
# సిసిరోడ్ పనులకు శ్రీకారం

సర్పంచ్ పంజాల జ్యోతి మల్లేశం గౌడ్



**కొమురవెల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి):–** మండలంలోని కిష్టంపేట గ్రామంలో నూతన సి.సి. రోడ్ నిర్మాణ పనులకు మంగళవారం శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం (వీ+బీ=జు+రా) కింద రూ. 5 లక్షల నిధులతో ఈ పనులను సర్పంచ్ పంజాల జ్యోతి మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ గ్రామాభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అటవీ ప్రాంతంలో మంటలు

– భయాందోళనలో స్థానికులు



**మిరుదొడ్డి, ఏప్రిల్ 7, ( ప్రజా జ్యోతి)** :సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం కాసులాబాద్ గ్రామం నుండి హబ్సిపూర్ వెళ్లే అటవీ ప్రాంతంలో మంగళవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. అడవిలో ఎగసిపడుతున్న మంటలను గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందితో పాటు అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు. అక్కడికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేయడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదవశాత్తు అడవిలో నిప్పులు చెలరేగయా లేక కావాలనే ఎవరైనా నిప్పంటించారానే విషయం తెలియాల్సి ఉంది. ప్రమాదం జరిగిన వెంటనే గమనించి స్థానికులు తెలపడంతో మంటలను త్వరగా అదుపులోకి తీసుకురావడం జరిగిందని అగ్నిమాపక సిబ్బంది తెలియజేశారు. లేదంటే పెద్ద ఎత్తున నష్టం జరిగే అవకాశం ఉండేదన్నారు.

# పరిగిలో ఉద్రిక్తత

## మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అరెస్ట్‌పై ఆందోళనలు








- రైతుల ధర్నాకు మద్దతుగా రాస్తారోకో
- పలు పోలీస్ స్టేషన్లకు తరలింపు, బీఆర్ఎస్ నేతల నిరసన
- బీఆర్ఎస్ నేతల అరెస్టును ఖండించిన మాజీ మంత్రి హరీష్ రావు

**పరిగి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** వికారాబాద్ జిల్లా పరిగి నియోజక వర్గంలో రాజకీయ ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇండస్ట్రియల్ పార్క్ పేరుతో సుమారు 1200 ఎకరాల భూమిని కోల్పోతున్న కాళ్ళాపూర్, రాపోల్ గ్రామాల రైతులు నిర్వహిస్తున్న ధర్నాకు మద్దతు తెలుపుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సంఘీభావం తెలపడానికి వస్తున్న మాజీ మంత్రి టి.హరిష్ రావును గృహ నిర్బంధం చేసిన పోలీసులు బీఆర్ఎస్ నిరసన సభకు అనుమతి లేదని పోలీసులు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ని అదుపులోకి తీసుకున్నారు. పరిగి నుంచి దోమ, బొమ్రాస్పేట్, యాలాల్ మార్గంగా ధారూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం, అక్కడి నుంచి మరో ప్రదేశానికి మారుస్తూ పోలీసులు వివిధ స్టేషన్లకు తరలించారు. అనంతరం బంట్వారం పోలీస్ స్టేషన్‌లో ఉంచినట్లు సమాచారం. పోలీసులు ఆయనను అజ్ఞాత ప్రాంతానికి తరలించే ప్రయత్నం చేయడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఈ సందర్భంగా మహేష్ రెడ్డి తో ఉన్న హరి, అరుణ్, రాజేందర్‌లను ఆయన వెంట వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. అరుణ్ మొబైల్ ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి ని మన్నెగూడ చెంగముల్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మహేష్ రెడ్డి అరెస్ట్‌పై బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి హరీష్ రావు ఈ ఘటనను ఖండిస్తూ ప్రభుత్వ చర్యలను విమర్శించారు. రైతుల సమస్యలపై మద్దతుగా నిలిచిన నాయకులను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన అన్నారు. రైతులకు సంఘీభావంగా కొనసాగుతున్న ఈ నిరసనలు పరిగి ప్రాంతంలో ఉద్రిక్తతలకు దారితీస్తుండగా, భారీగా పోలీసు బలగాలను మోహరించారు.

## కవాడిపల్లిలో నూతనంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్స్ ప్రారంభోత్సవం



**అబ్దుల్లాపూర్ మెట్టు ఏప్రిల్ 07(ప్రజాజ్యోతి) :** అబ్దుల్లాపూర్ మెట్టు మండలం పరిధిలోని కవాడి పల్లి గ్రామంలో ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు నూతనంగా ఏర్పాటుచేసిన 160 కెవి, ఇందిరమ్మ కాలనీలో 100 కెవి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ను లాంఛనంగా ప్రారంభించడం జరిగిందని కవాడి పల్లి గ్రామపంచాయతీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలను రవీందర్ రెడ్డి తెలిపారు. గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాన్స్‌ఫార్మర్స్ అవసరమని, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటుకు చొరవ చూపాలని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి కి విజ్ఞప్తి చేయగా తక్షణమే స్పందించిన ఆయన ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించారన్నారు. అందుకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి కి,గ్రామ సర్పంచ్ ప్రసన్న లక్ష్మి రవీందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ రాము యాదవ్, విద్యుత్ శాఖ ఏఈ నరేందర్, సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నిరుపేద ఇంటి నిర్మాణాలకు భరోసా కల్పిస్తున్న ఉప్పల ట్రస్ట్



**తలకొండపల్లి ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని పాతకోట తండా గ్రామపంచాయతీలో నిరుపేద కుటుంబానికి చెందిన కొర్ర కృష్ణ,కాట్రావత్ లక్ష్మణ్‌ల అసంపూర్తి ఇంటి నిర్మాణంలో భాగంగా ఇండ్ల పూర్తి ఫినిషింగ్ కోసం రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తమ ట్రస్ట్ ద్వారా మంగళవారం నిరుపేద కుటుంబ సభ్యులకు సిమెంట్ పంపిణీ చేసారు.సహాయం పొందిన నిరుపేద కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ధర్మ నాయక్,ఉప సర్పంచ్ గోపి నాయక్,వార్డు సభ్యులు,గ్రామ నాయకులు తదితరులున్నారు.

## నెహ్రూ నగర్ పార్క్‌ను మోడల్ పార్క్‌గా అభివృద్ధి చేస్తాం: ఎమ్మెల్యే శ్రీగణేష్

- అసంపూర్తి నిర్మాణాల తొలగింపు
- యువతకు క్రీడా ప్రాంగణం ఏర్పాటు దిశగా చర్యలు





**బోయిన్ పల్లి, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ పరిధిలో వెస్ట్ మారేడ్‌పల్లి నెహ్రూ నగర్‌లో ఉన్న నెహ్రూ పార్క్‌ను మోడల్ పార్క్‌గా అభివృద్ధి చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ పేర్కొన్నారు. మంగళవారం కాలనీ అసోసియేషన్ సభ్యులు, అధికారులతో కలిసి ఆయన పార్క్‌ను సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఇటీవల పార్క్ అభివృద్ధిపై కాలనీ అసోసియేషన్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేయడంతో ఇచ్చిన హామీ మేరకు ఎమ్మెల్యే సందర్శన చేపట్టారు. పార్క్‌లో ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పరిశీలించిన ఆయన, వాటిని తొలగించి ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని అధికారులను ఆదేశించారు. “దంగల్ పేరుతో చేపట్టిన నిర్మాణాలు ఉపయోగం లేకుండా ఉండకూడదు. కాలానికి తగ్గట్టు మార్పులు చేసి యువతకు అనుకూలంగా క్రీడా ప్రాంగణం ఏర్పాటు చేయాలి. ఇండోర్ గేమ్స్‌కు ప్రాధాన్యం ఇచ్చి విద్యార్థులు, యువత పోటీలకు సిద్ధం కావడానికి అవకాశం కల్పించాలి. పార్క్‌ను ఆహ్లాదకర వాతావరణంతో రూపొందించాలి” అని ఎమ్మెల్యే సూచించారు. ఈ నిర్ణయంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్, సంతోష్ యాదవ్, గణేష్ టెంపుల్ కమిటీ చైర్మన్ బద్రీనాథ్ యాదవ్, వైష్ణవి యాదవ్, శేఖర్ ముదిరాజ్, నర్సింగరావు, అజయ్ కుమార్, కాలనీ పెద్దలు హన్మంతరావు, సుందర్ రావు, ప్రమోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కంకల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో షీ టీం అవగాహన కార్యక్రమం..






- “మహిళల భద్రత కోసం షీ టీం ఎల్లప్పుడు పని చేస్తుంది”
- షీ టీం ఇంచార్జ్ నర్సిములు

**పరిగి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** చెంగోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంకల్ జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం మహిళల భద్రత, విద్యార్థుల సంక్షేమంపై పరిగి సబ్ డివిజన్ షీ టీం ఇంచార్జ్ నర్సిములు ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్నేహ మెహ్రా , పరిగి డిఎస్పీ శ్రీనివాస్ ఆదేశాల మేరకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇంచార్జ్ నర్సిములు మాట్లాడుతూ, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టేందుకు షీ టీమ్స్ నిరంతరం పనిచేస్తున్నాయని, ఎవరైనా ఇబ్బందులు ఎదుర్కొంటే వెంటనే 100 డయల్ లేదా 181 షీ టీం హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని సూచించారు. అలాగే సైబర్ నేరాలపై జాగ్రత్తలు తీసుకోవాలని, 1930 నంబర్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానంగా మహిళలపై నేరాలు, నిర్భయ చట్టం, పోక్సో చట్టం, బాల్య వివాహాల నిషేధం, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, మానవ అక్రమ రవాణా, మద్యపానం అలాగే డ్రగ్స్ నిషేధం, బ్యాంకింగ్, ఆన్‌లైన్ మోసాలపై అవగాహన, కమ్యూనిటీ పోలీసింగ్ ప్రాముఖ్యత వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా షీ టీం సభ్యులు బి. సావిత్రి, శోభ కూడా విద్యార్థులతో ప్రత్యక్షంగా చర్చించి, వారి సందేహాలకు సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్‌మాస్టర్ పుష్ప, ఉపాధ్యాయులు, విద్యార్థులు, షీ టీం సభ్యులు పాల్గొన్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి -- సమస్యలపై వెంటనే పోలీసులను సంప్రదించాలి అని అధికారులు సూచించారు.

## ప్రపంచ ఆరోగ్య దినోత్సవ కార్యక్రమం : తాడి బోయిన రామస్వామి

- ఉచిత దంత వైద్య శిబిరము నిర్వాహకులు దంత వైద్య నిపుణులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ స్వాతి



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** ప్రపంచ ఆరోగ్య అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకుని తారానగర్ వీకర్ సెక్షన్ కాలనీలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలనందు స్మిత దంత వైద్యశాల, చందానగర్ వారి సౌజన్యంతో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరము నిర్వహించడం జరిగింది. స్మిత దంత వైద్యశాల నిర్వాహకులు డాక్టర్ శ్రీధర్ రెడ్డి, డాక్టర్ స్వాతి, డాక్టర్ భువన దంత పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు, టూత్ పేస్టులు మరియు బ్రష్ లు అందరికి అందజేసి తదనంతరం వైద్యులు మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ఉదయము,రాత్రి నిద్ర పోయేముందు రెండుపూటలా తప్పనిసరిగా బ్రష్ చేసుకోవాలి అని డాక్టర్ శ్రీధర్ రెడ్డి అన్నారు.మనం ఏదైనా ఆహారం తీసుకున్న వెంటనే నీటితో నోటిని బాగా పుక్కిలించి శుభ్రం చేసుకోవాలి. దంత సమస్యలు ఉన్న యెడల అశ్రద్ధ చేయకుండా దంత వైద్యుని సంప్రదించి వారి సూచనలు, సలహాలు పాటించి దంతాలను సంరక్షించుకోవాలి. లేనియెడల మనం తీసుకునే ఆహారాన్ని పూర్తిగా నమలలేక పోవడం వలన అజీర్తితో ఉదరకోశ వ్యాధులతో పాటు లివరు, కిడ్నీ, గుండెజబ్బులు రావడానికి కూడా అవకాశాలు ఉన్నాయి అని అన్నారు. కావున దంత సంరక్షణ పట్ల అశ్రద్ధ కూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ... మంగళవారం ప్రపంచ ఆరోగ్యసంస్థ ఆవిర్భావ దినోత్సవమం. ప్రపంచ వ్యాప్తంగా డబ్ల్యూహెచ్వో వారు అనేక అవేర్ నెస్ కార్యక్రమాలు ఒక ప్రత్యేక నినాదంతో నిర్వహిస్తూ ఉంటారు. ఈ సంవత్సరం నినాదం ‘ఆరోగ్యంకోసం విజ్ఞానంతో కలిసి నిలబడదాం’. ప్రజలలో ఆరోగ్య సమస్యలపై అవగాహన కలిగించడం, మంచి ఆహార అలవాట్లు, వ్యక్తిగత మరియు పరిసరాల పరిశుభ్రత పాటించేలా చైతన్య పరచడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. ఆరోగ్యహక్కు ప్రాథమిక మానవహక్కు. ప్రతి ఒక్కరికీ అవసరమైనప్పుడు ఆర్థికభారం లేకుండా ఆరోగ్య సంరక్షణ అందుబాటులో ఉండాలి. ప్రపంచ జనాభాలో 30% మందికి ప్రాథమిక ఆరోగ్య చికిత్సలు అందుబాటులో లేవు. మానవుడు సంపూర్ణ ఆరోగ్య వంతునిగా ఉన్నప్పుడే జీవితంలో ఏదైనా సాధించగలుగుతాడు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ రాజశేఖర్, అధ్యాపకులు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అమ్మయ్య చౌదరి, శివరామకృష్ణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కాళ్ళపూర్, రాపోల్ రైతులకు అండగా పట్నం నరేందర్ రెడ్డి



**పరిగి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని కాళ్ళపూర్, రాపోల్ గ్రామాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం సేకరిస్తున్న నేపథ్యంలో కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి రైతులకు అండగా రైతులు నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్నం నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రేవంత్ ప్రభుత్వం ఈ చర్యలను విరమించుకోవాలని అన్నారు. రైతుల భూములను కాపాడడానికి బీఆర్ఎస్ పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి, మాజీ ఏయంసి చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, పరిగి మున్సిపల్ కౌన్సిలర్, మీర్ తాహేర్ అలీ, బీఆర్ఎస్ కొడంగల్ తాలూకా వర్కింగ్ ప్రెసిడెంట్ మాడిగే శ్రీనివాస్ స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శభాష్ పోలీసులు 4 గంటల్లో చైన్‌స్నాచింగ్ కేసు ఛేదింపు

- జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా అభినందనలు



**యాలాల (ఏప్రిల్ 7) ప్రజాజ్యోతి :** ప్రాంతంలో కలకలం రేపిన చైన్ స్నాచింగ్ ఘటనను పోలీసులు కేవలం నాలుగు గంటల్లోనే ఛేదించి నిందితులను అదుపులోకి తీసుకోవడం విశేషంగా నిలిచింది.వివరాల ప్రకారం,కోకట్ రోడ్ మార్గంలో సంగమేశ్వర కాలనీలో ఇంటి బయట పనిచేసుకుంటున్న శ్యామలమ్మ అనే మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసును గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా భయాందోళనలకు దారి తీసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి తన సిబ్బందితో వెంటనే రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించారు. దొంగలు సంచరించిన ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను సేకరించి విశ్లేషించారు.ఈ క్రమంలో నిందితులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించినట్లు గుర్తించారు. వెంటనే సంబంధిత మార్గాల్లో ఉన్న పోలీసులను అప్రమత్తం చేసి,సమన్వయంతో నిందితులను గుర్తించి పట్టుకున్నారు.ఘటన జరిగిన నాలుగు గంటల వ్యవధిలోనే కేసును ఛేదించడం పోలీసుల పనితీరుకు నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా యాలాల ఎస్ఐ విఠల్ రెడ్డి పోలీసు సిబ్బందిని అభినందించారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.

## ఎన్ని కుట్రలు చేసినా ప్రజా సేవా కార్యక్రమాలు ఆపే ప్రసక్తేలేదు

- హోప్ చైర్మన్ కొండ విజయ్ కుమార్



**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** తన పై పని గట్టుకుని ఎన్ని కుట్రలు చేసినా తన ప్రజా సేవా కార్యక్రమాలు కొనసాగునే ఉంటాయని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్కుమార్ అన్నారు. మంగళవారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రంను ఆయన ముఖ్య అతిథిగా హాజరై హోప్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఆనంతరం వైహన దారులకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న తరుణంలో ప్రజలు అధిక మొత్తంలో మంచి నీళ్ళు తాగాలన్నారు. వేసవిలో మంచినీళ్ళు అందుబాటులో ఉండేలా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తన సేవా కార్యక్రమాలను ప్రజల్లో తనకున్న ఖ్యాతిని చూసి జీర్ణించుకోని కొంత మంది తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని. వారు ఎన్ని కుట్రలు పన్నినా ప్రజల్లోని తనకు మరింతగా ఆధరణ పెరుగుతుంది. తమ కార్యక్రమాలు ఇలాగే కొనసాగుతాయని, రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు ఎక్కువగా చేపడతామని ఈ సందర్భంగా కొండ విజయ్ కుమార్ తెలిపారు.
వేసవి తాపంలో బాటసారు దాహార్తిని తీర్చేందుకు చలివె ంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్. మల్లేష్, మారం ప్రసాద్. షర్ఫుద్దీన్లతో పాటు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధితో పేదలకు ఊరట

- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య - చేవెళ్లలో 47 మందికి రూ.20.62 లక్షల చెక్కులు పంపిణీ





**చేవెళ్ల ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి) :** ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు కొంత ఊరట లభిస్తోందని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలకు సీఎం సహాయనిధి ఆశాకిరణంగా మారిందని పేర్కొన్నారు. చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మండలం, మున్సిపాలిటీ పరిధికి చెందిన 47 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.20 లక్షల 62 వేల 500 విలువైన చెక్కులను మున్సిపల్ చైర్మన్ సమత వెంకట్ రెడ్డితో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య మాట్లాడుతూ.. ఆపదలో ఉన్న ప్రజలకు ఆర్థికంగా అండగా నిలవడం ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయనిధి కేవలం డబ్బు సహాయం మాత్రమే కాకుండా, ప్రజల పట్ల ప్రభుత్వ కరుణ, నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. అనా రోగ్యం, ప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఇది పెద్ద ఉపశమనం కలిగిస్తోందన్నారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ పథకాన్ని మరింత పారదర్శకంగా, వేగవంతంగా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ రాము గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య, గౌడ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ గోనె ప్రతాపరెడ్డి, వైస్ చైర్మన్ రాములు, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు లొంక శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు శైలజ ఆగిరెడ్డి, తాళ్లపల్లి నర్సింలు, మద్దెల శ్రీనివాస్, కృష్ణ నాయక్, సర్పంచులు మైపాల్ రెడ్డి, నరహరి రెడ్డి, మాజీ సర్పంచులు పడాల ప్రభాకర్, శంకర్, జంగీర్, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు యాదవ్, మాజీ ఎంపిటిసి రవీందర్ రెడ్డి, నరేందర్ గౌడ్, రవీందర్, అత్తెలి రవీందర్ రెడ్డి, మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ లియకత్, ఖదీర్, మాజీ పిఎసిఎస్ వైస్ చైర్మన్ మల్లేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయవంతమైన తలకొండపల్లి తైబజార్ వేలంపాట

- రూ.4లక్షల40వేల 5వందల రూపాయలు పలికిన తైబజార్
- వేలంపాటలో తైబజార్ దక్కించుకున్న పెరుమాళ్ల జంగయ్య.
- అభినందించి శుభాకాంక్షలు తెలిపిన పాలకవర్గం





**తలకొండపల్లి ఏప్రిల్ 07 (ప్రజాజ్యోతి) :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రములోని గ్రామపంచాయతీలో సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ అధ్యక్షతన తైబజార్ వేలంపాటను మంగళవారం నిర్వహించారు.2026-27 ఆర్థిక సంవత్సరానికి వేలం పాటలో 5మంది వ్యాపారులు పాల్గొని వేలం దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేశారు.గ్రామ పంచాయతీ ఈ ఆర్థిక సంవత్సరం రూ.2లక్షల 70వేల రూపాయలు కేటాయించగా వేలంపాటలో పాల్గొన్న వ్యాపారులు పోటా పోటీగా వేలంపాట పాడారు.ఈ వేలంలో తలకొండపల్లి గ్రామానికి చెందిన పెరుమాళ్ల జంగయ్య రూ.4లక్షల40వేల 5వందల రూపాయలు పాడి తైబజార్‌ను దక్కించుకున్నాడు.ఈ సందర్భంగా ఆయనను పాలకవర్గం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటీశ్వర్,పంచాయతీ కార్యదర్శి జి.సత్యం, వార్డు సభ్యులు పి.కుమార్,ఈ.వేంకటేశ్ యాదవ్,గ్రామ నాయకులు కండె జగదీశ్వర్, పి.జంగయ్య, పి.అంజనేయులు, ఈ.మల్లేష్, టి.రవి, ఏ.జంగయ్య, పి.యాదయ్య, కె.పాండు, ఎమ్.నరసింహా, ఏ.యాదయ్య, పి.సురేష్, ఏ.నరేష్, పి.బబ్లు, పి.శ్రీను, పి.జంగయ్య తదితరులు ఉన్నారు.

# ఈవియం గోదాం వద్ద అప్రమత్తంగా ఉండాలి

## అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 7( ప్రజాజ్యోతి )
ఈవియం గోదాం వద్ద నిరంతతరం అప్రమత్తంగా ఉంటు విధులు నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) లక్ష్మి కిరణ్ పోలీస్ గార్డ్ లను ఆదేశించారు. జిల్లా కేంద్రం కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను



మంగళవారం అదరపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ రాజకీయ పార్టీ ప్రతినిధిలతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం మార్గనిర్ధేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎం ల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు. ఈవిఎం గోదాం వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వి వి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మదుపు మోహన్, బిఆర్ ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్ , బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్, ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ, టిడిపి పార్టీ ప్రతినిది ఎర్రవెల్లి రవీందర్, సి పి ఐ యం పార్టీ ప్రతినిధి నరేష్ ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకులు పంపిణీ

రాయికల్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)
రాయికల్ పట్టణానికి చెందిన కడకుంట్ల జగదీశ్వర్ శ్వేతల వివాహ వార్షికోత్సవం సందర్భంగా చింతలూరు గ్రామంలో గల నిరుపేద రెండు



కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ మాట్లాడుతూ వేడుకల పేరా డబ్బులు వృధా చేసే బదులు అర్హులైన పేదలకి చేతనైనంత సహాయం అందించాలని సూచించారు. నాయకులు భానోత్ రామేష్ మాట్లాడుతూ పేదల పట్ల మానవత్వంతో స్పందిస్తూ గత అనేక సంవత్సరాలుగా కడకుంట్ల జగదీశ్వర్ శ్వేతా దంపతులు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అని సాటి మనిషికి సహాయం చేయాలనుకునే మంచి గుణం ఉండడం హర్షనీయం ఆయన అని అన్నారు. వారితో పాటు నాయకులు మోహన్ రావు, సుధాకర్, చింతకుంట సాయికుమార్, వాసరి రవి, ఇమ్మడి విజయ్ కుమార్,యాచమనేని కిరణ్ బాబు, పడాల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్నకొండ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు కంటి పరీక్షలు

చొప్పదండి, ఏప్రిల్ 7 ( ప్రజా జ్యోతి):
ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నేత్ర పరీక్షల నిర్వహణ



సందర్భంగా చొప్పదండి మండలం ఆర్నకొండ జడ్పిహెచ్ఎస్ లో విద్యార్థులకు మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించారు. మొత్తం 95 మంది విద్యార్థులకు పరీక్ష చేయగా 14 మందికి కళ్ళద్దాల అవసరం ఉందని తెలిపారు. కళ్లద్దాలను పాఠశాల పున: ప్రారంభమైన తర్వాత పిల్లలకు అందజేస్తామని డాక్టర్ లు సురేష్,ప్రతిభ తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ దీక్షిత్ మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఉచిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ సురేష్, ఫార్మసిస్ట్ రాజశేఖర్, ఏ.ఎన్.ఎం. స్వప్న ,ఉపాధ్యాయులు గంగాధర్, వెంకటేశ్వరరావు,ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# పదిర ఎల్లమ్మ గుడికి 75 వేల విరాళం

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 7 (ప్రజా జ్యోతి )
ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిరా గ్రామానికి చెందిన చెస్ మాజీ డైరెక్టర్ కుంబాల మల్లారెడ్డి తన తండ్రి కుంభాల మల్లారెడ్డి జ్ఞాపకార్థం శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి వద్ద తాగునీటి వసతి కల్పించడానికి మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి 75 వేల రూపాయల విరాళము గౌడ సంఘ సభ్యులకు మంగళవారం అందజేశారు. గౌడ సంఘం వెంటనే మాజీ సర్పంచ్ కుంభాల వజ్రమ్మ ,మల్లారెడ్డి భూమి పూజ చేశారు .వారిని గౌడ సంఘం సభ్యులు



శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు .కార్యక్రమంలో వార్డు సభ్యులు, గౌడ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు

# అత్యుత్తమ వైద్య సేవలు అందించాలి..

## ప్రజల మన్ననలు పొందాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 7 (ప్రజాజ్యోతి )
వైద్య సిబ్బంది ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలు అందిస్తూ మన్ననలు పొందాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు.మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్‌లోని హుస్సేన్‌పురాలో ఉన్న అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ (ముంతాజ్ ఖానా)ను మంగళవారం జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సందర్శించారు.ఈ సందర్భంగా హెల్త్ సెంటర్‌లో అందుతున్న వైద్య సేవలపై ఆమె సమీక్ష నిర్వహించారు. రోజుకు ఎంతమంది పేషెంట్లు వస్తున్నారు, మందులు అందుబాటులో ఉన్నాయా, ల్యాబ్ టెస్టులు ఎలా నిర్వహిస్తున్నారు, గర్భిణీ స్త్రీలకు వైద్య పరీక్షలు ఎలా చేస్తున్నారనే అంశాలపై వైద్య సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. అలాగే, వైద్య సేవల కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి సేవలపై అభిప్రాయాలు తెలుసుకున్నారు.
వైద్య సిబ్బంది అత్యుత్తమ సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రుల గౌరవాన్ని మరింత పెంచాలని కలెక్టర్ సూచించారు. ప్రజలు వైద్యులను దేవుళ్లుగా భావిస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే విధంగా మెరుగైన సేవలు అందించాలని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అధునాతన సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను వినియోగించుకోవాలని సూచించారు. సాధారణ ప్రసవాలు పెరిగేలా సిబ్బంది



ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. వైద్య సిబ్బంది ఓర్పుతో సేవలు అందించి మంచి గుర్తింపు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎంఅండ్‌హెచ్ఓ వెంకటరమణ, పీఓ ఎంహెచ్ఎన్ సనా, మెడికల్ ఆఫీసర్ ఇమ్రాన్‌తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మెగా జాబ్ మేళా కీలకం: జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## మెగా జాబ్ మేళా నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, ప్రతినిధి ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి:
యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో మెగా జాబ్ మేళా కీలకమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో మెగా జాబ్ మేళా నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం



నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం సందర్భంగా మెగా జాబ్ మేళాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి టాస్క్, DEET, జిల్లా ఉపాధి కార్యాలయ అధికారులు సమన్వయంతో పని చేసి జాబ్ మేళాలను నిర్వహించాలని సూచించారు. మే 1 నుండి 13 వరకు ఉమ్మడి జిల్లాల ప్రధాన కేంద్రాలలో జాబ్ మేళాలను నిర్వహించాలని, మే 14 నుండి 24 వరకు ఇతర ప్రాంతాలలో మెగా జాబ్ మేళాలను నిర్వహించాలని తెలిపారు. మే 25 లేదా 26 తేదీలలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను కలెక్టర్ లేదా ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేయాలని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో మెగా జాబ్ మేళా నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేయాలని అధికారులకు ఆదేశించారు. కార్యక్రమం నిర్వహణ స్థలం, పాల్గొనే సంస్థల సంఖ్య, కల్పించనున్న ఉద్యోగ అవకాశాలు, అభ్యర్థుల సౌకర్యాలు వంటి ప్రతి అంశాన్ని సూక్ష్మంగా ప్రణాళిక చేయాలని సూచించారు. టాస్క్, ఇతర శిక్షణ కేంద్రాల ద్వారా నిరుద్యోగ యువతకు సరైన శిక్షణ అందించి, జాబ్ మేళాలో పాల్గొనేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించాలని తెలిపారు. మంచి ఉపాధి అవకాశాలను పొందేందుకు యువతను సిద్ధం చేయడం ముఖ్యమని పేర్కొన్నారు. టాస్క్ ప్రాంతీయ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు నిరంతరం నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ, నైపుణ్యాలతో పాటు అవసరమైన ఉపాధి అవకాశాలను కూడా కల్పిస్తున్నట్లు తెలిపారు. యువత టాస్క్ వంటి సదుపాయాలను పూర్తి స్థాయిలో వినియోగించుకొని తమ భవిష్యత్తును మెరుగుపరుచుకోవాలని సూచించారు. అలాగే జిల్లా లోని అన్ని డిగ్రీ, ప్రొఫెషనల్ కళాశాలల ప్రిన్సిపాళ్లతో సమన్వయ సమావేశం నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత విద్యార్థులతో పాటు పూర్వ విద్యార్థులను కూడా సంప్రదించి, జాబ్ మేళా ద్వారా లభించే ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించాలని, అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి ,తిరుపతిరావు జిల్లా పరిశ్రమల అధికారి, కీర్తి కాంత్, టాస్క్ సెంటర్ అధికారి కౌసల్య, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

## జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్

సుల్తానాబాద్ ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి )
ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పట్ల శ్రద్ధ వహించాలని సుల్తానాబాద్ కోర్టు జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ అన్నారు. మంగళవారం ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో ప్రతిమ ఫౌండేషన్ చే ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరం ను జడ్జి గణేష్ ప్రారంభించారు. ప్రతిమ హాస్పిటల్ వైద్యులు న్యాయవాదులకు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బందికి, కక్షిదారులు తో పాటు సుమారు 150 మందికి బి.పి., షుగర్, ఇసీజీ, కంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆహారం విషయంలో శ్రద్ధ వహించాలని, ఆకు కూరలు, మిటమిన్లు లభించే ఆహారాన్ని తీసుకోవాలని అన్నారు. రైస్ మిల్లుల ద్వారా వచ్చే కాలుష్యంతో రోగాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వయసు మీరిన వారికి మితాహారం శ్రేయస్కరం అని అన్నారు. వ్యాయామం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొద్నాల రవీందర్ , ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏపీపీ శ్యామ్ ప్రసాద్ రావు, ఏజీపీ దూడం ఆంజనేయులు, ప్రతిమ సీఈవో సి. రాంచందర్ రావు, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ సి యన్ ప్రసాద్, హెల్త్ క్యాంప్ ఇంచార్జ్ కౌశిక్ , ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ గీతా రెడ్డి,




న్యాయవాదులు ఆవుల లక్ష్మి రాజం, పడాల శ్రీరాములు బోయిని భూమయ్య పడాల అంజయ్య, జోగుల రమేష్, సామల రాజేంద్రప్రసాద్ , ఆవుల శివకృష్ణ , వడ్లకొండ రవికిరణ్, మల్యాల కరుణాకర్, ఆర్. నర్సయ్య, వేముల స్నేహ, మాడూరి పృథ్వీ, లెక్కల గంగాధర్ లతో పాటు ప్రతిమ హాస్పిటల్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మరణించాడు.. ప్రాణదాతగా నిలిచాడు

## బ్రెయిన్ డెడ్ తో రైతు మృతి ,పలువురికి అవయవ దానం

### కుటుంబ సభ్యులను అభినందించిన వైద్యులు

ఎండపల్లి,ఏప్రిల్ 07,ప్రజా జ్యోతి:
రోడ్డు ప్రమాదంలో మరణించిన రైతు అవయవదానంతో ప్రాణదాత అయ్యాడు.జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట కు చెందిన రైతు మాసి పెద్ది నారాయణ రావు, తన పొలం వద్దకు వెళుతుండగా.



అంబారీపేట స్టేజి సమీపంలో ఈనెల 2వ తేదీన సాయంత్రం సమయంలో రోడ్డు ప్రమాదానికి గురై,తీవ్రంగా యపడ్డాడు.స్థానికులు హుటాహుటిన కరీంనగర్ లోని అపోలో హాస్పిటల్‌కు తరలించారు. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఫలితం లేకుండా పోయింది.వైద్యులు బ్రెయిన్‌డెడ్‌గా ప్రకటించారు. ఈపరిస్థితుల్లో మృతుని కుటుంబ సభ్యులకు అవయవ దానంపై అవగాహన కల్పించారు.కుటుంబ సభ్యులు దాతృత్వాన్ని చాటుకుని అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చారు. జీవన్‌దాన్ ద్వారా అవయవాలను సేకరించారు. రెండు కిడ్నీలు,ఒక లివర్ ను,హైదరాబాదు లోని అపోలో హాస్పిటల్‌కు తరలించారు. అనంతరం అవయవ దానంకు అంగీకరించిన కుటుంబ సభ్యుల ను వైద్యులు అభినందించారు,

# రైతుల ప్రయోజనాలకు ప్రభుత్వం పెద్దపీట

## – ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

కథలాపూర్, ఏప్రిల్ 7(ప్రజాజ్యోతి): రైతుల ప్రయోజనాలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారం



భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్నకు క్వింటాలుకు రూ.2400 మద్దతు ధర ఇస్తున్నట్లు వెల్లడించారు. రైతులకు పంటలకు మద్దతు ధర కల్పిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. కలికోట సూరమ్మ ప్రాజెక్ట్ పనులు వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ఎన్నికలతో సంబంధం లేకుండా ప్రజల మధ్య ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని విప్ పేర్కొన్నారు. అనంతరం అర్హులైన 86 మంది లబ్ధిదారులకు రూ.31.81 లక్షల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ పూండ్ర నారాయణ రెడ్డి, సర్పంచ్ న్యావనంది శేఖర్, మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధికారులు యోగిత తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ కప్పు టోర్నమెంట్ విజయవంతం చేయండి

## బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణా హరి

ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 7( ప్రజా జ్యోతి):
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మంగళవారం ఉదయం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మైదానంలో బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు సమావేశమై కేసీఆర్ కప్ టోర్నమెంటును ఏప్రిల్ 10 నుంచి ఏప్రిల్ 25 వరకు జరిగే టోర్నమెంట్ను విజయవంతం చేయాలని ప్రతీ కార్యకర్తకు పిలుపునిచ్చారు. అన్ని గ్రామాల జట్టులతో హాజరయ్యే విధంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వరుస కృష్ణ హరి, కృష్ణారెడ్డి, అందే సుభాష్ ,నరసింహులు మీసం రాజం ,మల్లారెడ్డి ఆకుల మోహన్ గౌడ్ , బాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి ,సీతయ్య నాయక్ ,వెంకట్ నర్సింహారెడ్డి, పరశురాములు నవజీవన్ రెడ్డి, జితేందర్ , శ్రీకాంత్ దేవరాజులు పాల్గొన్నారు.



# ప్రజా ఉద్యమంపై పోలీసుల అణచివేత... ఎండలోనే దీక్షకు దిగిన ప్రజలు

హుజురాబాద్, ఏప్రిల్ 07, ప్రజా జ్యోతి :
హుజురాబాద్‌లో డంపింగ్ యార్డ్ రద్దు కోసం ప్రజలు స్వచ్ఛందంగా చేపట్టిన నిరసన దీక్షపై పోలీసుల అణచివేత తీవ్ర చర్చనీయాంశంగా మారింది.
ప్రజల సమస్యకు పరిష్కారం చూపాల్సిన బాధ్యత ఉన్న అధికార యంత్రాంగం, ప్రజా ఉద్యమాన్ని అడ్డుకునే దిశగా వ్యవహరిస్తోందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 15 రోజులుగా జేఏసీ ఆధ్వర్యంలో నిరసన దీక్షలు చేస్తున్నారు. మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి పిలుపుమేరకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఒక్కరోజు నిరసన దీక్షలో పాల్గొన్నారు. మహిళలు, వృద్ధులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. దీక్షలో పాల్గొనే ప్రజల కోసం జేఏసీ నాయకులు టెంట్లు ఏర్పాటు చేయడానికి ప్రయత్నించగా, పోలీసులు రోడ్లపై టెంట్లు వేయరాదంటూ అడ్డుకోవడం వివాదాస్పదంగా మారింది. దీంతో ప్రజలు మండుతున్న ఎండలోనే నిరసన కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. కొంతమంది చెట్ల నీడలో నిలబడి తమ నిరసనను కొనసాగించగా, మరికొందరు నేరుగా ఎండలోనే నిలబడి దీక్ష కు మద్దతు పలికారు. ప్రజల ఆరోగ్యం, సౌకర్యాలను పట్టించుకోకుండా పోలీసులు వ్యవహరించడంపై నిరసనకారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా సమస్యపై శాంతియుతంగా జరుగుతున్న ఉద్యమాన్ని అడ్డుకోవడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. పోలీసుల ఈ అత్యుత్సాహ ధోరణిపై బహిరంగంగానే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం, పోలీసు వ్యవస్థను ఉపయోగించి ఉద్యమాలను అణగదొక్కే ప్రయత్నం చేస్తోందా అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.







మొక్క జొన్న కొనుగోలు కేంద్రాన్ని

# ప్రారంభించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**పాలేరు ఆర్.సీ ఏప్రిల్ 07 ప్రజా జ్యోతి** పాలేరు నియోజకవర్గ కుసుమంచి మండల పరిధిలోనిజీళ్ళచెరువులో గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఖమ్మం జిల్లా ఎంపీ రఘురాం రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ. రఘురాం రెడ్డిమాట్లాడుతూ రైతులు పండించిన పంటకు సరైన ధర లభించేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. మధ్యవర్తుల బాధలు లేకుండా రైతులకు నేరుగా లాభం చేకూరే విధంగా ఈ కేంద్రం పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా జీళ్ళచెరువు పరిసర ప్రాంతాల రైతులకు ఎంతో మేలు కలుగుతుందని, వారి ఆర్థిక స్థితి మెరుగుపడేందుకు ఇది ఒక కీలక అడుగని అన్నారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మండల తాసిల్దార్ సైదయ్య, స్థానిక సర్పంచ్ ఐత గాని వెంకటరమణ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ హాఫీసుద్దీన్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు మంకెన వాసు, చేగోమ్మ సొసైటీ సీఈఓ రామకృష్ణ,నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మొక్కఉపేందర్, సైదా నాయక్ మరియు సర్పంచులు మల్లెల స్వాతి--ఉపేందర్ వెంకటేష్ నాయక్, బాణోత్ నాగేశ్వరరావు,బొంగానాయక్, బదావత్ నరేష్, బాణోతు రవి, జర్పుల శ్రీను నాయక్, నీలకంఠం,కాంగ్రెస్ నాయకులు మాదాసు ఉపేందర్,బజ్జూరి వెంకటరెడ్డి,జొన్నలగడ్డ రవి కుమార్, జూకురి గోపాలరావు, పోటు లెలిన్, తాళ్లూరు వెంకటేశ్వర్లు, కంచర్ల జీవన్ రెడ్డి, కంచర్ల పవన్ రెడ్డి, రమేష్ రెడ్డి, పోటు తిరుమలరావు, బొల్లి కొండ. శ్రీనివాస్,చాట్ల పరుశురాం, బాణోతు రవి, మార్కెడ్ అధికారులు, మండల వ్యవసాయ శాఖ అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని

# ప్రారంభించిన మత్కేపల్లి గ్రామ సర్పంచ్




**చింతకాని ఏప్రిల్ 07ప్రజాజ్యోతి ప్రతినిధి :** ఈ కేంద్రం ద్వారా క్వింటాకు రూ. 2400/- మద్దతు ధరతో, ఎకరానికి 26 క్వింటాళ్ల చొప్పున ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి గ్రామ సర్పంచ్ కంచం ద్రౌపది, ఉప సర్పంచ్ పగడాల పుల్లమ్మ, చింతకాని మండల సొసైటీ మాజీ డైరెక్టర్ వలమల రామారావు , వార్డు సభ్యులు వలమల వెంకట్రామయ్య, జిల్లపల్లి పెద్ద పుల్లయ్య, గ్రామ సెక్రటరీ యస్ ఆర్ కె రెడ్డి, చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు బొలకొండ రామారావు, యువజన కాంగ్రెస్ యస్ సి సెల్ నాయకులు భీమల వెంకటేష్,మిరియాల శ్రీనివాసరావు, బొల్లికొండ వెంకట నారాయణ, వలమల నరేష్, తిరుపతి సంజీవరావు, తిరుపతి ప్రసాద్, బండి అప్పారావు, చిర్ర వెంకటవీరయ్య, బండి రామ్మూర్తి, తిరుపతి కోటేశ్వరరావు, వలమల రవి, మరియు రైతులు పాల్గొన్నారు మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నందుకు మత్కేపల్లి గ్రామ రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులకు అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి , డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్కకు ఈ సందర్భంగా వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్

# జనక్ ప్రసాద్‌కు గౌరవ డాక్టరేట్ ప్రధానం

– శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్




**సత్తుపల్లి ఏప్రియల్07(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ ,ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ కు గౌరవ డాక్టరేట్ ఇచ్చిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టీయూసీ నేత తీగల క్రాంతి కుమార్. కార్మిక రంగంలో జనక్ ప్రసాద్ చేసిన సేవలకు గుర్తింపుగా న్యూఢిల్లీలో జిహెచ్ఆర్టి ఇండియా,వెబ్బిక్ యూనివర్సిటీల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి పాల్గొని డాక్టరేట్ పట్టాను జనక్ ప్రసాద్ కు అందజేశారు. క్రాంతి కుమార్ మాట్లాడుతూ దశాబ్దాలుగా కార్మిక రంగంలో ట్రేడ్ యూనియన్ నాయకుడిగా,శాశ్వత వేజ్ బోర్డ్ సభ్యుడిగా,కార్మికుల హక్కుల పరిరక్షణకు, సంక్షేమానికి విశేష కృషి చేస్తూ,కార్మికుల సమస్యలు, జీతభత్యాలు, సంక్షేమ పథకాలు,కార్మిక చట్టాలపై అపారమైన అనుభవం కలిగిన జనక్ ప్రసాద్ కు డాక్టరేట్ గౌరవం లభించడం,ఐఎన్టీయూఏస్ తో పాటు దేశవ్యాప్తంగా ఉన్న బొగ్గు గని కార్మికులందరికీ గర్వించదగిన విషయమని తెలుపుతూ సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు , కార్యకర్తలు,ఉద్యోగులు డి.ఎల్.ఆర్ కార్మికులందరూ హర్షం వ్యక్తం చేశారు.

# టీబీ రహిత సమాజం కోసం పాటు పడదాం

- చైర్మన్ సామినేని సుజాత రామనాధం



**మధిర ప్రజా జ్యోతి ఖమ్మం** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత టీబీ నిర్ధారణ పరీక్షలు (డిజిటల్ ఎక్స్ రే )క్యాంపు మంగళ వారం మధిర మున్సిపాలిటీ చైర్మన్ శ్రీ మతి సామినేని సుజాత రామ నాదం, వైస్ చైర్మన్ కోనా ధని కుమార్, మదు పల్లి వార్డు కౌన్సిలర్స్ శీలం నర్సింహా రెడ్డి, వేమిరెడ్డి లక్ష్మి తులసీ శ్రీనివాస్ రెడ్డి, పిల్లి సునీత డా. పృథ్వి సమక్షంలో ముందు గా రిబ్బన్ కట్ చేసి క్యాంపు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వ ల సహా కారం తో ఉచితం గా విలువైన హెల్త్ క్యాంపు ఏర్పాటు చేసి క్షయ అనుమానిత కేసులు కు ఉచితం గా ఎక్స్ రే పరీక్షలు చేయటం హర్షించదగ్గ విషయం అని వారు అన్నారు ముందుగా సుజాత రామనాదం, కోనా ధనికుమార్ నీ మదుపల్లివార్డు మెంబెర్స్ పూల బొకేలు తోసత్కరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్ లంకా కొండయ్య బృందం పలు జబ్బులు పై ప్రపంచం ఆరోగ్య దినం సందర్భంగా వివిధ జబ్బులు చిత్రపటాలు. ఫ్లెక్సీ చిత్రాలు ప్రదర్శన లాగా ఏర్పాటు చేసి వ్యాదు లు పై కర పత్రాలు పంచి పెట్టినారు. ఈ కార్యక్రమం లో పీహెచ్ సీ దెందుకు రు మెడికల్ ఆఫీస్ ర్ డాక్టర్ పృథ్వి రాజ్ నాయక్. మదుపల్లి బస్తీ దావఖానా వైద్య రాలు డాక్టర్ సుస్మామా, మధిర టీబీ యూనిట్ సిబ్బంది సీనియర్ ట్రీట్మెంట్ సూపర్ వైజర్ సందీప్ మరియు ట్రీట్మెంట్ సీనియర్ ల్యాబ్ సూపర్ వైజర్ శివ ఎక్స్ రే టెక్నీషియాన్ కనక రావు హెల్త్ అసిస్టెంట్ యస్ నాగేశ్వరావు గ్రామస్తులు రేగళ్ల సాంబ శివరావు ఇతర గ్రామ పెద్దలు ఎమ్ ఎల్ హెచ్ పి లు ఐశ్వర్య. వెంకటలక్ష్మి ఆశ కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

# ఉత్తమ పిహెచ్‌సిగా గంగారం




**సత్తుపల్లి ఏప్రియల్07(ప్రజా జ్యోతి)** ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ నరసింహ, చీఫ్ సెక్రటరీ నరసింహారావు నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నేషనల్ ట్యూబర్ క్యూలోసిస్ ఎలిమినేషన్ ప్రోగ్రాం ప్రతిభ కనబరిచిన గంగారం పీ హెచ్ సి కి ఉత్తమ అవార్డు లో హైదరాబాదులోని హెల్త్ మినిస్టర్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అవార్డు అందించారు. జిల్లా పరిపాలన అందిస్తున్న నిరంతర సహకారం, ప్రోత్సాహానికి అవార్డు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అవినాష్ మాట్లాడుతూ సమిష్టి కృషితో ప్రజలకు ఇబ్బంది లేకుండా, మంచి సేవలు అందించినందుకు అదే గుర్తింపుగా అవార్డు రావడం అభినందనీయమని, ఇంకా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ సుబ్బారావు,సురేష్ తదితరులు ఉన్నారు.

# ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - ఆసుపత్రిలో మందుల నిల్వలు సమృద్ధిగా ఉంచాలి
- ఖమ్మం వెంకటేశ్వర్ నగర్ అర్బన్ పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, స్థానిక వెంకటేశ్వర నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి,ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల నిల్వలు, ల్యాబ్, మెడికల్ వార్డ్, టాయిలెట్లు, శుభ్రత తదితర అంశాలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆసుపత్రిలో అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయిలో నిల్వ ఉంచాలని ఆదేశించారు. ఆసుపత్రి రిజిస్టర్లన్నింటినీ స్వయంగా పరిశీలించి, రోగులకు అందుతున్న సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్ పరీక్షలు,డయాగ్నస్టిక్ హబ్ సేవల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని, అన్ని పరీక్షల రిపోర్ట్ లను వీలైనంత త్వరగా రోగులకు అందించాలని ఆదేశించారు. రోగులకు సమయానికి సరైన చికిత్స అందించడంతో పాటు అవసరమైన అన్ని రకాల ఔషధాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. సిబ్బంది సమయపాలన పాటిస్తూ బాధ్యతగా విధులు నిర్వర్తించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పి.హెచ్.సి., అర్బన్ పి.హెచ్.సి. లలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది వివరాలను సమగ్రంగా సమర్పించాలని, ప్రతి కేంద్రంలో మంజూరు చేసిన పోస్టులు, ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది, ఖాళీల వివరాలను స్పష్టంగా తెలియజేయాలని, ఈ నివేదిక ఆధారంగా జిల్లాలో సిబ్బంది ఎక్కడ తక్కువగా ఉన్నారో గుర్తించి తక్షణమే సరి చేయడానికి అవకాశం ఉంటుందని, డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న సిబ్బంది సంఖ్యను కూడా ఖచ్చితంగా ధృవీకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయ ఏఓ డాక్టర్ మోత్యను ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట వైద్యాధికారిణి ఐ.దేవి శ్రీ, నర్సింగ్ అధికారిణి సయ్యద్ షమీమ్, ఫార్మసిస్ట్ ఎస్.కే. ముదస్సర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం

- సీఎం సహాయనిధి పేదలకు ఒక వరం - 103 మంది లబ్ధిదారులకు సియంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి






**ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి:** రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు సియంఆర్ఎఫ్ చెక్కులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని పేదలందరికీ సీఎం సహాయనిధి ఒక వరం లాంటిదని పేర్కొన్నారు. వివిధ అనారోగ్య సమస్యలతో చికిత్స నిర్వహించుకున్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సాయం చేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులలో కూడా భారీగా అవకతవకలు జరిగాయని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటివి ఏమీ లేకుండా పారదర్శకంగా చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 26 మంది, మండలంలో 77 మంది లబ్ధిదారులకు రూ. 33,16,500 ల చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి ఒక్క హామీలే ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వాన్ని అబాసుపాలు చేసేందుకు లేనిపోని ఆరోపణలు చేస్తుందని, ప్రజలు వాటిని నమ్మే స్థితిలో లేరని తెలిపారు. పార్టీలకు అతీతంగా సహాయశీ కోరిన ప్రతి ఒక్కరికి సాయశీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజల ఆశీర్వాదం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కిరణ్ మిత్ర డానియల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ పెండేల రాజు, ఇల్లందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, మాజీ వైస్ యంపిపి మండల రాము, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, భోళ్ల సూర్యం, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గమ్మత్తైన పానీయం

గోలి సోడా...!

- మార్కెట్ లో కనుమరుగవుతున్న నాటి గోలి సోడా....!
- రూ.10 పైసల ప్రస్థానం నుంచి రూ. 10 వరకు
- సాఫ్ట్ డ్రింక్‌ల వెల్లువతో కాలగమనంలో సోడా
- ఆరెంజ్, లెమన్, బ్లూబెర్రీ, స్ట్రాబెర్రీ మ్యాంగో రుచులతో మార్కెట్‌లోకి
- కొత్తరకం సోడాలు మార్కెట్‌లోకి వచ్చిన వైనం...!










**ఇల్లందు, ఏప్రిల్ 7, ప్రజాజ్యోతి:** గోలిసోడా.... ఆ పేరే ఓ ఎమోషన్.... తల్లిదండ్రులను బ్రతిమిలాడి కొనుక్కున్న పిల్లలకు వరల్డ్ కప్ గెలిచినంత సంబరం.... ఇదే సమయంలో అరే అబ్బాయి పనిలో పనిగా నాకు ఒకటి కొట్టారా... ఏంటో పొద్దున్నుంచి తిన్నది ఎరగలేదు.... అంటూ పెద్దాయన పిల్లోడు వైపు చూస్తూ చెప్పిన సందర్భం... ఓ జ్ఞాపకం... కిష్, కిష్ కిష్ మంటూ విజిల్స్ వేసే ఆంధ్ర సోడా.... జిల్ జిల్ సోడా.... తెలుగోడికి తప్ప దేవుడికి కూడా తెలియదు దీని మహిమ. మండుటెండలో ఒక గుక్క తాగితే చాలు హిమాలయమంతా చల్లదనం గుండెల్లో... అందరూ ఎంతో ఇష్టంగా తాగి ఆ సోడా కాలక్రమంలో తన ప్రాభావాన్ని కోల్పోయింది. రకరకాల సాఫ్ట్ డ్రింకుల పుణ్యమా అని సోడా దాదాపు కనుమరుగవుతుంది. ఒకప్పుడు ప్రతి ఒకరు గొంతులో చల్లని చుక్కలను వేసిన సోడా బుడ్డిపై ప్రజాజ్యోతి ప్రత్యేక కథనం..కిష్ ... కిష్.. కిష్ మంటూ విజిల్స్ వేసిన సోడాబుడ్డి ఇప్పుడు చరిత్రగా మారిపోయింది. ఆంధ్రా సోడాబుడ్డి అని ముద్దుగా పిలిపించుకుంటున్నా కనిపించకుండా పోతుంది. మారుతున్న రోజులు ఎన్నో మార్పులు ఆవిష్కరిస్తున్నాయి. సోడాల్లో వచ్చిన సయా మార్పు ఆంధ్రా బుజ్జికి నామరూపాలు లేకుండా చేసింది. సువ్వు విజిలేస్తే ఆంధ్రా సోడా బుడ్డి... అని ఓ వ్యక్తి వేసే ఈలను సోడాబుడ్డితో పోల్చారు. సినీగే రచయిత సోడాబుడ్డి కి ఉన్న క్రేజ్ లో ఆయన ఇలా వర్ణించారు. ఎన్నో తరాలకు ఓ ఔషధంలా పనిచేసిన గోలి సోడా గలగలు ఎగిరిపోయాయి. నాడు ఇంటికి బంధువులొచ్చినా... స్నేహితులొచ్చినా... గ్లాసు నీళ్లు కాదు... బడ్డీ కొట్టులో నుండి గోలి సోడా బుడ్డి తెప్పించి ఇచ్చేవారు. కార్క్ సోడాలు మార్కెట్ లోకి వచ్చిన తర్వాత గోలి సోడా రూపం ముక్కలైపోయింది. సీనియర్ సిటిజన్లు నలుగురు కలిస్తే ముచ్చటించుకునే వస్తువుగా మారిపోయింది. కొత్త గోలి సోడాల ఛాయలు ఇప్పుడు కనిపించడం లేదు.

**10 పైసల ప్రస్థానం**

గోలి సోడా ప్రస్థానం రూ. 10 పైసల నుండి ప్రారంభమైంది. ఇలా పైసల నుంచి రూపాయలకు చేరింది. ప్రస్తుతం గోలీ సోడా ధర రూ.15కి చేరింది. అదే నిమ్మకాయ సోడా మాత్రం రూ.20 కార్క్ సోడాలు వచ్చిన తర్వాత గోలి సోడాలను నమ్ముకున్న వారి జీవితాలు ఎన్నో గండాలను ఎదుర్కొంటున్నాయి. సోడా బుడ్డిలను శుభ్రం చేసి, నీళు పోసి, గ్యాస్ పట్టి కిళ్లీ కొట్టులకు సరఫరా చేసే వారికి ఒక కేస్ (24 సీసాలు) కు రూ. 5 ఇచ్చేవారు. ఇలాంటి కేస్ లు వందల సంఖ్యలో వేస్తే గాని రూ. 8 నుంచి రూ. 10 వేల వరకు ఆదాయం వచ్చేది. గోలి సోడాలను నమ్ముకున్న వారికి ఆనందమైనా, ఆదాయమైనా మూన్నాళ్లే.. మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెలల్లో మాత్రమే చేతినిండా పని ఉంటుంది. వర్షాకాలం, శీతాకాలంలో అప్పులు చేసి సంసారాలను నడుపుకోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సాఫ్ట్ డ్రింక్‌ల వెల్లువతో**

విభిన్న సాఫ్ట్ డ్రింక్ ల వెల్లువతో గోలి సోడాల వాడకం క్రమేణా తగ్గింది. కానీ దాని క్రేజ్ మాత్రం ఇప్పటికీ తగ్గలేదు. నాటు గోలి సోడా కనుమరుగైనా.. ఇప్పుడు అక్కడక్కడా సరికొత్త రుచులతో దర్శనమిస్తుంది. సాఫ్ట్ డ్రింక్ ను కలర్ ఫుల్ గా సీసాలో నింపి ఆకర్షణీయంగా మార్కెట్లోకి తీసుకురావడంతో యువత వాటి వైపు మొగ్గు చూపుతుంది. ఆరెంజ్, లెమన్, బ్లూ బెర్రీ, స్ట్రాబెర్రీ, మ్యాంగో ఈ 5 రుచుల్లో ఇప్పుడు సోడాలు లభిస్తున్నాయి. అయితే సాఫ్ట్ డ్రింక్ లు ఆరోగ్యానికి హానికరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**పాత రోజుల్లో**

పాత తరం వారికి గోలి సోడా ఒకప్పటి దాహం డ్రింక్ సోడా.... కొట్టు లేని ఊరు, గ్రామం, పట్టణం అప్పట్లో ఉండేది కాదన్నది పాత తరం వారికి తెలిసిందే. ఇంటికి చుట్టాలు, పెళ్లి సంబంధాలు వచ్చినా మర్యాద కోసం ముందుగా గోలి సోడా అనే వారి చేతికి అందించే వారంటే అతిశయోక్తి కాదు. సినిమా థియేటర్లలో సైతం అప్పట్లో గోలి సోడా విక్రయాలు జరిగేవి. సినిమాల్లో ప్రత్యేకంగా గోలి సోడా మీద నాటి కవులు ప్రత్యేకంగా పాటలు రాసి జనంలోకి తీసుకెళ్లారంటే గోలి సోడాకు ఎంత క్రేజ్ ఉందో ఇప్పటి తరం తెలుసుకోవచ్చు. సోడా... సోడా... ఆంధ్ర సోడా... గోలి సోడా... జిల్ జిల్ సోడా... అంటూ సినిమాలో హాస్యనటుడు పద్మనాభం మీద చిత్రీకరించిన పాట అప్పట్లో ఆంధ్రాలో మారుమోగింది.

**సినిమాల్లోనూ..**

కూల్ డ్రింక్ గానే కాకుండా సినిమాల్లో ఫైట్స్ కు ఆయుధంగా కూడా చాలాకాలం గోలి కూడా కనిపించింది. గోలి సోడాను పైకి విసిరేసి... రాళ్లతో కొట్టి బద్దలు కొట్టడం వంటి సన్నివేశాలు చాలా సినిమాల్లో కనిపించేవి. గోలి సోడాను ఒంటి చేతితో ఓపెన్ చేయడం కూడా హీరో నిజాన్ని ఎలివేట్ చేసే సన్నివేశాలు ఉండేవి. కొన్నేళ్ల క్రితం వచ్చిన బన్నీ, సింహాద్రి వంటి సినిమాల్లో కూడా గోలీ కూడా ప్రస్తావన ఉంది. అయితే ప్రస్తుతం పల్లె పల్లెకు విస్తరిస్తున్న కూల్ డ్రింక్స్ సంస్కృతి కారణంగా గోలీ సోడా బండ్లు తగ్గిపోయాయి. హోలీ సోడాకు డిమాండ్ తగ్గిపోయింది. అయినా ఇప్పటికీ ఎన్నో బహుళ జాతీయ కంపెనీల పోటీని తట్టుకుంటూ తన గమనాన్ని చాటుకుంటుంది. గోలి సోడా ఇప్పటికీ ఏ ప్రాంతానికి వెళ్లిన, సోడా గ్యాస్ కనిపిస్తుండడం గమనార్హం. ప్రస్తుతం అస్తిత్వం కోసం పోరాడుతున్న గోలి సోడా ట్రెండ్ కు తగ్గట్టుగా తనకు తాను మార్చుకుంటుంది. కొత్త రుచులను కలుపుకుంటూ కాలాన్ని గెలుచుకుంటూ ముందుకు సాగుతుంది. కార్పొరేట్ కల్చర్ కు తగ్గట్టుగా గోలీ సోడా ఇమేజ్ ను వాడుకుంటూ కొన్ని కూల్ డ్రింక్ బ్రాండ్ లు కూడా ఆ పేరుతో సీతారాం పానీయాలను మార్కెట్లోకి విడుదల చేశాయి. కానీ ఒరిజినల్ ముందు ఈ బ్రాండ్ లన్నీ వెలవెల బోతున్నాయనేది వాస్తవం.

# శాంతి గీతం వినిపిస్తోంది

మొదటిపేజీ తరువాయి..

అడ్డాగా ఉన్న ప్రాంతాల్లో ఇప్పుడు అభివృద్ధి పరుగులు తీస్తోంది. తెలంగాణలో మావోయిజం పూర్తిగా అంతరించిందని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి అధికారికంగా ప్రకటించారు. 'ఫేస్ టు ఫేస్' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, కర్రెగుట్టల వంటి మారుమూల ప్రాంతాల్లో మారుతున్న పరిస్థితులను వివరించారు. ఒకప్పుడు దట్టమైన అడవుల్లో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిన మావోయిస్టుల ఉనికి ఇప్పుడు తెలంగాణలో లేదని డీజీపీ స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్ విజయవంతం కావడంతో పాటు, కీలక నాయకత్వం , సైన్యాధ్యక్షులు సైతం బయటకు రావడంతో ఆ వ్యవస్థ పూర్తిగా కొలాప్స్ అయిందని ఆయన పేర్కొన్నారు. ఇప్పుడు ఈ ప్రాంతాలు నక్సల్ రహిత జోన్లుగా మారాయని, ప్రజలు స్వేచ్ఛగా తిరుగుతున్నారని తెలిపారు. గతంలో కనీస సౌకర్యాలు లేకపోవడమే నక్సలిజం పెరగడానికి ప్రధాన కారణమని గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు ఆ లోటును భర్తీ చేస్తోంది. బాహ్య ప్రపంచంతో సంబంధం లేని కర్రెగుట్టల వంటి ప్రాంతాలకు ఇప్పుడు బిటి రోడ్ల నిర్మాణం జరుగుతోంది. దీనివల్ల ఆదివాసీలకు రవాణా సౌకర్యం మెరుగుపడింది. అత్యవసర సమయాల్లో ఆసుపత్రికి వెళ్లడానికి గ్రామస్తుల కోసం ప్రభుత్వం ఒక ఆటో , టూ వీలర్‌ను కమ్యూనిటీ వాహనాలుగా అందజేసింది. గతంలో 12-13 కిలోమీటర్లు కాలినడకన



వెళ్లాల్సిన దుస్థితి ఇప్పుడు తొలగిపోయింది. ఇప్పటికీ విద్యుత్ సౌకర్యం లేని మారుమూల ఇళ్లకు సోలార్ కందిళ్లను పంపిణీ చేయడం ద్వారా ప్రభుత్వం చీకట్లను తొలగిస్తోంది. కనీసం ఆధార్ కార్డులు, ఓటు హక్కు వంటి కనీస గుర్తింపు కూడా లేని ఆదివాసీలకు ఇప్పుడు అన్ని ప్రభుత్వ ఫలాలను అందించడమే లక్ష్యంగా పోలీస్ బాస్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దే అవకాశం ఉందని, అటవీ వనరులను కాపాడుకుంటూనే అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తామని డీజీపీ భరోసా ఇచ్చారు. తుపాకీ గొట్టం ద్వారా కాకుండా, అభివృద్ధి ద్వారానే మార్పు సాధ్యమని తెలంగాణ ప్రభుత్వం నిరూపిస్తోంది. కర్రెగుట్టల వంటి ప్రాంతాల్లో వేసిన రోడ్లు కేవలం రవాణా కోసమే కాదు, ఆ ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం వేసిన బాటలు అని చెప్పవచ్చున్నారు.

### గడువుకు ముందే
# దాడులు

మొదటిపేజీ తరువాయి..

జరిగాయని ఇరాన్‌కు చెందిన మెహర్ న్యూస్ పేర్కొంది. ఇక ఇరాన్‌లో రైల్వే సర్వీసులు కూడా నిలిచిపోయాయి. ఇరానీయులు రైళ్ల ప్రయాణాలకు దూరంగా ఉండాలని ఇజ్రాయెల్ హెచ్చరించింది. అంటే రైళ్లను ఇజ్రాయెల్ టా÷-గ్గ÷ట్ చేసుకుందన్న హెచ్చరికల నేపథ్యంలో ఇరాన్ ముందుగా స్టేషన్లు, రైలు సర్వీసులను నిలిపివేసింది. ఫిబ్రవరి 28 నుంచి పశ్చిమాసియా యుద్ధం జరుగుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా దాడి చేశాయి. ఈ ఘటనలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ హతమయ్యారు. అంతేకాకుండా పలువురు కీలక నేతలు కూడా చనిపోయారు. అప్పటి నుంచి ఇరాన్ కూడా ప్రతీకార దాడులతో చెలరేగిపోయింది. గల్ఫ్ దేశాలు లక్ష్యంగా క్షిపణులు ప్రయోగించింది. అంతేకాకుండా హార్ముజ్ జలసంధిని మూసేసింది. దీంతో ప్రపంచ దేశాల్లో చమురు, గ్యాస్ సంక్షోభం తలెత్తింది. అయితే హార్ముజ్ జలసంధిని తెరవాలని ట్రంప్ డెడ్‌లైన్ విధించారు. ఒప్పందం చేసుకోకపోతే 48 గంటల్లో ఇరాన్‌ను సర్వ నాశనం చేస్తామని ట్రంప్ బెదిరించారు. అయితే ఒప్పందం చేసుకునేందుకు ఇరాన్ ససేమిరా అంది. ఎట్టి పరిస్థితుల్లో ఒప్పందం చేసుకోబోమని తేల్చి చెప్పింది. తాజాగా ఒప్పందం రద్దు కావడంతో డెడ్‌లైన్‌కు ముందుగానే అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా భీకర దాడులు చేస్తున్నాయి. దీంతో పరిస్థితులు తీవ్ర ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్ ఆర్థిక కిరీటమైన ఖర్గ్ ఐలాండ్ పై మరోసారి దాడులు జరిగాయని స్థానిక మీడియా వెల్లడించింది. హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరిచేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌కు విధించిన గడువుకు కొన్ని గంటలే మిగిలి ఉన్నవేళ ఖర్గ్‌తో పాటు ఆ దేశంలోని రహదారులు, రైల్వే వంతెనలపై భారీ దాడులు చోటుచేసుకున్నాయి. ద్వీపంలోని మిలిటరీ టా÷-గ్గ÷ట్లపైనా అమెరికా-ఇజ్రాయెల్ బాంబుల వర్షం కురిపించాయి. మార్చినెలలో కూడా అమెరికా ఓసారి ఈ ప్రాంతంలో దాడులు చేసింది. తాజా దాడుల నేపథ్యంలో ఇజ్రాయెల్-అమెరికాకు ఇరాన్ హెచ్చరికలు చేసింది. ఇన్నాళ్లు యుద్ధం ముగింపు గురించి ఓపికతో ఎదురు చూశామని..ఇక తమ సహనం నశించిందని ఐఆర్‌జీసీ పేర్కొంది. అమెరికా, ఇజ్రాయెల్ సహా వాటి మిత్ర దేశాలపై దాడులు చేస్తామని వెల్లడించింది. ఆయా దేశాలలోని మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటామని..చమురు, గ్యాస్ సరఫరాలకు ఏళ్ల తరబడి అంతరాయం కలిగిస్తామని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి ఇరాన్‌కు తీవ్ర హెచ్చరికలు చేశారు. ఇరాన్ నాగరికత మొత్తం నేటి రాత్రితో అంతమైపోతుందని అన్నారు. దానిని మళ్లీ ఎప్పటికీ పునరుద్ధరించలేరని 'ట్రూత్ సోషల్' వేదికగా పోస్టు పెట్టారు. ఇరాన్‌లో 47 ఏళ్లుగా ఉన్న అవినీతి, అరాచక పాలన అంతం కానుందని.. ప్రపంచ చరిత్రలో ఈ రాత్రి ఓ మైలురాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఆ దేశాన్ని తుడిచిపెట్టడం నిజానికి తనకు ఇష్టం లేదని.. కానీ ఆ విధంగా చేయక తప్పట్లేదని పేర్కొన్నారు. అయితే, ఇరాన్‌లో కొత్త, తెలివైన నాయకత్వం వచ్చిందని, దాని వల్ల అద్భుతాలు జరిగే అవకాశం కూడా ఉందన్నారు.మరికొన్ని గంటల్లో ఇరాన్ హర్మూజ్‌ను తెరవకపోతే ఆ దేశంలోని ఇరాన్‌లో వంతెనలు, విద్యుత్ కేంద్రాలను లక్ష్యం చేసుకుంటామని సోమవారం ట్రంప్ హెచ్చరించిన విషయం తెలిసిందే.

# రేవంత్ రెడ్డి పాలన అంటేనే రాక్షస పాలన

## మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు

రాజేంద్రనగర్, ఏప్రిల్ 07 (ప్రజా జ్యోతి)
రేవంత్ రెడ్డి పాలన అంటేనే రాక్షస పాలన అని మాజీ మంత్రి, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ధ్వజమెత్తారు. వికారాబాద్ జిల్లా పరిగిలో రైతులను పరామర్శించేందుకు మంగళవారం హైదరాబాద్ నుండి మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి రెడ్డి, దయాకర్ రావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెళుతుండడంతో పోలీసులు వారిని రాజేంద్రనగర్ నియోజకవర్గం అప్పా జంక్షన్ వద్ద అడ్డుకున్నారు. వారిని పరుగే ఎల్లకుండా అరెస్టు చేసి శంషాబాద్ పోలీస్ స్టేషన్కు తరలించారు. తెలుసుకున్న టిఆర్ఎస్ నాయకులు వందల సంఖ్యలో సెక్షన్ పోలీస్ స్టేషన్కు చేరుకోవడంతో కాసేపు ఉధృతత పరిస్థితి నెలకొంది, బిఆర్ఎస్ నాయకులు బేషరతుగా విడుదల చేయాలని కోరుతూ శంషాబాద్ పోలీస్ స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేవంత్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అయ్యింది అన్నారు. నాడు ఏడో గ్యారెంటీగా ప్రజాస్వామ్యం అన్నరు, నేడు ప్రతిపక్షాల మీద ఎదురుదాడి చేస్తున్నారు అన్నారు.ప్రజా సమస్యల గురించి మాట్లాడితే అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేసారు, ఇప్పుడు రైతులను కలవకుండా నిర్బంధాలు పెడుతున్నారు.రైతులను కలిసేందుకు వెళ్తుంటే అరెస్టులు చేయడం దౌర్జన్యం ఇది గడీల పాలన, బేడీల పాలన, నిర్బంధాల పాలన అన్నారు.రాష్ట్రంలో పోలీసు రాజ్యం నడుస్తున్నది, ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు అన్నారు.రెండు మూడు పంటలు పండే భూముల్లో పరిశ్రమలు పెట్టాలనుకోవడం దారుణం అని,భూసేకరణ కోసం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని, అప్పటి దాకా ఈ పోరాటం ఆగదు అన్నారు.రైతులకు ధైర్యం చెప్పడానికి వెళ్తుంటే మా గొంతు నొక్కుతున్నరు.నీ పాలన అంతా బోగస్ మాటలు, బోగస్ గ్యారెంటీలు అన్నారు.రాముడు రాక్షసుడు అంటున్నడు రేవంత్ రెడ్డి,రేవంత్ రెడ్డిని మించిన రావణాసురుడు ఇంకెవరు ఉండరన్నారు.పేదల ఇళ్లు కూల్చుతూ వికృతానందం పొందుతున్నవు,వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తా అని మోసం చేసింది నువ్వు కాదా అన్నారు.అవ్వాతాతల వద్దకు పోయి రాక్షస పాలన ఎవరు అంటే రేవంత్ అంటరు. విద్యార్థులను, మహిళలను, పోలీసులను ఎవర్ని అడిగినా వారు రేవంత్ రెడ్డే రాక్షసుడు అంటున్నారు.అన్ని వర్గాలను మోసం చేయడంలో రేవంత్ రెడ్డి విజయవంతం అయ్యిండు, వచ్చే ఎన్నికల్లో నువ్వు గెలుసుడు కాదు కదా..ప్రతిపక్ష హోదా కూడా రాదు అన్నారు.ఎన్నికలు ఎప్పుడు జరిగినా సింగిల్ డిజిట్ మాత్రమే కాంగ్రెస్ పార్టీకి వస్తుందన్నారు.నువ్వు మల్లా గెలుస్తావు అనేది పగటి కల వచ్చేది రామ రాజ్యం, కేసీఆర్ రాజ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బిఆర్ఎస్ నాయకులు మురళీధర్ రెడ్డి,చెక్కల ఎల్లయ్య, మంచర్ల శ్రీనివాస్, కొనమోల శ్రీనివాస్, దీప మల్లేష్, వెంకట్ రెడ్డి, చెక్కల చంద్రశేఖర్, హనుమంతు, రాజేందర్, గుంటి చరణ్, మురళి గౌడ్, వివిధ ప్రాంతాల నుంచి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.






# పోలీసుల సంక్షేమమే మా ధ్యేయం

## 2వ బెటాలియన్ టిజిఎస్ పి లో అభివృద్ధి పనుల ప్రారంభో త్సవం
## ముఖ్య అతిథిగా హాజరైన అదనపు డీజీపీ సంజయ్ కు మార్ జైన్

ఆదిలాబాద్ బ్యూరో, ఎప్రిల్ 7 (ప్రజా జ్యోతి):
తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక పోలీ స్ (టిజిఎస్ పి) బెటాలియన్ల సమగ్ర అభివృద్ధి, సిబ్బంది సంక్షేమమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యతని రాష్ట్ర అదనపు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (ఏడిజిపి) సంజయ్ కుమార్ జైన్ పేర్కొన్నారు. మంగళవా రం ఆదిలాబాద్ జిల్లాలోని 2 వ బెటాలియన్ టిజిఎస్ పి లో ఏర్పాటు చేసిన పలు అ భివృద్ధి పనులను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీ సు సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిడిని దృష్టిలో ఉంచుకుని, వారికి మెరుగైన వసతులు కల్పించడమే ల క్ష్యంగా ఈ ప్రాజెక్టులను చేప ట్టినట్లు వివరించారు. బెటా లియన్ ఆవరణలో సిబ్బంది సౌకర్యార్థం నిర్మించిన వివిధ అభివృద్ధి పనులను అదనపు డీజీపీ రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. వీటిలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, సోలార్ పద్ధతిలో పనిచేసే ద్విచక్ర, నా లుగు చక్రాల వాహనాల పా ర్కింగ్ షెడ్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అలాగే వాహనాల నిర్వహణ కోసం వీల్ అలైన్ మెంట్ షెడ్, సిబ్బంది వ్యక్తిగత అవసరాల కోసం లాండ్రీ రూ మ్, నిరంతర నీటి సరఫరా కోసం నిర్మించిన ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకును ఆయన జాతికి అంకితం చేశారు.మా నసిక ఉల్లాసం కోసం బెటాలి యన్‌లో క్రీడా సదుపాయాల ను మెరుగు పరిచినట్లు సంజ య్ కుమార్ జైన్ తెలిపారు. ఇందులో భాగంగా నూతనం గా ఏర్పాటు చేసిన ఆర్చరీ (విలువిద్య) గ్రౌండ్‌ను ప్రారంభించడంతో పాటు, సిబ్బందికి కొత్త క్రీడా సామగ్రిని పంపిణీ చేశారు. ఆధునిక సదుపా యాలు కల్పించడం వల్ల సి బ్బంది







మరింత ఉత్సాహంతో, సమర్థవంతంగా విధులు నిర్వ హించగలరని, క్రీడలు ఒత్తిడి ని తగ్గించి, ఆరోగ్యాన్ని కాపాడతాయన్నారు. రానున్న రో జుల్లో రాష్ట్రంలోని అన్ని బెటా లియన్లను ఉన్నత ప్రమాణా లతో తీర్చిదిద్దుతామని ఆ యన ఆశాభావం వ్యక్తం చేశా రు.ఈ కార్యక్రమంలో జిల్లా క లెక్టర్ రాజర్షి షా, ఆసిఫాబా ద్ జిల్లా ఎస్పీ నితికా పంత్, 2వ బెటాలియన్ కమాండెంట్ బి. వెంకటేశ్వర రెడ్డి, పోలీస్ ఉ న్నతాధికారులు పాల్గొన్నారు.

### కాకతీయ ఓఎస్‌డిగా వెంకట్రామ్ రెడ్డి


మొదటిపేజీ తరువాయి..

వల్లూరి రామచంద్రం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వెంకట్రామిరెడ్డిని పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు అభినందించారు. ప్రస్తుతం వెంకట్రామిరెడ్డి టీజీఎడ్‌సెట్ కన్వీనర్‌గా కూడా వ్యవహరిస్తున్నారు.

### బెంగాల్‌పై కన్నేస్తే.. పాక్ ముక్కలే

మొదటిపేజీ తరువాయి..

భవిష్యత్తులో భారత్ ఏమైనా దాడులకు పాల్పడితే.. కోల్‌కతానూ లక్ష్యంగా చేసుకుంటామని పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ ఇటీవల కవ్వింపులకు పాల్పడ్డారు. కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటుగా స్పందించారు. ఇలాంటి రెచ్చగొట్టే ప్రకటనలను ఆయన చేయకుండా ఉండాల్సిందని, బెంగాల్‌పై కన్నేస్తే పాకిస్థాన్ ఎన్ని ముక్కలుగా విడిపోతుందో భగవంతుడికే తెలియాలని అన్నారు. ఈ వ్యాఖ్యలపైనే తాజాగా రాజ్‌నాథ్ ఘాటుగా స్పందించారు. ఓ వార్తా సంస్థతో ఆయన మాట్లాడుతూ.. ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యల వల్లనే 55 ఏళ్ల క్రితం పాక్ రెండుగా విడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. 1971లో జరిగిన యుద్ధంలో పాకిస్థాన్ నుంచి విడిపోయి బంగ్లాదేశ్ స్వతంత్ర దేశంగా ఏర్పడింది. నాడు బంగ్లా విముక్తి పోరాటానికి భారత సైన్యం అండగా నిలిచింది. ఉద్రిక్తతలను పెంచే ప్రకటనలు



చేయవద్దని ఇస్లామాబాద్‌ను ఆయన హెచ్చరించారు. వారు బెంగాల్‌పై కన్నేస్తే.. ఈసారి పాక్ ఎన్ని ముక్కలవుతుందో ఆ దేవుడికే తెలియాలి అని వ్యాఖ్యానించారు. భారత్ భవిష్యత్తులో ఎలాంటి దుస్సాహసాలకు పాల్పడినా కోల్‌కతాపై దాడి చేస్తామని ఖవాజా ఆసిఫ్ గత శనివారంనాడు నోరుపారేసుకున్నారు. దీనిపై తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్ర మమతా బెనర్జీ, ఎంపీ అబిషేక్ బెనర్జీ కేంద్ర ప్రభుత్వంపై విమర్శలకు దిగింది. కోల్‌కతాపై దాడి చేస్తామని బహిరంగంగా బెదిరించినా ఖవాజా ఆసిఫ్ ప్రకటలను ఖండించే ధైర్యం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షాకు లేకుండా పోయిందని అభిషేక్ బెనర్జీ విమర్శించారు. ఒక ఔన్సు ధైర్యం ఉన్నా కేంద్ర బలగాలకు, బీఎస్ఎఫ్, ఇండియన్ ఆర్మీకు పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి పట్టుకునేందుకు స్వేచ్ఛనివ్వాలని అన్నారు. మోదీ, అమిత్, రాజ్‌నాథ్ సింగ్‌కు ఆ సాహసం ఉందా? అని ప్రశ్నించారు. మమతా బెనర్జీ సైతం కోల్‌కతాపై దాడి చేస్తామన్న పాక్ రక్షణ మంత్రి ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. భారత్ స్పందన తీవ్రంగా ఉంటుందని ఆయన ఎందుకు హెచ్చరించలేకపోతున్నారు? అని నిలదీశారు. ప్రధాని రాజీనామాకు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో రాజ్‌నాథ్ సింగ్ తాజాగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

### కాంగ్రెస్ కోసం సైనికుల్లా
# పనిచేయాలి

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ పార్టీ గుండెకాయ గ్రామాల్లో ఉందని మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గ్రామాల్లోకి వెళ్లి కాంగ్రెస్ పార్టీని బలోపేతం



చేయండంటూ కేడర్‌కు ఈ సందర్భంగా ఆయన సూచించారు. కులాలకు, మతాలకు, ప్రాంతాలకు అతీతంగా పని చేసే కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని కేడర్‌కు స్పష్టం చేశారు. పార్టీలో అందరికీ అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి.. లక్షల ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కేంద్రాన్ని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ.. తన పాదయాత్రలో అన్ని విషయాలను తెలుసుకున్నారని వివరించారు. అందుకే స్థానిక ఎన్నికల్లో బీసీలకు 52 శాతం రిజర్వేషన్లు ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి పేదవాడికి రేషన్ కార్డు మంజూరు చేశామని టీ పీసీసీ చీఫ్ చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు, సన్న బియ్యం, ఉచిత ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే చెందుతుందన్నారు. పార్టీ అగ్రనేత సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసమే తెలంగాణ వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో ఎన్ని నిధులు ఇచ్చారు? ఎన్ని నియామకాలు చేశారు? అంటూ ఆ పార్టీ నేతలకు టీ పీసీసీ చీఫ్ సూటిగా ప్రశ్నలు సంధించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేసి పోయిందని.. ఆ అప్పులను కాంగ్రెస్ ప్రభుత్వం తీర్చుస్తుందని ఆయన తెలిపారు. ఇచ్చిన హామీలను సైతం కాంగ్రెస్ పార్టీ నెరవేర్చుకుంటూ ముందుకు వెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే వంశీకృష్ణ, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు రాజేశ్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి సావర్కర్, కార్యదర్శి వంశీ చంద్ రెడ్డితోపాటు పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967